ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారం, మార్చి 9, 2011

13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- III నంబరు -- 2

శక సంవత్సరం - 1932, ఫాల్గుణం - 18

## WEDNESDAY, THE 9th MARCH, 2011

**13 L.A. VII SESSION, VOL—III No. - 2**

***18 - Phalgun, 1932 - S.E.***

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

( **13**వ శాసన సభ )

(7వ సమావేశం : పదునాల్గవ రోజు)

**బుధవారం, మార్చి 9, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు
3. 2011–2012 సంవత్సరానికి వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (అనుబంధం–1)

---------

(సభ ఉ. 9.00 గం.లకు ప్రారంభమైనది)
( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. DEPUTY SPEAKER: (1) Adjournment Motion given notice of by Sri Ambati Brahmanaiah garu and others regarding the need to release funds and affective implementation of the Mid day meals scheme in the State is DISALLOWED.

(2) Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the alleged denial of permission for the Million March at Hyderabad is DISALLOWED.

(3) Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding the alleged lapses in the implementation of Mid day meals schemes is DISALLOWED.

Let us move on to the Question Hour. Question No. 3574.

(Interruptions from Sri Julakanti Ranga Reddy and Sri D. Narendra Kumar)

(తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు కొంతమంది, సిపిఎమ్ పార్టీకి చెందిన శ్రీ జూలకంటి రంగారెడ్డి '' మధ్యాహ్న భోజన పథకానికి బకాయిలు చెల్లించాలి'' అనే ప్లకార్డులను ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

శ్రీ ధూళిపాళ నరేంద్ర కుమార్ (పొన్నూరు): మధ్యాహ్న భోజనానికి డబ్బులు లేవు. పేద పిల్లలు ఇబ్బంది పడుతున్నారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): నాలుగైదు నెలల నుండి మధ్యాహ్న భోజన పథకానికి డబ్బులు లేవు. పేద పిల్లలకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బకాయిలు చెల్లించడం లేదు. మంత్రి గారిని మీటింగ్ పెట్టించమని చెప్పండి.

MR. DEPUTY SPEAKER: You come in a different form. I will allow discussion on that. Why don't you come in a different form on the Mid-day meals scheme? I will allow it under short discussion. Minister for Legislative Affairs.

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి) ః అధ్యక్షా, వారు వేరే ఫార్మ్‌లో వస్తే, మీరు సమయం కేటాయిస్తే ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది.

MR. DEPUTY SPEAKER: We will have a detailed discussion on the Mid-day Meals scheme. Minister for Marketing.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రైతు బజార్ల ఆధునీకరణ

ప్రశ్న నెం . 11(3574)

సర్వశ్రీ/శ్రీమతి ఎ.అన్నపూర్ణ (ఆర్మూరు), ఎ.ఉమా మాధవరెడ్డి (భువనగిరి), డి. ఉమా మహేశ్వరరావు (మైలవరం), కె.ఇ. ప్రభాకర్ (పత్తికొండ), కె.లలిత కుమారి (ఎస్. కోట) – గౌరవనీయులైన మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. రాష్ట్రంలోని రైతు బజార్లు మురికివాడలుగా మారిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా;

ఆ. రాష్ట్రంలోని రైతు బజార్లను ఆధునీకరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి;

ఇ. మధ్యవర్తులు రైతులకు నష్టాన్ని కలుగచేస్తూ, రైతు బజార్లను నియంత్రిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసా;

ఈ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ ఎమ్. ముఖేష్‌గౌడ్):**

అ. లేదండీ.

ఆ. జాయింట్ కలెక్టర్లు నిర్ధారించినట్లుగా, ఎప్పటికప్పుడు ప్రారంభంలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాల స్థాయిని పెంచడం జరుగుతున్నది.

ఇ. లేదండీ.

ఈ . ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావుః అధ్యక్షా, రైతు బజార్ల వ్యవస్థ 1990వ సంవత్సరంలో ఒక విప్లవాత్మక చర్యగా దీనిని స్టార్ట్ చేశాము. నలుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ద్వారా 100 రైతు బజార్లను ఏర్పాటు చేశాము. క్యాబినెట్ సబ్ కమిటీ ద్వారా రెవ్యూ చేసి ఏ రోజుకి ఆ రోజు ధరలు నిర్ణయిస్తూ రైతుకు లబ్ధిదారులకు మేలు జరిగేలా చేశాము. ఈ ఏడు సంవత్సరాలలో ఎన్ని రైతు బజార్లు పెట్టారు? రాష్ట్రంలో ఎన్ని రైతు బజార్లు నడుస్తున్నాయి? అప్పుడు నలుగురు మంత్రులు, క్యాబినెట్ సబ్ కమిటీ రెవ్యూ చేసేవారు. ఇప్పుడు జాయింట్ కలెక్టర్లు రెవ్యూ చేస్తున్నారు. రైతులు తెచ్చే కూరగాయలను గ్రేడింగ్ చేసి నెంబర్ వన్ కూరగాయలను స్టార్ హోటల్సుకు, రెండవ క్వాలిటీ కూరగాయలను త్రీ స్టార్ హోటల్సుకు ఇస్తున్నారు. మిగిలిన నాసిరకం కూరగాయలను రైతు బజార్లలో అమ్ముతున్నారు. ఈ వ్యవస్థను ఏ విధంగా ఆధునీకరిస్తారు? ఎంత ఖర్చు పెడతారు. గతంలో స్టేట్ వైడ్‌గా పండించిన కూరగాయలను ఆర్‌టిసి బస్సుల ద్వారా తెచ్చి రైతు బజార్లకు పంపించే బాధ్యత ప్రభుత్వం తీసుకునేది. అప్పుడు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, రెవిన్యూ డిపార్ట్‌మెంట్, మార్కెటింగ్ శాఖ, హార్టీకల్చర్ మొదలైన డిపార్ట్‌మెంట్లను కోఆర్డినేట్ చేసి చేసేవారు. కాని ఇప్పుడు దానిని

జాయింట్ కలెక్టర్లకు వదలివేసి, మార్కెటింగ్ కమిటీలకు వదలి వేశారు. గ్రామాలలో రైతు బజార్ల వ్యవస్థ సరిగా లేదు. మా మీద కోపంతో ఆ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. మీ తెనాలిలో వాస్తవంగా ..........

(ఈ దశలో మైకు కట్ అయింది)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి): మీరు నిన్న ఒక ప్రశ్నకు అర్ధగంట మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. మేము 90 మంది సభ్యులము ఉన్నాము.

MR. DEPUTY SPEAKER: You don't know what you are saying.

శ్రీ డి. దేవినేని ఉమా మహేశ్వరరావు: అధ్యక్షా, మధ్య దళారుల పాత్ర ఎక్కువగా ఉంది. రైతు బజార్లలో అందరికీ కార్డ్సు ఇవ్వడం లేదు. చాలా చోట్ల ఎస్టేట్ ఆఫీసర్ వ్యవస్థ నిర్వీర్యంగా ఉంది. బోర్డుల మీద ఉండే ధరలకు, అమ్మే ధరలకు వ్యత్యాసం ఉంది. కొలతలు, తూనికలలో కూడా తేడా ఉంది. రైతుకు, వినియోగదారులకు లాభం జరగడం లేదు. మంత్రి గారు దీనిని ఎలా ఆధునీకరిస్తారో చెప్పాలి. రైతుకు వినియోగదారుడికి లాభం కలిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జి. రామానాయుడు (మాడుగుల): అధ్యక్షా, మా ప్రాంతంలోని కోట**పాడు** మండలంలో ప్రత్యేకించి కూరగాయలు పండించే గ్రామాలున్నాయి. వాళ్లు పండించిన పంటను ఆ గ్రామంలోనే దళారులకు అమ్మవలసి వస్తుంది. దళారులు లాభపడుతున్నారు. వాళ్లు నేరుగా వెళ్లి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న విశాఖపట్టణంలో అమ్మలేని పరిస్థితి ఉంది. వాళ్లు ఎందుకు దళారులకు అమ్ముతున్నారంటే రైతు బజార్లకు వెళ్లడానికి కొంతమంది రైతులకే కార్డులు ఇస్తున్నారు. వాళ్లు అక్కడికి వెళ్లలేక దళారులకు అమ్మవలసి వస్తుంది. అందువల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. రైతు పండించిన పంట నేరుగా అమ్మడానికి ఇబ్బంది పడుతున్నాడు. అందువల్ల రైతు చాలా నష్టపోతున్నాడు. కూరగాయలన్నీ పెద్ద మార్కెటుకు ఎక్కడికో తీసుకువెళ్లకుండా, పండించిన పంట దగ్గరే ప్రభుత్వ అధికారులను పెట్టి రైతు వద్ద కొనేటట్లు చేస్తే రైతుకు మేలు జరుగుతుంది. రైతు బజార్లను నిర్వీర్యం చేయవద్దు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాను.

ఉ.9.10

శ్రీ ఎమ్. శ్రీధర కృష్ణారెడ్డి (నెల్లూరు సిటి): అధ్యక్షా, ఈ రైతు బజార్ల విషయంలో మార్కెటింగ్ శాఖ వారు దృష్టి సారించవలసిన అవసరం ఉంది. రైతు బజార్లలో వినియోగదారులకు సరసమైన ధరలకు కూరగాయలు దొరకుతాయి. కాని ప్రస్తుతం కూరగాయల మార్కెట్సు వారు, వ్యాపారస్థులు గుత్తాధిపత్యం చెలాయిస్తూ , రైతు బజార్లకు కూరగాయలు రాకుండా చేస్తున్నారు. దీనికి ప్రభుత్వం సరైన చర్యలు చేపట్టాలి. ఆర్‌టిసి బస్సులన్నీ రైతు బజార్లకు వచ్చేలా చేస్తే బాగుంటుంది. బస్సులలో రవాణా ఛార్జీలు లేకుండా చేస్తే, డైరెక్టుగా కూరగాయలు రైతు బజార్లకు వెళతాయి. రైతు బజార్లకు వచ్చే ప్రతి రైతుకు అంగళ్లు ఏర్పాటు చేసి , ఏ రైతు వచ్చినా అమ్ముకునే విధంగా చేస్తే బాగుంటుంది. రైతు బజార్లను ప్రభుత్వం బాగా వినియోగంలోకి తీసుకురావాలి. నెల్లూరులో కూరగాయల మార్కెట్‌కు వెళ్లి కొనుక్కునే పరిస్థితి లేదు. అక్కడ రైస్ మిల్సు వారు బియ్యాన్ని పెట్టుకొని అమ్ముకోవడానికి అనుమతి ఇచ్చినట్లయితే వారు సరసమైన ధరలకు బియ్యం అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నారు. సివిల్ సప్లైస్ మినిస్టర్ గారు, మార్కెటింగ్ మినిస్టరు గారు దీని మీద దృష్టి

సారించి వినియోగ వస్తువులను సరసమైన ధరలకు ఇచ్చే విధంగా వాటిని వినియోగంలోకి తేవాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Mr. Deputy Speaker, Sir, I would like to ask the Hon'ble Minister few questions.

Firstly, to the question (a) the reply given by the Minister is 'no'. For this, I would like to request the Hon'ble Minister to please come along with me to the City Rythu Bazaar and let us see how the situation in the Rythu Bazaar is. There is no sanitation. It is stinking. Permanent structures are not there but the Hon'ble Minister says 'no Sir'. I am really surprised.

Secondly, In G.H.M.C. limits, how many Rythu Bazaars are functioning? What are the objectives of the Rythu Bazaars? Which is the authority that issues the identity cards to the farmers? What action has been initiated against those who issued the bogus identity cards and those who are holding the bogus identity cards? Because there are many middlemen and farmers who are sitting in the rythu bazaar with bogus identity cards. No action has been initiated against them. In the rythu bazaar, all the essential commodities, except rice, are being sold. But we see in the City Rythu Bazaar, as far as the city is concerned many stalled are allotted and the rice is being sold in the stalls. If you see the objectives of the Rythu Bazaars, no farmer or no stall owner is supposed to bring their things in the nights but what we see is they bring all their things in the nights and selling them. What action are you taking in this regard? What are the transport facilities provided in these rythu bazaars?

Sanitation. It is very clearly mentioned in the objectives that the premises should be kept very clean and neat. Removal of garbage, cleaning the market, maintaining of the toilets may be entrusted to the local body—private agency or self help groups. Are the instructions being implemented or not? This is not being implemented. The required funds for the above purpose may be met from the income generated through auctions

Canteens and Parking. The canteens and parking should be auctioned. In Hyderabad, how many rythu bazaars are having their own parking places? How many are not having? When was the auction took place and what was the amount generated from the auctions? How much of amount was spent on the rythu bazaar? It has not been done. The farmers and the self-help groups should clean the space allotted to them and put the garbage at the places specified. I would like to come on record that no farmers are allotted shops or spaces in the rythu bazaars but only the middlemen who are sitting there are being allotted the shops. I request the Hon'ble Minister let us go and see it. The funds allotted to the rythu bazaars may be utilised wherever necessary for proper sanitation in the market. But it is not done.

The important objective of the rythu bazaar is fixation of price. Who is fixing the prices? There is no authority to monitor the prices. No one is there to fix the prices. What so ever the prices, they feel, they are selling on that price. The basic aim is that the farmers should be benefited and also the common man should be benefited from the rythu bazaar. But the whole concept of rythu bazaar is failed, because of the negligence. The Hon'ble Minister said that the Joint Collector is having regular meetings. When was the last meeting called? When was the last meeting of the Joint Collector of Hyderabad to all the rythu bazaars? He did not visit the rythu bazaars.

The prices of the essential commodities are rising like any thing. Common man is facing many problems. He is not able to survive. A salaried person of Rs.10,000/- p.m. is not able to survive. Rythu bazaars are failed to fulfill their objectives.

Estate Officer:- I would like to know from the Hon'ble Minister what are the duties of the Estate Officer? Who is the Estate Officer of Hyderabad rythu Bazaar? Is he functioning his duties properly or not?

Role of Horticulture Consultants is also there. Is he doing his duties? Role of Agriculture Officer is also there. Arrangement for sale of vegetables not grown locally—it is very important. No self-help group is allowed to participate in the rythu bazaar. What action is the Government would initiate against the concerned?

The details of maintenance of registers and records. The Estate Officer should ensure proper maintenance of records and inspection reports.

MR. DEPUTY SPEAKER; You have already asked the duties of the Estate Officer. Let the Hon'ble Minister reply. You can have the supplementary questions.

SRI AKBARUDDIN OWAISI:- Construction of permanent rythu bazaars. How many permanent rythu bazaars have been constructed by the Government in Hyderabad district and also in the entire state of Andhra Pradesh? There are no permanent rythu bazaars constructed. Communication facilities are not there. It is clearly mentioned in the objectives. A computer should be provided . A fax machine should be provided. Telephone should be provided. In my Constituency—Phlaknooma, there is one rythu bazaar, there is no telephone, no fax machine, no computer. The role of the Joint Collector in this regard is very important.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఈ రైతుబజార్లు రాను రాను మధ్య దళారీ బజార్లలాగా తయారవుతున్నాయి. ఎందుకంటే టౌన్‌లో ఉన్న రైతు బజార్లు మాత్రమే ప్రజలకు ఉపయోగపడేలా ఉన్నాయి. టౌన్‌కు దూరంగా ఉన్న వాటిని మూసివేశారు. రైతులు పండించిన కూరగాయలను వారే స్వయంగా అమ్ముకోవడానికి అక్కడ అవకాశం కల్పిస్తే రైతుకు లాభం కలుగుతుంది. అదే విధంగా కొనుక్కునే వారికి కూడా లాభం జరుగుతుంది. కాని ఆ ఉద్దేశ్యం నెరవేరడం లేదు.

ఉ.9.20

కానీ ఆ ఉద్దేశ్యం నెరవేరడం లేదు. మధ్య దళారులు ఎక్కడి నుండో తీసుకువచ్చి అమ్ముకుంటున్నారు. మిర్యాలగూడ రైతు బజారును నేను వారానికి ఒకసారి సందిర్శిస్తాను. దానిని తాత్కాలికంగా ప్రారంభించేటప్పుడు మున్సిపల్ పార్క్ స్థలంలో పెట్టారు. అక్కడ రైతు బజారు ఉండడం వల్ల పార్క్ వాతావరణం అంతా దెబ్బతింటోంది. రైతు బజార్లో కూరగాయలు అమ్ముకునేవారికి ఇబ్బంది అవుతోంది. వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. అక్కడి నుండి మార్చాలని జిల్లా కేంద్రాన్ని కూడా చూసి చెప్పడం జరిగింది. ఆ పక్కనే ఎన్ఎస్‌పి., భూమిని ఇప్పించడం జరిగింది. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదు. కావున తక్షణమే రైతు బజారును ఎన్ఎస్‌పి., ప్రాంగణంలోకి మార్చాలనీ, ఆ విధంగా అయితే అందరికి బాగుంటుందని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా ధరలను నిర్ణయించే విషయంలో వీరు ప్రేక్షక పాత్రను వహిస్తున్నారు. కూరగాయలు, ఆకుకూరలు ప్రతీ వస్తువు ఈ ధరకు అమ్మాలని నిర్ణయించిన మేరకు అమ్మడం లేదు, దానిపై నియంత్రణ లేదు. శానిటేషన్ విషయంలో కూడా ఇబ్బందులను

అక్కడి వారు ఎదుర్కొంటున్నారు. మంచినీటి సౌకర్యం లేదు. అన్నింటిని ఏర్పాటు చేస్తే దీని వెనక ఉన్న మంచి ఉద్దేశ్యం నెరవేరుతుంది. దాని కోసం కావలసిన చర్యలు ఏమి తీసుకుంటున్నారో తెలపాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. శేషారెడ్డి (అనపర్తి): అధ్యక్షా, ముఖ్యంగా అగ్రికల్చర్ మార్కెట్ కమిటి నుండి వచ్చే ఆదాయంలో 10 శాతం కూడా ఆ ప్రాంతానికి ఖర్చు చేయడం లేదు. ఉదాహరణకు అనపర్తి అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటి విషయం చూస్తే, సంవత్సరానికి దాదాపు రూ.4 కోట్లు ఆదాయం వస్తుంది. అందులో 5 శాతం ఆ ప్రాంతానికి ఉపయోగపడడం లేదు. ముఖ్యంగా మంత్రి గారిని తమ ద్వారా కోరేదేమంటే, ఎక్కడయితే డబ్బు వస్తుందో, ఆ ప్రాంతానికి ఉపయోగపడాలి. ఈ మార్కెట్లు ఉన్న చోట్ల షెడ్లు, చెట్లు లేని పరిస్థితి ఉంది. ముఖ్యంగా మహిళలు కూరగాయలు కొనడానికి వస్తూ ఉంటారు. ప్రతివారు వొంగి కాయగూరలు ఏరుకోవడం ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి ఒక ప్లాట్‌ఫార్మ్‌ని ఏర్పాటు చేసినట్లయితే అందరికి వీలుగా ఉంటుంది. టాయిలెట్ సదుపాయాలు కూడా లేవు. కొనుగోలు నిమిత్తం వచ్చేవారికి, అక్కడ విక్ర యించే వారికి వీలుగా ఉండే సౌకర్యాలను కల్పించాలి. ముఖ్యంగా షెడ్ వేయాలి. దీనికి సంబంధించి ఇదివరకే ఫైల్ మూవ్ చేసాము. మంత్రి గారిని తమ ద్వారా కోరేదేమంటే, మా ప్రాంతం నుండి వచ్చిన డబ్బును మా ప్రాంత రైతులకు, అక్కడ వినియోగదారులకు వినియోగించాలని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీమోహన్ (రాజాం): అధ్యక్షా, ఈ రైతు బజార్లు ఈ రాష్ట్రంలో చక్కగా పని చేస్తున్నాయి. చిన్న చిన్న ఇబ్బందులే ఉన్నాయి. ఇబ్బందులను అధిగమించడం పెద్ద కష్టమైన పని కాదు. ఏది ఏమయినా, ఈ రాష్ట్రంలో ఉల్లిపాయ ధర ఎక్కువగా ఉన్న సమయంలో రైతు బజారు ద్వారా ప్రభుత్వం ప్రజలందరికి అందించడం జరిగిందన్న విషయం అందరికి తెలుసు. బియ్యం ధర కూడా విపరీతమైన రేటు పెరిగిన పరిస్థితిలో కూడా ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతు బజార్ల ద్వారా అందించడం అందరికి తెలుసు. ఈ రైతు బజార్ల సంఖ్య ఎక్కువగా పెంచాలని కోరుతున్నాను. మా శ్రీకాకుళం జిల్లాలో ఒక రైతు బజారు ఉంది. రాజాం కూడా ముఖ్యమైన స్థలం. అక్కడ ఒక రైతు బజారును ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. ముఖేష్‌గౌడ్ (మార్కెటింగు, గిడ్డంగుల శాఖ మంత్రి): చాలా మంది ఈ ప్రశ్న మీద స్పందించినందుకు, శ్రద్ధ చూపించినందుకు చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో రైతు బజార్లను నిర్వహించడంలో ప్రభుత్వానికి కొన్ని నిర్దిష్టమైన లక్ష్యాలు ఉన్నాయి. అందులో మొదటిది, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులు పండించిన ఉత్పత్తికి గిట్టుబాటు ధర అందించేలా చూడడం. రెండవ విషయం, వినియోదార్లకు సరసమైన ధరలతో తాజా కూరగాయలను అందించడం. ఈ రెండు లక్ష్యాలను నెరవేర్చడానికి రాష్ట్రంలో మొత్తం 106 రైతు బజార్లు ప్రభుత్వం నిర్వహిస్తున్నది. వీటన్నింటిలో రైతులు ఇబ్బందులు పడకుండా తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంతోబాటు రైతు బజార్ల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో పెట్టడం జరిగింది. చాలా మంది సభ్యులు ఈ మధ్యవర్తుల గురించి ప్రస్తావించడం జరిగింది. ఈ రైతు బజార్లలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చూడడం కోసం ఫోటో గుర్తింపు కార్డు విధానాన్ని ప్రభుత్వం అమలుచేస్తోంది. రైతు బజార్లలో కూరగాయలను

విక్రయించడానికి చెల్లుబాటులో ఉన్న ఫోటో గుర్తింపు కార్డులు ఉన్న రైతులకు మాత్రమే అనుమతి ఉంటుంది. దీనికి సంబంధించి రైతు బజార్ల ఎస్టేట్ అధికారులు పర్యవేక్షించడం జరుగుతుంది.

నిజమైన రైతుకు శాస్త్రీయమైన పద్ధతిలో ఫోటో గుర్తింపు కార్డును అందించే విధానాన్ని అమలు చేస్తున్నాము. ఫోటో గుర్తింపు కార్డు విధానాన్ని పరిశీలిస్తే, రైతు బజార్లలో కూరగాయలను అమ్మదలచిన రైతులు తమ పట్టేదారు పాసు పుస్తకం, విఆర్ఓ., సర్టిఫికేటు లేక పహాణి, రేషన్ కార్డు జిరాక్సు కాపీలను ఎస్టేట్ అధికారికి అందచేసి గుర్తింపు కార్డును తీసుకొని స్థానిక తహసీల్దారుతో సర్టిఫై చేసుకోవలసి ఉంటుంది. దీనికి సంబంధించి మార్కెటింగ్ శాఖ, రెవెన్యూ శాఖ, ఉద్యానవన శాఖ, ఆర్.టి.సి., ఎలక్ట్రిసిటి, తూనికల శాఖ మొదలైన వారందరి సహాయ సహకారాలతో పని చేయవలసి ఉంటుంది. అందరిని సమన్వయపరచి రైతు బజార్ల పని తీరును మెరుగుపరచాలంటే కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఈ కమిటికి ఛైర్మన్‌గా ఉంటేనే దీని పని తీరు సాధ్యమవుతుంది.

రాష్ట్రంలోని రైతు బజార్లను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రతీ జిల్లాలో జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జిల్లా స్థాయి కమిటీలలో ఆయా జిల్లాల నుండి జాయింట్ కలెక్టర్ ఛైర్మన్‌గా మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కన్వీనర్‌గా, ఉద్యానవన శాఖ అధికారి ఎస్టేట్ ఆఫీసర్‌గా రెగ్యులర్‌గా మానిటరింగ్ చేస్తూ ఉంటారు. జిల్లా స్థాయి కమిటి పని చేస్తుంది. అక్బరుద్దీన్ గారు మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాదు మార్కెట్ల గురించి చెప్పారు. మొత్తం ఇక్కడ 9 రైతు బజార్లు ఉన్నాయి. ఫలక్‌నుమా రైతు బజారులో కొన్ని సౌకర్యాలు లేవని చెప్పారు. అక్కడ ఫ్యాక్స్ మిషను, టెలిఫోను సౌకర్యం ఉంది. అక్కడ మంచి కూరగాయలే వస్తున్నాయి. చాలా మంది ఇక్కడ ఆందోళన చెందుతున్నారు కాబట్టి తప్పకుండా అందరితో మాట్లాడి ఈ మార్కెట్ కమిటీలను సందర్శించి వారి సలహాలు, సూచనలు తీసుకొని త్వరలో సమస్యలను పరిష్కరిస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కొంతమంది రైతు బజార్లకుగాను పర్మనెంట్ భవనాల కోసం, శానిటేషన్ విషయాల గురించి స్పెసిఫిక్‌గా అడిగారు.

శ్రీ ఎం. ముఖేష్ గౌడ్ : ఆ విషయాలను తప్పకుండా పరిశీలిస్తాము. కొత్త రైతు బజార్లకు సంబంధించి సభ్యులు అడిగారు. ఎక్కడయినా ఏర్పాటు చేసేందుకు మేము తయారుగా ఉన్నాము. స్థలం ఒక ఎకరం నుండి మూడు ఎకరాల వరకూ ఎవరైనా ఉచితంగా ఇస్తే, స్థానిక సంస్థలో దానికి సంబంధించి రెజల్యూషన్ చేసినట్లయితే, తప్పకుండా వెంటనే అక్కడ రైతు బజారు ఏర్పాటు చేస్తాము.

ఉ.9.30

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామాల్లో తిరిగేప్పుడు, వ్యవసాయ మహిళా కూలీలు కూలి పనులకు వెళ్లేప్పుడు వారి క్యారేజీలను చూస్తే 90 క్యారేజీల్లో మామిడి కాయ ముక్కల పచ్చడి మాత్రమే కనిపిస్తుంది. కేవలం పది శాతం క్యారేజీల్లో కూడా కూరగాయలు లేవు. గ్రామీణ ప్రాంతాల్లో కేజీ కూరగాయలు కొనేవారు నేడు పావు కేజీ కూడా కొనలేకపోతున్నారు. గతంలో వంద రూపాయలు

తీసుకువెళితే సంచీ నిండా కూరగాయలు వచ్చేవి. నేడు వంద రూపాయలకు చేతి నిండా కూడా కూరగాయలు రావడం లేదు. ముఖ్యమంత్రి గారు భూములు, పోర్టులు, ఏయిర్ పోర్టుల విషయంలో రెవ్యూ చేస్తామని, క్యాబినెట్ సబ్ కమిటీ వేస్తామని అన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో నలుగురు క్యాబినెట్ మంత్రులు, క్యాబినెట్ సబ్ కమిటీ కూర్చొంటే, రాష్ట్ర స్థాయిలో 23 జిల్లాల్లో వంద రైతు బజార్లు ఎలా వస్తాయి అధ్యక్షా, 2జి స్ప్రెక్ట్రమ్, 3జి స్ప్రెక్ట్రమ్, చంద్ర మండలానికి వెళుతున్నాం....

(అంతరాయం)

రైతు బజారుల్లో పారిశుధ్యం సరిగా లేదు. కానీ అక్కడ ఫోన్, ఫ్యాక్స్ ఉన్నాయని చెప్పారు. అవి ఉన్నా పనిచేయడం లేదు. ముఖ్యమంత్రి గారు ఇంటర్వీనై క్యాబినెట్ సబ్ కమిటీని వేసి, సంబంధిత మంత్రులు, జిల్లా మంత్రి కలిసి రెవ్యూ చేస్తే తప్ప వీటికి మోక్ష్యం లేదు. డెవలప్‌మెంట్ లేదు. ఆధునికీకరణ లేదు. రైతులు లాభ పడడం లేదు. వినియోగదారులు లాభ పడడం లేదు. దయచేసి ముఖ్యమంత్రి గారు ఇంటర్వీనై వీటి విషయాన్ని చూడాలి.

శ్రీ గోనుగుంట్ల వెంకట సీతా రామాంజనేయులు (వినుకొండ) : అధ్యక్షా, ఈనాడు మార్కెట్ యార్డ్ రైతు బజార్ల పర్యవేక్షణా చాలా నిర్వీర్యమైంది. దళారుల వ్యవస్థ పెరిగింది. ఇది చాలా బాధాకరమైన విషయం. గతంలో రైతులు నేరుగా వచ్చి అమ్ముకొనే వారు. నేడు వారి స్థానంలో దళారులు వచ్చి, రైతుల దగ్గర తక్కువ రేటుకి సరకుని కొని, ఎక్కువ రేటుకి అమ్ముతున్నారు. దీని వల్ల రైతుకి గిట్టుబాటు ధర రావడం లేదు. కొనే వాడికి భారమైంది. దళారీలు అమ్ముతున్నారు. దీన్ని అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతులు పండించిన పంటను ఉదయాన్నే రైతు బజార్లకు తీసుకు రావాడానికి గతంలో ఆర్.టి.సి., బస్సులను ప్రత్యేకంగా నడిపేది. నేడు ఆ సర్వీసులను రద్దు చేయడం జరిగింది. వీటిని పునరుద్ధరించాలని కోరుతున్నాను. అభివృద్ధికి కొంత డబ్బు తప్పనిసరిగా కేటాయించాలి. రైతు బజార్లలో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలను కల్పించాలి. చాలా చోట్ల రైతు బజార్లు లేనందున కొత్తగా రైతు బజార్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. రామానాయుడు: అధ్యక్షా, జాయింట్ కలెక్టర్‌ని అక్కడ ఉన్న జాయింట్ డైరెక్టర్‌ని, కమిటీలో వేశారు. వారు పనులు చేసుకోడానికి, వారి ఉద్యోగాలు నిర్వహించుకోడానికే సమయం సరిపోవడం లేదు. వారు మీటింగ్స్‌ని ఎక్కడా ఏర్పాటు చేయడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు స్పెసిఫిక్‌గా కంప్లయింట్ ఇవ్వండి. వాటిని మంత్రి గారు పరిశీలిస్తారు.

శ్రీ జి. రామానాయుడు: రైతులు ఎక్కడైతే పంటలు పండిస్తున్నారో, అక్కడ నుండి 30,40 కి.మీ. తెచ్చి అమ్ముదామంటే బస్ ఫెసిలిటీలు లేవు. కాబట్టి, రైతులు ఎక్కడైతే పంట పండిస్తున్నారో, అక్కడే ప్రభుత్వం కొనుగోలు చేసే కార్యక్రమాన్ని చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. చంద్రబాబునాయుడు గారు చాలా మంచి ఉద్దేశ్యంతో వీటిని ఏర్పాటు చేశారు. నేను ఎప్పుడూ మార్కెట్‌కి వెళ్లే కొంటాను. రైతు బజార్లలో, చుట్టు ప్రక్కలా శ్యానిటేషన్ సరిగా లేకపోవడం వల్ల ఇబ్బందౌతోంది. (మైక్ కట్ చేయబడింది.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : శ్యానిటేషన్ గురించి చాలా మంది సభ్యులు అడిగారు కదా.

శ్రీ ఎం. శ్రీధర కృష్ణారెడ్డి : అధ్యక్షా, 106 మార్కెట్స్‌కి ఎన్ని పని చేస్తున్నాయి? ఎన్ని పని చేయడం లేవు. మా నెల్లూరు మార్కెట్ పని చేయడం లేదు. దీన్ని ఎప్పుడు రన్నింగ్‌లోకి వచ్చేట్లు చేస్తారు. మార్కెట్స్ మురికి కూపాలుగా ఉన్నాయి? కూకట్‌పల్లి మార్కెట్ కి వెళ్లి చూస్తే చెత్తతో నిండి ఉంది. రైతులే వారి ఇష్టం వచ్చిన ధరకి అమ్ముతున్నారా? లేక అధికారులేమైనా రేట్లను నిర్ణయిస్తున్నారా? రైతులకు కార్డులైతే ఇస్తున్నారు కానీ, స్థలం కేటాయింపులో ఎవరు ముందు వస్తే వారికి అలాట్ చేస్తున్నారా? లేక పర్మనెంట్ గా ఇస్తున్నారా? మండలానికి ఒక రైతు బజార్ని పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఈ మీటింగ్‌ని ఎప్పుడు కన్‌ఫర్మ్ చేస్తారు? ఎప్పుడు ఫిక్స్ చేసి చర్చలు జరగడానికి ఏర్పాటు చేస్తారని అడుగుతున్నాను.

శ్రీ జి. బాబూరావు (పాయకరావుపేట): అధ్యక్షా, నా పాయకరావు పేట నియోజకవర్గం parasite నియోజకవర్గంగా మారింది. ఎందుకంటే, ......

MR. DEPUTY SPEAKER: This is not about specific constituency.

శ్రీ జి. బాబూరావు : మాకు సపరేట్ మార్కెట్ కమిటీ లేదు. నేను ముఖ్యమంత్రి గార్కి, గౌరవ మంత్రి గార్కి విన్నవించేదేమంటే, నా నియోజకవర్గానికి సపరేట్‌గా ఒక మార్కెట్ కమిటీని ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Deputy Speaker, Sir, I have asked certain specific questions but reply has not been given in this regard. The most important question which I have asked, is about sanitation. But, no proper reply has been given by the Hon'ble Minister. The sanitation is very bad. I have pictures to show. I had visited Rythu Bazaars in the Hyderabad City a week back. I have pictures in this respect, which clearly show about the bad condition of sanitation. Another thing is price fixing has to be done. Price tag has to be there. Permanent structures have to be there. I have pictures and I will send them across to you and you send the pictures to the Hon'ble Minister. No permanent structures are there.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! Permanent structures نہ ہونے کی وجہ سے وہ لوگ یا تو دھوپ میں بیٹھ کر اپنا مال بیچتے ہیں یا پھر پانی میں بھیگ کر ان کا مال پورا خراب ہوجاتا ہے۔ میں نے اس تعلق سے منسٹر صاحب کو جواب دینے کے لئے کہا تھا لیکن انہوں نے اس کا جواب نہیں دیا۔ Price Fixation کے تعلق سے بھی اس میں صاف اور واضح طور پر لکھا ہوا ہے۔

Another thing is that the Estate Officers should also make their efforts to obtain the wholesale and retail prices but the Estate Officers are not discharging their duties properly. The prices are not fixed. Whenever the Marketing Department is not able to provide the wholesale prices by 6.00 A.M then the previous day's wholesale prices may be used. Are they using the previous day's prices? No, Sir. They are not using. For the different varieties of vegetables different sale prices may have to be used. But, no prices are fixed. The Estate Officer should ensure strict enforcement of price fixation.

Sir, they are not doing this. Sir, one more thing is that I have asked a specific question about parking lots.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! ان Parking Lots کے بارے میں میں پوچھنا چاہتا ہوں کہ آپ نے کن کو lease-out کیا؟ کتنے lease-out کئے؟ اس کے ذریعہ پیسہ کتنا آیا؟ اس پیسے کو آپ نے کہاں پر خرچ کیا؟ کیا آپ نے اس رقم کو betterment کے لئے استعمال کیا؟ صاحب! اس تعلق سے بھی مجھے جواب نہیں دیا گیا۔ صاحب! میں آپ کے ذریعہ سے یہ کہنا چاہتا ہوں کہ اگر مجھے اس تعلق سے بھی جواب دیا جائے تو اچھا ہوگا۔

The amount derived from leasing out of parking lots should be used for the purpose of sanitation, drinking water and improvement of toilets. Sir, but this is not being done.

Sir, the most important thing is price fixation by the Estate Officers. But they are not doing the same. I would like to know the action being taken by the Government in this regard. I just want to know about this.

Lastly, I would like to know from the Hon'ble Minister the number of meetings convened by the Joint Collector and the number of times the Joint Collector has visited the Rythu Bazars. Sir, it is very clearly mentioned here, but the Hon'ble Minister has not clarified this point. I just want to read it out. The Joint Collectors are responsible for effective functioning of the Rythu Bazars in the districts. The Joint Collectors should hold periodical meetings with the farmers and the consumers and take corrective measures. But, in practice this is not being done.

Sir, I want to know about the role played by the Estate Officer and the Horticulture Consultant. I want to know who is the Estate Officer for Hyderabad and the Ranga District. What about holding weekly meetings? No weekly meetings are being held.

MR. DEPUTY SPEAKER: Mr. Owaisi, let him clarify. You are not only putting questions but you are giving answers simultaneously.

SRI AKBARUDDIN OWAISI: Sir, I want everyone to know what is happening in reality. Sir, had the Hon'ble Minister given me these answers, I would not have given the answers. I do not have any interest in giving the answers. I am giving the answers only because I am not getting the answers from the Hon'ble Minister.

Sir, there are clear guidelines. Why do not they follow the guidelines?

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): ڈپٹی اسپیکر صاحب! میں آخر میں آپ کے ذریعہ ہمارے منسٹر صاحب سے ایک گزارش کرنا چاہتا ہوں کہ وہ برائے مہربانی ایک گھنٹہ نکال کر میرے ساتھ چلیں اور شہر کے ریتو بازاروں کی حالت کو دیکھیں، کیونکہ Seeing is believing. آپ خود دیکھئے کہ ان کی حالت کیا ہے۔ ابھی تین دن پہلے علاقہ بورابنڈہ میں ریتو بازار سے متصل غریب لوگوں کی 180 بنڈیاں جل گئیں۔ لوگوں کا پورا اناج جل گیا۔ لیکن وہاں پر نہ منسٹر صاحب نے جاکر دیکھا اور نہ کسی اور نے جاکر دیکھا۔ منسٹر صاحب کو تو وہاں جاکر visit کرنا چاہئے تھا، لیکن انہوں نے بھی ایسا نہیں کیا۔ تو میری منسٹر صاحب سے گزارش ہے کہ وہ آج تو بھی چلیں اور وہاں کی حالت کو دیکھیں۔ میں ان کو لے کر جاتا ہوں اور بتاتا ہوں۔

ఉ.9.40

శ్రీ జూలకంటి రంగారెడ్డిః సార్, మినిస్టర్ గారు ఇంతకు ముందు మాట్లాడుతూ – స్థలం రెడీగా వుంటే రైతు బజార్లకు పర్మనెంట్ స్ట్రక్చర్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. డిపార్టుమెంటుకు మేము స్థలం కూడా చూపించాం, అధికారులు వచ్చి చూశారు, కమిషనర్ గారి దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లాం . యన్ఎస్పి కి చెందిన సైట్ ఒకటుంది అక్కడ . భూమిని లీజుకు గానీ మరొక రకంగా గానీ ఒక డిపార్టుమెంటు నుంచి మరొక డిపార్టుమెంటుకు మార్చుకోవడానికి అవకాశం వుంది. కాబట్టి మిర్యాలగూడలో తక్షణమే రైతు బజారుకు పర్మనెంట్ స్ట్రక్చర్ ఏర్పాటు చేయాలి. ఎప్పటి లోగా ఏర్పాటు చేస్తారు? కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలి. కూరగాయలు ఒక సీజన్‌లో ఎక్కువగా వస్తాయి. ప్రతిరోజూ అవన్నీ అమ్మాలంటే కష్టం . అందుకని ఆకు కూరలు, కూరగాయలు అధికంగా పండించే ప్రాంతాలలో వీటిని నిల్వ ఉంచుకోవడానికి కోల్డ్ స్టోరేజ్‌లను ఏర్పాటు చేస్తే బాగుంటుందని, దానిపై కూడా ఆలోచించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: I request the Members, please ask straight questions. We are running out of time.

శ్రీ పి. పుల్లారావు (చిలకలూరిపేట): అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడు సంవత్సరాల కాలంలో కొత్తగా ఎన్ని రైతు బజార్లు ఏర్పాటు చేయడం జరిగింది? తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు వంద రైతు బజార్లను ఏర్పాటు చేశారు. ఇప్పుడున్న రైతు బజార్లలో ఎన్ని సక్రమంగా నడుస్తున్నాయి? గతంలో రైతు బజార్లు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నడిచేవి, తర్వాత మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నడిచాయి, ఇప్పుడు మార్కెటింగ్ కమిటీలకు ఇస్తున్నామనే ప్రతిపాదన చేయబోతున్నారు. రైతు బజార్ల నిర్వహణ మార్కెటింగ్ కమిటీలకు ఇచ్చే ప్రతిపాదన వుందా? ఉంటే ఎప్పటి నుంచి మార్కెటింగ్ కమిటీల ఆధ్వర్యంలో నడిపించబోతున్నారు? రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి 28 రైతు బజార్ల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు వచ్చి వున్నాయి. ఈ 28 లో ఏమైనా రైతు బజార్లు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా? రైతులకు విత్తన రాయితీలు తగ్గించారు. పెట్రోలు, డీజిల్ ధరల పెరుగుదల వల్ల గానీ, కూలీల ధర పెరగడం వల్ల గానీ రైతులకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. రైతు బజార్లు ఏర్పాటు చేసిన ముఖ్యోద్దేశం ఏమంటే – రైతులు పండించే కూరగాయలు, ధాన్యం, బియ్యం నేరుగా అమ్ముకోవడానికి వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఎందుకంటే నేరుగా రైతు బజారుకు తీసుకొస్తే ఎక్కువ ధర వస్తుంది, వినియోగదారునికి కూడా తక్కువ ధరలకు లభిస్తాయనే ఆలోచనతో మేము ఆనాడు రైతు బజార్లను ఏర్పాటు చేయడం జరిగింది. రైతు బజార్లలో మౌలిక సదుపాయాల కొరత కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతు బజార్లలో దళారీలను నియంత్రించే బాధ్యత కూడా ప్రభుత్వం మీద వుంది. వీటి మీద చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాం .

శ్రీ మల్లాది విష్ణు (విజయవాడ సెంట్రల్): సార్, నిత్యమూ మహిళలందరూ ఈ రైతు బజార్లకు వెళ్లడం జరుగుతుంటుంది. రైతు బజార్లలో కాంటా/తూకం సమస్య వుంది. తూనికలు-కొలతల శాఖకు చెందిన అధికారులు తరచుగా ఈ విషయాన్ని వెరిఫై చేయమని చెప్పాలి. అలాగే నాణ్యమైన సరుకు క్వింటాళ్లు క్వింటాళ్లు బయటకు పోతోంది. అలా బయటకు పోకుండా కేజీల చొప్పున రైతు బజారులో వినియోగదారులకు అమ్మేలా చూస్తే బాగుంటుంది. రైతు బజార్లలో శానిటేషన్ సమస్య గురించి అందరూ చెప్పారు.

విజయవాడలోని రైతు బజారుకు పర్మనెంట్ బిల్డింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అక్కడ వస్తున్న సెస్‌ను వేరే రైతు బజారుకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. దాన్ని ఆపి, పర్మనెంట్ బిల్డింగ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

MR. DEPUTY SPEAKER: Minister garu, there are mainly three issues. ఒకటి – ధరల గురించి, రెండు– పర్మనెంట్ స్ట్రక్చర్స్ గురించి, మూడు–శానిటేషన్ గురించి ఎక్కువ మంది గౌరవ సభ్యులు అడిగారు. వీటికి మీరు తొందరగా సమాధానం చెప్పండి.

శ్రీ యం. ముఖేష్ గౌడ్‌: అధ్యక్షా, రైతు బజార్లలో రేట్ల విషయంపై చాలా మంది గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా ప్రాంతాలలో వున్న హోల్‌సేల్ రేట్లను పరిగణలోకి తీసుకుని, ఇరవై శాతం ఎక్కువగా ధర నిర్ణయించి, ఎస్టేట్ ఆఫీసర్ మరియు అధికారులు, రైతులు అందరూ కలిసి ఒక నిర్ణయానికి వచ్చి, ఆ రోజు ధరను వాళ్లు డిసైడ్ చేస్తారు.

(ఈ దశలో టిడిపి సభ్యులు .... అలా జరగడం లేదు అని అన్నారు.)

అలాంటిది ఏమైనా వుంటే, నా దృష్టికి తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటానని తెలియజేస్తున్నాను. అలాగే గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ తో ఒక కమిటీ వుంది. నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు ఎప్పుడు పెరిగినా కూడా ఆ మినిస్టర్స్ కూర్చుని ఆ ధరలను కంట్రోల్ చేసే వ్యవస్థ మా దగ్గర వున్నదని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. అలాగే రైతు బజార్లలో తాగునీరు, మరుగుదొడ్ల గురించి కూడా ఆందోళన వ్యక్తం చేశారు. దీని మీద ప్రత్యేకంగా ఒక మీటింగు పెట్టుకుని, ఏ ఏ రైతు బజార్లలో శానిటేషన్ తక్కువ వుందో పరిశీలించి అక్కడి పరిస్థితులను సరిదిద్దడానికి నేను పూర్తి ఏర్పాట్లు చేస్తానని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

ల్యాండ్ లభ్యంగా వున్న చోట కొత్త రైతు బజార్లను ఏర్పాటు చేసే ప్రోగ్రాములో వున్నాం . మొత్తం రైతు బజార్లు 106 వున్నాయి. దాంట్లో 1999 నుంచి 2003 వరకు 12 రైతు బజార్లను మూసివేయడం జరిగింది. ఇప్పుడు మా హయాంలో 14 కొత్త రైతు బజార్ల కోసం అప్లికేషన్స్ రావడం జరిగింది. అతి త్వరలోనే ఈ 14 కొత్త రైతు బజార్లను ఓపెన్ చేస్తామని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. అక్బర్ గారు చెప్పినట్లు, వాళ్లు చాంద్రాయణగుట్టలో స్థలం ఇస్తే అక్కడ తప్పకుండా ఒక రైతు బజారు ఏర్పాటు చేసే ప్రక్రియలో మేము ముందుంటాం . వారు చెప్పినట్లుగా ఒక టైము ఫిక్స్ చేసుకుని, ఏవైతే సిటీలో 9 రైతు బజార్లు వున్నాయో వాటిని మేమందరమూ పర్యవేక్షణ చేస్తామని తెలియజేస్తున్నాను.

ఉమా గారు చెప్పినట్లు 2004లో ప్రతి నెలకు 50 వేల క్వింటాళ్ల కూరగాయలు అమ్మితే, 2011 లో నెలకు లక్ష క్వింటాళ్ల టర్నోవర్ వుంది. దాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు రైతు బజార్లు నిర్వీర్యం కావడం లేదని. అవి మంచిగా నడుస్తున్నాయి, వాటిని ఇంకా బాగు చేసే ప్రయత్నంలో వున్నామని తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Soollurupeta MLA garu has given a written request for Minister's consideration. MLA garu, I have passed your request to the Minister. The Minister will take care of that.

ప్రశ్న నెం.12(3622)

Question No.12(3622) is postponed at the request of the Members. Now, Question No. 3660.

(ఈ దశలో డాక్టర్ పి.వి.రత్నయ్య .. తనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు.)

MR. DEPUTY SPEAKER: I have reminded the Minister to take note of your request. మీరు పంపించిన లెటర్‌ను మినిస్టర్ గారికి పంపించానండీ. ఇలా చేస్తే ఎలాగండీ?

డాక్టర్ పి.వి. రత్నయ్య (సూళ్లూరుపేట): సార్, సూళ్లూరుపేట .. మద్రాసుకు 60 కిలోమీటర్ల దూరంలో ఉంది. తడ, సూళ్లూరుపేట ప్రాంతంలో కూరగాయలు, పండ్ల తోటలు ఎక్కువగా వేస్తారు, అక్కడ పండే కూరగాయలు గానీ, పండ్లు గానీ ఈ రోజు మధ్య దళారీల ద్వారా మద్రాసుకు పోతున్నాయి. సూళ్లూరుపేట టౌన్ నడిబొడ్డులో అర ఎకరం ప్రభుత్వ భూమి వుంది. అక్కడ కొత్తగా రైతు బజారు ఏర్పాటు చేస్తే రైతులందరికీ మంచి అవకాశం కల్పించినట్లవుతుంది, వాళ్లకు మంచి రేట్లు, గిట్టుబాటు ధరలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే నాయుడుపేటలో పండించే కూరగాయలన్నీ కూడా తిరుపతి లేదా బెంగుళూరుకు పోతున్నాయి. మధ్య దళారీలకు దోచిపెడుతూ రైతులకు అన్యాయం చేస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో నాయుడుపేటలో కూడా ఒక రైతు బజారు ఏర్పాటు చేయండి, ప్రభుత్వ భూమి మేము ఇస్తాం . మాకు ఉన్నటువంటి రెండు మార్కెట్లలో బ్రహ్మాండమైన ఆదాయాలున్నాయి, ఆ ఆదాయాలతో బిల్డింగులు కట్టడానికి అవకాశం వుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ యం. ముఖేష్ గౌడ్: అధ్యక్షా, అక్కడ అర ఎకరం వుందని గౌరవ సభ్యులు చెబుతున్నారు. సూళ్లూరుపేట, నాయుడు పేటలో రైతు బజార్లను ఏర్పాటు చేసే విషయంపై ఆ జిల్లా కలెక్టర్‌తో సంప్రదించి, అక్కడ కరెక్ట్‌గా వుంటే వాటిని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాం .

ఉ. 9.50

MR.DEPUTY SPEAKER: Yes, Question No. 13(3660) Minister for Civil Supplies.

## స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం . 13(3660)

సర్వశ్రీ/ శ్రీమతి ఆదాల ప్రభాకర్ రెడ్డి (సర్వేపల్లి), మల్లాది విష్ణు , జి. వీరా శివారెడ్డి (కమలాపురం), టి. నందీశ్వర్‌గౌడ్ (పటాన్‌చెరు), బి. సత్యవతి (ఆముదాలవలస), ఎ. రాజేందర్ (మల్కాజగిరి) – గౌరవనీయులైన పౌర సరఫరాలు, ఆహార, వినియోగదారు వ్యవహారాలు, లీగల్ మెట్రాలజి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ' స్మార్ట్ కార్డ్ ' లను ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, దానికి సంబంధించిన విధి విధానాలు ఏమిటి;

ఇ) ఇందుకు సంబంధించిన సవివరమైన సమాచారం ఏమిటి?

**పౌర సరఫరాలు, ఆహార, వినియోగదారు వ్యవహారాలు, లీగల్ మెట్రాలజి మంత్రి (శ్రీ డి. శ్రీధర్ బాబు):**

అ) అవునండీ

ఆ & ఇ) సరియైన వ్యక్తికి నిత్యావసర సరుకులు అందే విధంగా చూడటానికి, ఇతరులచే అతని హక్కును దుర్వినియోగపరచకుండా చూడటానికి, రేషన్ కార్డులో వర్తింపయిన కుటుంబ సభ్యులందరి బయోమెట్రిక్స్ (వేలి ముద్రలు) ను సేకరించడం ద్వారా బి.పి.ఎల్ కుటుంబాలన్నింటికీ వర్తింపయ్యే విధంగా ఆధార్ సంఖ్య ఆధారంగా స్మార్ట్ కార్డ్ అనే ఒక వినూత్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది. వేలి ముద్రలు సేకరించినట్టి కుటుంబంలోని ఎవరేని వ్యక్తి స్మార్ట్ కార్డ్‌తో చౌక ధరల దుకాణానికి వెళ్లవచ్చును. చౌక ధరల దుకాణం వద్ద పాయింట్ ఆఫ్ సేల్‌పై (పి.ఓ.ఎస్) వేలి ముద్రలు సరిపోలిన మీదట రేషన్‌ను విడుదల చేయడం జరుగుతుంది. జారీ చేసిన వాస్తవ సరుకు పరిమాణం, చార్జీ చేసిన మొత్తం వివరాలను సూచిస్తూ పి.ఓ.ఎస్. పరికరం ఒక బిల్లును జారీ చేస్తుంది. ఈ లావాదేవీలు ఆటోమేటిక్‌గా ఆన్ లైన్‌లో తాజా పరచబడతాయి. ఎప్పటికప్పుడు చౌక ధరల దుకాణం లావాదేవీలు అందుబాటులో వుంచడం జరుగుతుంది.

దీని ద్వారా ఏ పౌరుడైనా వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఏ ప్రాంతంలో ఏ కార్యక్రమంలో ఎవరు సరుకులు తీసుకుంటున్నారనేది చూడటం కోసం ట్రాన్స్‌పరెంట్ విధానాన్ని ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం యోచిస్తున్నది. దీనికి సంబంధించిన కార్యాచరణ కూడా నడుస్తున్నది, పైలట్ ప్రాజెక్టులు కూడా చేపట్టడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిః అధ్యక్షా, ఈ స్మార్ట్ కార్డులు ప్రవేశపెట్టడం అనేది చాలా మంచి కార్యక్రమం కానీ ఇది ఎన్ని జిల్లాలలో మొదలు పెట్టారు, ఎప్పటిలోపల రాష్ట్రమంతటా పూర్తి చేయడం జరుగుతుంది, మన రాష్ట్రంలో చాలా బోగస్ రేషన్ కార్డులున్నాయి, వాటిని తొలగించడానికి ఇప్పుడు ప్రవేశపెట్టే కార్డు ఏమైనా ఉపయోగపడుతుందా? నిజమైన పేద వారికి ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంటు వంటి స్కీమ్‌లు అమలు కావడంలో కొన్ని ఇబ్బందు లెదురవుతున్నాయి. బోగస్ రేషన్ కార్డులు ఉన్నవారు మాత్రం చాలా ముందుండి సౌకర్యాలన్నింటినీ ఉపయోగించుకుంటున్నారు.

శ్రీ మల్లాది విష్ణుః అధ్యక్షా, రాష్ట్రంలో స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టడం చాలా ఆహ్వానించదగిన పరిణామం. ఎందుచేతనంటే రాష్ట్రంలో 2 కోట్ల 40 వేల రేషన్ కార్డులున్నాయి. ఈ రేషన్ కూడా దుర్వినియోగం అవుతుందని ప్రభుత్వం దృష్టిలో ఉన్నట్లుగా మా దృష్టికి కూడా వచ్చింది. ఇప్పటికే మన రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టులు నడుస్తున్నాయి కాబట్టి అక్కడ 40% to 50% జరుగుతున్న దుర్వినియోగాన్ని సేవ్ చేయగల్గుతున్నాం. దీని ద్వారా రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితికి ఇబ్బంది లేకుండా ఉంటుందనేది మనందరికీ తెలిసిన విషయమే. ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, ఒరిస్సాలలో కూడా అక్కడక్కడ కొన్ని ఇబ్బందులున్నాయి. ఆ ఇబ్బందులను కూడా దృష్టిలో పెట్టుకుని ఫర్దర్‌గా ఇతర జిల్లాలకు దీనిని ఎక్స్‌పాండ్ చేసేటప్పుడు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటే బాగుంటుందనే సూచనను మీ ద్వారా మంత్రిగార్కి తెలియజేస్తున్నాను.

ఎందుకంటే ఒక్కొక్క కార్డు 5 to 7 miniutes పడుతుందని తెలుస్తున్నది. అలాగే బ్యాటరీ సిస్టమ్ ఒక్కొక్కసారి కొలాప్స్ అయినా లేదంటే ఫింగర్ ప్రింట్స్ ఒక్కొక్కసారి బ్రేక్‌డౌన్ అయినా గాని అలాగే రెగ్యులర్ మెయింటెనెన్స్‌లో ఐడెంటిఫికేషన్ ఎర్రర్స్ వచ్చినా గాని అలాగే గ్రామీణ ప్రాంతాలలో పేదవారు ఇది ఉపయోగించడం కొంచం కష్టం అవుతుంది. ఇటువంటి సమస్యలన్నింటిని అధిగమిస్తే ఇది చాలా మంచి ప్రోగ్రాం అవుతుందని మీ ద్వారా మంత్రిగార్కి తెలియజేస్తున్నాను. అలాగే స్మార్ట్ కార్డ్ ప్రోగ్రాం పూర్తయ్యేలోపు సివిల్ సప్లైస్ కార్పోరేషన్ వారు ఎలక్ట్రానిక్ మెజర్‌మెంట్స్‌ను ఉపయోగిస్తే జరుగుతున్న లోటును కూడా ఎంతో కొంత సేవ్ చేయగల్గుతామని మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకొస్తూ, ఇది ఎప్పుడు ఎలా చేస్తారనేది కూడా చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.శ్రీధర్ కృష్ణారెడ్డిః అధ్యక్షా, స్మార్ట్ కార్డులు ప్రవేశపెట్టడం ద్వారా పేద ప్రజలకు రేషన్ సరిగా అందజేయడానికి వీలవుతుందనేది ఒకటైతే అవకతవకల వల్ల బోగస్ కార్డులను ఏరివేయడం జరుగుతుంది. స్మార్ట్ కార్డు వల్ల ప్రజలకు ఉపయోగముంటుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దీనిని ప్రవేశపెడుతున్నది. ప్రత్యేకంగా ఈ రోజు రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ గాని అదే విధంగా ఫీజు రీయింబర్స్‌మెంటు గాని స్మార్ట్ కార్డు ద్వారా తీసివేయబడతాయని చాలా మందికి అపోహలున్నాయి. ఎందుకంటే చాలా మంది రేషన్ తీసుకోకుండా ఆరోగ్యశ్రీ కోసమే కార్డును ఉపయోగించుకునే వారు ఉన్నారు. చాలా కుటుంబాలు మాకు రేషన్ ఇవ్వకపోయినా పర్వాలేదు ఆరోగ్యశ్రీ కార్డు మాత్రం అవసరమని అంటున్నారు. ఆరోగ్యశ్రీ కార్డు గురించి ఒక్కొక్క కుటుంబానికి రెండు వేల రూపాయలు కట్టమన్నా కూడా వారు కట్టడానికి సిద్దంగా ఉన్నారు. అదే విధంగా ఫీజు రీయింబర్స్‌మెంటు విషయంలో కూడా స్మార్ట్ కార్డులు వచ్చిన తర్వాత ఎలిజిబిలిటీ లేకుండా పోయే అవకాశమున్నదనే అపోహ చాలా మంది విద్యార్థులలో కూడా ఉంది. కాబట్టి దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని చాలా వరకు స్మార్ట్ కార్డులు వచ్చిన తర్వాత ఏ విధంగా బోగస్ రేషన్ కార్డులను తీసివేస్తారు? బోగస్ కార్డులను తీసివేసిన తర్వాత ఆరోగ్యశ్రీ కార్డులను మాత్రం చాలా మందికి ఉపయోగపడేటట్లుగా చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ఆరోగ్యశ్రీ కార్డు గురించి కొంత డబ్బు కట్టమన్నా కూడా వారు కట్టడానికి సిద్దంగా ఉన్నారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంటు విషయంలో కూడా ఏ విధంగా ఈ స్మార్ట్ కార్డు ద్వారా ఇస్తారో తెలియజేయాలి. అదే విధంగా ఏజెన్సీలకు స్మార్ట్ కార్డులిచ్చి ఉన్నారు కాబట్టి వారు ఎలాంటి అవకతవకలు లేకుండా చేయాలి. ఎందుకంటే మనం ఫోటో ఐడెంటిటీ కార్డును కూడా చూశాం. ఫోటో ఐడెంటిటీ కార్డు ఇస్తే ఇది చాలా మందికి అందుబాటులోకి రాలేదు. అందులో చాలా మందికి వారి ఫోటోలు తప్పులు వచ్చాయి. దీనివల్ల కూడా అనేక ఇబ్బందులు పేద ప్రజలు ఎదుర్కోవడం జరిగింది. స్మార్ట్ కార్డు అనేది జీవితాంతం వారికి ఉపయోగపడే విధంగా ఉండాలి కాబట్టి ఏజెన్సీలలో ఎటువంటి అవకతవకలు జరగకుండా అ ఏజెన్సీ వారు ఎటువంటి తప్పులు చేయకుండా ఉండే విధంగా ఒక మంచి ఏజెన్సీని సెలక్ట్ చేయడం గానీ, తప్పులు చేసినప్పుడు దానిని ఎప్పుడైనా రెక్టిఫై చేసే దానికి ఆ ఏజెన్సీ మీద బాధ్యత వహించాలి. అదే విధంగా, స్మార్ట్ కార్డులు ఇష్యూ చేసేటప్పుడు మన అధికారులెవరైనా వెళుతున్నారా లేదంటే ఏజెన్సీ వారే వెళ్లి తీస్తారా అనేది తెలియజేయాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, through you, I would like to seek clarifications from the Minister on certain points.

Firstly, I would like to ask the difference in between Aadhaar Card and the Smart Card. Does both are one and the same, or there are any differences in between?

Secondly, I would like to know the purpose being served by Smart Card. Does it only serve the purposes as explained by the Hon'ble Minister, namely, distribution of essential commodities through fair price shops and updating transactions being taking through fair price shops. Or else the Smart Card could also be utilized as a multi-purpose card?

Thirdly Sir, I would also like to know as to how much money has actually been contemplated by the State Government to spend on this Smart Card Project? Had any allocation made on this project in the present budget or in the previous budgets? I want to know the money so far spent and is going to be spent on this project.

Sir, I also got some reservations on this. Sir, what is the time limit within which the Smart Cards will be distributed to the people. I would also like to know from the Hon'ble Minister as to whether a pilot scheme implemented in Tamilnadu State reveals that due to high level dust prevalence while finger printing, frequent breakdowns did occur during the time of ratification. Sir, in order avoid this bottleneck, my suggestion to the Hon'ble Minister through you is, instead of finger printing methodology, we can adopt the methodology of retina identification which is not prone to any sort of deficiency. Sir, if the Government had already got such a proposal in mind, the Minister can detail the same to the august House.

Sir, if this is done, the Card can very well be utilized as a Multi-Purpose Card addressing so many purposes, including the purpose of Citizenship. I hope the Minister will respond to all the points raised by me.

ఉ.10.00

శ్రీ డి.శ్రీధర్ బాబుః అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రభాకరరెడ్డి గారు, మల్లాది విష్ణుగారు, శ్రీధర కృష్ణారెడ్డి గారు, అక్బరుద్దీన్ ఒవైసీ గారు ఈ అంశంపై మాట్లాడారు. ప్రభాకరరెడ్డిగారు మాట్లాడుతూ, ఎన్ని జిల్లాలలో ఈ ఆధార్ స్మార్ట్ కార్డులను ప్రవేశపెడుతున్నారని, పైలట్ ప్రాజెక్టును ఏ ప్రాతిపదికన ఎంపిక చేయడం

జరిగిందని అడిగారు. రాష్ట్రంలోని 7 జిల్లాలలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆధార్ బేస్డ్ స్మార్ట్‌కార్డును పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకోవడం జరుగుతుంది. శ్రీకాకుళం, తూర్పు గోదావరి, చిత్తూరు, అనంతపురం, రంగారెడ్డి, హైదరాబాదు, ఆదిలాబాద్ జిల్లాలలో ఆధార్ బేస్డ్ స్మార్ట్ కార్డు విధానాన్ని ప్రవేశపెట్టే కార్యక్రమాలు చేయడం జరిగిందని మరొకసారి గౌరవసభ్యులకు తెలియజేయడం జరిగింది. దేశంలోనే మొట్టమొదటిసారిగా రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం మండలంలో ఆధార్ బేస్డ్ స్మార్ట్ కార్డ్‌ను గౌరవ ముఖ్యమంత్రి గారు రచ్చబండ కార్యక్రమంలో ప్రారంభించారు. అంటే ఈ రాష్ట్ర చరిత్రలో ఈ ఘట్టం ఒక మైలురాయిగా నిలబడడానికి ప్రత్యేకంగా డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లో పారదర్శకత తీసుకరావడానికి చేస్తున్న ప్రభుత్వ సంకల్పానికి ఇదొక రెఫ్లెక్షన్ అని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. బోగస్ రేషన్ కార్డుల అంశంలో పూర్తి స్థాయిలో విషయ సేకరణ చేస్తున్నాం. ఇంటిగ్రేటెడ్ సర్వేను ఈ మధ్యనే కంప్లీట్ చేశాం. అతి త్వరలో దానిని వెబ్‌సైట్‌లో పెట్టడం జరుగుతుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ కార్డుల విషయంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ కార్డు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో వాటి గురించి ఆలోచించాలని గౌరవసభ్యులు కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ విషయంలో స్మార్ట్ కార్డుల గురించి సభ్యులు అడిగారు. అక్బరుద్దీన్ ఒవైసీగారు కూడా అడిగారు. స్మార్ట్ కార్డులను రాబోయే కాలంలో కేవలం చౌకధరల దుకాణాలకు మాత్రమే పరిమితం చేయకుండా మల్టీపర్పస్ కార్డుగా ఉపయోగపడే విధంగా ఇంటిగ్రేషన్ తీసుకరావాలనే ఆలోచన కూడా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. ప్రతి ఒక్కరి వివరాలను సేకరించి నమోదుచేసి రాబోయే కాలంలో this smart card shall be a multi-purpose card for all other utilities. కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకురావడంలో ప్రధానోద్దేశం ఏమంటే ప్రతి ఒక్కరికి ఐడెంటిఫికేషన్ నంబర్ ఇవ్వడం. దేశంలోని ప్రతి ఒక్కరికి ఒక ప్రత్యేక గుర్తింపు నంబరు ఇవ్వాలనే ఉద్దేశంలో యూఐడిఏ అనే ప్రాజెక్టును ప్రారంభించడం జరిగింది. దాని ప్రకారం ఈ రోజు మేం కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రాబోయే కాలంలో this will be a big revolution. అందుకోసం ఈ కార్యక్రమానికి సంబంధించి గౌరవ సభ్యులతో కూడా అతి త్వరలో ప్రస్తుత సమావేశాలు జరుగుతున్నప్పుడు మధ్యాహ్న సమయంలో సమావేశమవుతాం. రచ్చబండ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల విషయంలో ఏ విధంగా ఆధార్ బేస్డ్ స్మార్ట్ కార్డు అనే కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టి ముందుకు వెళుతున్న తరుణంలో వారి సలహాలు కూడా తీసుకుంటాం. This is the initial phase what we are doing. We would like to invite the possible, potential and positive suggestions from the Hon'ble Members. అతి త్వరలో మీ అనుమతితో గౌరవ శాసన సభ్యులందరితో ఒక మీటింగ్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులను కూడా పిలిపించి వారి సలహాలు కూడా తీసుకుంటాం. సభ్యులలో చాలా మందికి సందేహాలున్నాయి కాబట్టి వాటిని నివృత్తి చేసుకొని, గౌరవ సభ్యుల ఇచ్చిన సలహాలను కూడా తీసుకొంటాం. మనం ప్రవేశపెట్టే స్మార్ట్ కార్డు దేశంలోనే స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీ కార్డుగా తీసుకురావాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతుందని తెలియజేస్తున్నాను. సభ్యులు విష్ణు గారు మాట్లాడుతూ రేషన్ కార్డులు చాలా వరకు దుర్వినియోగం అవుతున్నాయని, దానిని అరికట్టాలంటే ఆధార్ బేస్డ్ స్మార్ట్ కార్డు తీసుకోస్తే బాగుంటుందని, స్మార్ట్ కార్డుల జారీ సెంటర్లలో డేటాబేస్‌ను సరిగా కలెక్ట్ చేయమని చెప్పారు. వారి సూచనలు కూడా పరిగణనలోకి తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

సభ్యులు శ్రీధర కృష్ణా రెడ్డిగారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ఉంటే సరిపోతుందని, అదనంగా రెండు వేల రూపాయలు చెల్లించడానికి ప్రజలు ముందుకు వస్తారని చెబుతున్నారు. ఆరోగ్యశ్రీ కార్డు బిపిఎల్ కుటుంబాలకు సంబంధించి చాలా ప్రధానమైనది. ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం

సంకల్పించలేదు. పేదవారికి వైద్య సదుపాయం అందుబాటులో లేకపోవడంతో వారికి వైద్యం అందించడం కోసం ఆరోగ్యశ్రీ కాన్సెప్ట్‌ను తీసుకరావడం జరిగింది. బిపిఎల్ కుటుంబాలకు సంబంధించినది కనుక ఆరోగ్యశ్రీని, అదే విధంగా బిపిఎల్ కుంటుంబాలకు చెందిన వైట్ రేషన్ కార్డులను విభజించలేము. స్మార్ట్ కార్డు అనే అంశం మల్టీపర్పస్‌గా ఉపయోగపడుతుంది. ఏది ఏమైనప్పటికీ వారు చెప్పినట్లు చాలా మంది ఆరోగ్యశ్రీ కార్డులు తీసుకుంటున్నారు, కానీ రేషన్ తీసుకోవడంలేదని అంటున్నారు. రేషన్ తీసుకోవడం లేదు కానీ, ఆరోగ్యశ్రీ కార్డు కావాలని ఉద్దేశమున్న తరుణంలో ప్రభుత్వం కూడా ఆ విషయాన్ని పరిశీలిస్తుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఇంతకు ముందు గౌరవ సభ్యులు అడిగారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ గానీ, ఆరోగ్యశ్రీ గానీ మల్టీపర్పస్ కార్డ్‌గా ఉపయోగపడే కార్యక్రమం చేపడుతున్నాం. ఆధార్ సెంటర్లుగా ఫిక్స్ చేసిన చోట తప్పులు జరగకుండా చూడాలనే ఉద్దేశంతో గట్టి చర్యలు తీసుకుంటున్నాం. దేశవ్యాప్తంగా ఒక కొత్త ఐడెంటిటీని సృష్టిస్తున్నాం. ఈ ఐడెంటిటీ ఆ వ్యక్తి జీవించి ఉన్నంత కాలం ఉంటుంది కనుక ఐడెంటిటీ పరంగా ఏ విధమైన తప్పు జరగకూడదని ప్రధాన నియమంగా పెట్టుకున్నాం. యూఐడిఐ ద్వారా ఏజెన్సీలను ఫిక్స్ చేసినది కేంద్ర ప్రభుత్వ పథకం కాబట్టి వారు సూచించిన విధంగా వారు ఎన్‌లిస్ట్ చేసిన వెండర్ల ద్వారా ఆధార్ బేస్డ్ సెంటర్లను ఓపెన్ చేయడం జరిగింది. వాటి పని తీరు గురించి సమీక్షిస్తున్నాం. మీరు చెప్పిన మంచి సూచనలమేరకు డేటా ఎన్‌స్క్రిప్షన్‌లో కానీ, కలెక్షన్‌లోగానీ బయోమెట్రిక్ ఫింగర్ ప్రింటింగ్‌లోగానీ, రెటీనా ఐడెంటిఫికేషన్ లోగానీ ఎక్కడా కూడా తప్పులు జరగకుండా ఉండాలని ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చాం. అప్రమత్తంగా ఉంటామని తెలియజేస్తున్నాను.

అక్బరుద్దీన్ గారు ఆధార్ కార్డు, స్మార్ట్ కార్డు తేడా గురించి అడిగారు. ఆధార్ కార్డ్ దేశంలో ప్రతి పౌరునికి ఇవ్వాలి. ప్రతి పౌరునికి యూనిక్ ఐటెండిఫికేషన్ నంబర్ ఇవ్వాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమును ప్రారంభించింది. దానిలో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా చాలా ప్రోయాక్టివ్‌గా ఈ స్కీమును వర్తింపజేస్తే ఇక్కడ అందిస్తున్న వెల్ఫేర్ మెజర్స్ అధికంగా ఉన్నాయి కాబట్టి సరైన దిశలో ముందుకు తీసుకవెళ్లడానికి ఆస్కారముంటుందనే ఆలోచనతో దీనిని ఉపయోగించుకొని పలు సంక్షేమ పథకాలలో లబ్ధిదారులకు ఉపయోగపడే విధంగా ఆధార్ బేస్డ్ స్మార్ట్ కార్డులను జారీ చేయాలనే ఆలోచన చేస్తున్నాం. There is no difference. Athaar Card is nothing but finality. It becomes a Smart Card. We will collect finger prints. రెటీనా ఐడెంటిఫికేషన్‌తోబాటు పదివేళ్ల ముద్రలు బయోమెట్రిక్ విధాంలో సేకరించిన తరవాత అధార్ బేస్డ్ స్మార్ట్ కార్డు జారీ చేయబోతున్నాం. The ultimate purpose of Smart Card is Multi-purpose Card. It shall be useful not only for the consumer who gets ration from a Fair Price Shop, but in times to come, we are integrating the process of different Departments and these Departments will coordinate and see that all the details will be inscribed and this Card shall be useful as a multi-purpose Card. How much money the State Government is spending, he asked. ఈ కార్డుల జారీకై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడంలేదు. కేంద్ర ప్రభుత్వ ఇస్తున్న నిధులద్వారానే కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం కేంద్ర ప్రభుత్వం ఎన్‌లిస్ట్ చేసిన వెండర్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలను అమలుజరుపుతోంది. ఆధార్ బేస్డ్ కార్డును యూఐడీఏ ప్రాజెక్టుతోబాటు రాష్ట్రంలోని పెట్రోలియం కంపెనీల సహకారంతో ఈ కార్యక్రమం చేస్తున్నాం. మన రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా పనిచేస్తూ సరైన విధానంలో యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ ఇస్తున్నారు. దీనిని మన రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకొని రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సరైన విధానంలో అమలుపరచడానికి ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొంటామని తెలియజేస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ అనేక విషయాలు దీనిలో ఇమిడి ఉన్నాయి. This is going to be the

biggest revolutionary step for the State of Andhra Pradesh and it will be useful for the people of Andhra Pradesh. I still invite suggestions from Hon'ble Members so that this shall be a model project and novel project and this shall be a model project for other States to emulate.

MR.DEPUTY SPEAKER: Apart from finger prints and retina capturing, I think, photographs taking is also a part of the programme.

శ్రీ డి.శ్రీధర్‌బాబు: అధ్యక్షా, ఫొటోగ్రఫీతోబాటు ఫింగర్ ప్రింట్, ఐరిస్ రెటీనా ఐడెంటిఫికేషన్ కూడా ఐటెండిటిఫికేషన్ కార్డు ప్రాసెస్‌లో ఉన్నాయి. ఆ మూడింటిని యూఐడీఏలో తీసుకొంటాం. కరెక్ట్‌గా సరైన విధానంలో ప్రతి వ్యక్తికి ఐడెంటిఫికేషన్ ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేస్తున్నాం. డూప్లికేషన్‌ను పూర్తి స్థాయిలో ఎలిమినేట్ చేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాలు చేస్తున్నామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.10.10

శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలోని ఏడు జిల్లాలో ఈ కార్యక్రమం పైలట్ ప్రాజెక్ట్‌గా మొదలైందని మంత్రి గారు చెప్పారు. మన రాష్ట్రంలో మిగిలిన జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని ఎపుడు మొదలుపెట్టబోతున్నారు, మొదలుపెట్టి ఎప్పటిలోగా ఈ కార్యక్రమం పూర్తి చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: అధ్యక్షా, 2005-06లో రేషన్ కార్డులను కొత్తగా ఐరిస్ విధానంలో ప్రవేశపెడుతూ, ప్రపంచంలో ఎక్కడా ఇటువంటి కార్యక్రమం లేదని, బోగస్ కార్డులకు అవకాశం ఉండదని 180 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 2,04,00,000 కార్డులు జారీచేశారు. ఆ తరువాత 2009లో రోశయ్య గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరవాత బోగస్ కార్డులు ఎక్కువ ఉన్నాయని, వాటిని తొలగించడానికి 50 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 20 లక్షల కార్డులను తీసివేశారు. రచ్చబండలో దాదాపు 60 లక్షలు అర్జీలు ప్రభుత్వానికి వస్తే, వాటిలో 25 లక్షలు రేషన్ కార్డులు కావాలని వచ్చినవే ఉన్నాయని ప్రభుత్వం కూడా లెక్కలు చెప్పింది. ఆధార్ కార్డుల గురించి చెబుతూ భారత ప్రభుత్వం యూనిక్ ఐడెంటిఫికేషన్ ప్రోగాం పెట్టిందని, దేశవ్యాప్తంగా పౌరలందరికీ ఒకే నంబర్ ఉండాలని నిర్ణయించిదని చెప్పారు. ఆ నంబర్ కేటాయించడానికి నియమించిన ఏజెన్సీ సెలక్షన్‌లోనే అక్రమాలు జరుగుతున్నాయని వార్తాపత్రికల్లో పుంఖాను పుంఖాలుగా వార్తలు వచ్చాయి. ఏజెన్సీ ఎంపికలో టెండర్లు పిలవడం దగ్గర నుంచి క్యాన్సిల్ చేయడం, మరలా టెండర్లు పిలవడం, ప్రీపోన్ చేయడం, వారి దగ్గర కోట్ల రూపాయలు నిధులు దండుకొన్నట్లుగా వార్తాపత్రికల్లో వచ్చింది. ఆ న్యూస్‌పేపర్లను చూపించమంటే ముఖ్యమంత్రి గారికి పంపిస్తాను. కిరణ్‌కుమార్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి కాక ముందు కమీషనర్ ఆఫ్ సివిల్ స్లప్లైస్‌లో జరిగిన భాగోతమంతా పత్రికల్లో వచ్చింది, ఆ వివరాలు ముఖ్యమంత్రి గారికి పంపిస్తాను, వాటిని చూడమని చెప్పండి. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఏజెన్సీలలో తప్పు జరగకుండా చూస్తామని చెబుతున్నారు. ఏజెన్సీ సెలక్షన్‌లోనే తప్పుచేసినపుడు వారు సక్రమంగా విధులు ఎలా నిర్వహించగలరు?

MR.DEPUTY SPEAKER: This programme is from Government of India.

SRI GALI MUDDUKRISHNAMA NAIDU: All the details I will send to the Hon'ble Member. Let him go through the irregularities committed by the Commissioner. How much money was collected from these Agencies in the districts? ఇక్కడే ఈ విధంగా జరిగితే పారదర్శకత ఎక్కడ ఉంది? అలాట్‌మెంటే సక్రమంగా చేయకపోతే వ్యవస్థ సక్రమంగా ఎలా నడుస్తుంది? అపుడు ఐరిస్ కార్డులన్నారు, ఇపుడు థంబ్ ఇంప్రెషన్, ఫింగర్ ప్రింట్స్ అంటున్నారు. బోగస్ కార్డులు రాకుండా చేస్తామని అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ ఫేక్ కరెన్సీ నోట్లు ఇండియాలో ఉన్నాయని అంటున్నారు. అటువంటప్పుడు నకిలీ కార్డులను ఎలా నిరోధిస్తారు? దీనిని ప్రవేశపెట్టడంలో ఎవరి సలహాలూ తీసుకోలేదు. శాసన సభ్యులతో ఒక్క సమావేశం కూడా ఏర్పాటు చేయలేదు. ఎవరి అభిప్రాయాలు తీసుకోలేదు. దీనికోసం సమగ్రమైన విధానం అవలంభించారా? టెండర్ల విషయంలో ముఖ్యమంత్రి గారు ఎంక్వైరీ వేస్తారా? వీటన్నింటికి సమాధానం చెప్పాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہوں گا کہ سمارٹ کارڈس اور آدھار کارڈس کے جتنے سنٹرس ہیں، ان میں اضافہ کرنا چاہئے کیونکہ وہاں پر لوگوں کا کافی اژدہام ہے۔ اگر آپ ان میں اضافہ کررہے ہیں، تو میں جاننا چاہوں گا کہ آپ وہ کب کررہے ہیں اور کتنا کررہے ہیں؟ دوسری بات میں یہ جاننا چاہوں گا کہ جو لوگ یہ کارڈس نہیں بنائیں گے یا کسی وجہ سے نہیں بنا سکتے ہیں، کیا ان کا راشن متاثر ہوگا، یا آپ ان کے راشن کو روک دیں گے؟

Two or three things I need to ask the Hon'ble Minister. Firstly, movement of grain across the supply chains – Andhra Pradesh acquires superior technology on countless smart card which transmits data via radio frequency wave. That is most promising. They can also potentially be tracking identity. For every pocket of food-grain purchases from farmer, 3 to 5 years needs to be invested to roll out an integrated pilot scheme across the gigantic network of PDS, warehouse even single district. This has to start. I would like to know from the Hon'ble Minister.

Secondly, portability of entente in inter-state migrant in particular would greatly benefit, they say. I would like to have clarification. If they could use smart card to purchase food-grains from any shop. So far, however, none of these smart cards provides portability of entente even between neighbouring shops, let alone across the State. I would like to have a clarification.

Thirdly, smart card can potentially be used as electronic wallets by loading chips with ration subsidy. This may be a potential game changer, but none of the pilot has tested its implications. How will the funds be uploaded regularly, how will they be automatically extended to India on high food price inflation. Now how about 15 per cent? Can SMS base mobile money transfer provide as an alternative?

These are the few questions and doubted which need to be clarified. I hope the Hon'ble Minister would clarify in this regard.

శ్రీ మల్లాది విష్ణు : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చాలా చక్కగా చెప్పారు. ఇందులో చిన్న విషయం కూడా ఉంది. మన రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు ప్రతి నెల 1వ తేదీన రేషన్ ఇస్తున్నాం. బియ్యంతోబాటు నిత్యావసరాలు అన్నీ ఒకేసారి ఇస్తే బాగుంటుంది. ఈ విషయమై సభలో

పౌరసరఫరాల శాఖ మంత్రి హామీ ఇస్తే బాగుంటుంది. రెండు మూడు సార్లు కార్డుదారులు సరకులకు రావాలంటే ఇబ్బందిగా ఉంది. 1వ తేదీనుంచి 5వ తేదీలోపు అన్ని సరకులు ఇస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్‌బాబుః అధ్యక్షా, ఈ రోజు పెద్దలు ముద్దుకృష్ణమ నాయుడు గారు ఐరిస్ విధానాన్ని ప్రవేశపెట్టడం, దాని తరవాత ఆధార్ కార్డులను ఫోటో ఐడెంటిటీ, ఫింగర్ ప్రింట్స్‌తో బయో మెట్రిక్ విధానంలో కార్డుల జారీ గురించి అడిగారు. ఇందులో కేవలం బయోమెట్రిక్, ఫింగర్ ప్రింటింగ్ కార్యక్రమం ఆధార్ బేస్డ్ విధానంలో చేస్తున్నాం. వాటినన్నింటినీ ఇన్‌కార్పోరేట్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. ఐరిస్ కార్డు విధానం రెండు సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టడం జరిగింది. అప్పుడు సేకరించిన బయోడేటాను సింక్రనైజ్ చేసుకుంటూ ఫింగర్ ప్రింట్స్‌ద్వారా, బయోమెట్రిక్ విధానంలో దీనిని ఇన్‌కార్పోరేట్ చేస్తున్నాం. **Whatever the data is already available -** దానిని కూడా తీసుకుంటున్నాం. అవన్నీ తీసుకుంటూ వెరిఫికేషన్ ప్రాసెస్‌లో మరొకసారి ఫింగర్ ప్రింట్స్ తీసుకుంటున్న తరుణంలో ఐరిస్ రెటీనా ఐడెంటిఫికేషన్ కూడా తీసుకోవడం జరుగుతుంది. మరొకసారి డూప్లికేషన్ ఉండకూడదని ఇంతకు ముందు ఉన్న కార్డులలోని సమాచారం కూడా మరొకసారి తీసుకుంటున్నాం. అపుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న కార్యక్రమం కాబట్టి, ఇపుడు కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న కార్యక్రమం అదనంగా ఉంది కనుక వాటిని కూడా ఇన్‌కార్పోరేట్ చేయవలసిన అవసరముంది. ఈసారి తీసుకున్న చర్యల ద్వారా వినియోగదారులకు, సామాన్య పౌరులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా చేస్తున్నాం.

ఉ.10.20

వెండర్స్ ఎన్‌లిస్ట్‌మెంట్ గురించి గౌరవ సభ్యులు చెప్పారు. వెండర్స్ ఎన్‌లిస్ట్‌మెంట్ అనేది కేంద్ర ప్రభుత్వం చేసింది. కేంద్ర ప్రభుత్వం వెండర్స్ ఎన్‌లిస్ట్‌మెంట్ చేయటం జరిగింది కాబట్టి ఆ లిస్ట్ అంతా పూర్తిస్థాయిలో చేసిన తరువాత యుఐడిఎ వారు లిస్ట్ ప్రొవైడ్ చేస్తే ఆ లిస్ట్‌లో పేర్కొన్న వెండర్స్ ద్వారా ఒక ప్రక్రియ చేపట్టి ఈ కార్యక్రమాన్ని చేయటం జరుగుతున్నది. పౌర సరఫరాల శాఖను యుఐడిఎ వారు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఒక రిజిస్ట్రార్‌గా ఎంపిక చేయడం జరిగింది. యుఐడిఎ వారిచ్చిన వెండర్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేయాలి గనుక ఆ వెండర్స్ ద్వారానే ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాము. ఆధార్ బేస్‌డ్ కార్యక్రమం గురించి చెప్పుకుంటున్నాము.. ఆధార్ బేస్‌డ్ కార్యక్రమంలో వెండర్స్‌ను ఎన్‌లిస్ట్ చేసే కార్యక్రమం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టటం లేదు. దేశవ్యాప్తంగా దాదాపు 880, 890 మంది వెండర్స్‌ని కేంద్ర ప్రభుత్వం ఎన్‌లిస్ట్ చేసింది. ఒకటి రెండు సంవత్సరాల క్రితం గ్లోబల్ టెండర్స్ ద్వారా వారిని ఎన్‌లిస్ట్ చేయటం జరిగింది. దీనిలో భాగంగానే మల్టీఫేరస్ డిపార్ట్‌మెంట్స్‌ని రిజిస్ట్రార్స్‌గా సెలెక్ట్ చేయటం జరిగింది. టెండర్స్‌లో ఎన్‌లిస్ట్ అయిన వెండర్స్ లిస్ట్‌ని ఈ రోజు ఒక రిజిస్ట్రార్‌గా ఉన్న పౌర సరఫరాల శాఖకు మరొక రిజిస్ట్రార్‌గా ఉన్న ఎస్‌బిఐ, ఇంకొక రిజిస్ట్రార్‌గా ఉన్న రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఇలాంటి రిజిస్ట్రార్స్‌ని ఎంపిక చేసుకొని యూనిక్ ఐడెంటిఫికేషన్ నెంబర్‌ని జనరేట్ చేయాలనే ఉద్దేశంతో ప్రక్రియను చేపట్టడం జరిగింది. ఈ ప్రక్రియలో వచ్చిన ఇబ్బందులను మేము తప్పకుండా పరిశీలిస్తాము. అవి కేంద్ర ప్రభుత్వ నిధులైనప్పటికీ మేము అప్రమత్తంగా ఉంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు(మైకు లేకుండా) : సార్, టెండర్స్ పిలిచారా లేదా? టెండర్స్ పిలిచి ఆ డేట్స్ పోస్ట్‌పోన్ చేశారు...... ప్రిపోన్ చేశారు....... తమిళనాడు, కర్నాటకల కంటే ఎక్కువ ఇస్తున్నారు ఇక్కడ.

శ్రీ డి.శ్రీధర్ బాబు: మీరు ఆ వివరాలు నాకు పంపించండి. వాటిని పరిశీలిస్తాము .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అది సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ అండీ . Please clarify. I think he is confused. That is a Central Government Scheme

శ్రీ డి.శ్రీధర్ బాబు: వెండర్స్‌ని ఎన్‌లిస్ట్ చేసిన తరువాత సెలెక్ట్ అయిన వెండర్స్‌ని పిలిచి నెగోషియేట్ చేయటం జరిగింది. Tenders have not been called for. నెగోషియేషన్స్ వరకే పరిమితమయ్యాము. వారికి పూర్తి వివరాలు కావలిస్తే వేరే రూపంలో నోటీసు ఇస్తే, తమరు పర్మిషన్ ఇస్తే నేను అన్ని వివరాలు తెలియజేస్తాను. స్ట్రెయిట్‌గా వెండర్స్ ఎవరైతే ఎన్‌లిస్ట్ చేయబడ్డారో వారిని పిలిచి రేట్ నెగోషియేట్ చేసి ఆధార్ సెంట ర్స్ ప్రక్రియను మొదలుపెట్టామని వారికి చెప్పటం జరిగింది. మొత్తం పూర్తి స్థాయిలో దేశవ్యాప్తంగా వెండర్స్ ఎవరైతే ఉన్నారో only rate negotiation has been done. ఎక్కడెక్కడైతే ఈ ఆధార్ బేస్‌డ్ కార్యక్రమం ఈ రాష్ట్రంలో మొదలు పెట్టామో వారు ప్రస్తావించిన అంశాలను పరిశీలన చేయటానికి ఏలాంటి ఇబ్బంది లేదు. అవి కేంద్ర ప్రభుత్వ నిధులైనప్పటికీ వాటిలో ప్రతి పైసాకి జవాబుదారిగా ఉంటాము. వారు లేవనెత్తిన అంశాల్లో ఏదైనా ఇస్యూ ఉంటే తప్పకుండా పరిశీలన చేయటం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ రోజు గౌరవ సభ్యులు చెప్పినట్లు మొన్న రచ్చబండ కార్యక్రమంలో వచ్చిన 32 లక్షల దరఖాస్తులలో ఎక్కువగా కేవలం స్ప్లిట్టింగ్ ఆఫ్ ఫ్యామిలీకి సంబంధించినవే. అంటే ఒక పెద్ద ఫ్యామిలీ ఉంటే అందులో కొందరు మరొక ఫ్యామిలీగా మాకు గుర్తింపు కావాలని కోరుతూ చాలా వరకు అప్లికేషన్స్ వచ్చాయని మేము జిల్లా యంత్రాంగం ద్వారా తెలుసుకున్నాము. ఫైనల్‌గా ఇంకా కొత్తగా రేషన్ కార్డ్స్ కావాలని వచ్చిన వారి సంఖ్యను ఇంకా పూర్తి స్థాయిలో ఎన్యూమరేట్ చేయలేదు. చేసిన తరువాత గౌరవ సభ్యులకు తెలియజేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ ప్రభాకర రెడ్డి గారు ఇతర జిల్లాలలో ఈ ఆధార్ బేస్‌డ్ కార్యక్రమాన్ని ఏప్పటిలోగా ప్రారంభిస్తారని అడగటం జరిగింది. అతి త్వరలోనే ఈ ఏడు జిల్లాలలో అమలు చేస్తున్న ఈ పైలట్ ప్రాజెక్ట్ కార్యక్రమం పై సమీక్ష చేస్తున్నాము. అది పూర్తయిన తరువాత అతి త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు నిర్ణయం తీసుకొని మిగతా జిల్లాలలో కూడా ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టి ఒక సంవత్సరం లోపలనే ఈ ప్రక్రియను పూర్తి స్థాయిలో కంప్లీట్ చేసే కార్యక్రమం చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 3200 ఆధార్ బేస్‌డ్ సెంటర్స్ ఓపెన్ చేశాము. ఇంకా ఎక్కడెక్కడ అవసరముందో అక్కడ కూడా ఈ రోజు హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించి చాలా వరకు ఒక అవగాహన వచ్చింది. ఈ రోజున చాలా మందిలో మాకు కూడా ఒక స్మార్ట్ కార్డ్ ఉంటే ఉపయోగకరంగా ఉంటుందన్న అవగాహన వచ్చింది. అందువలన మేం ఈ స్మార్ట్ కార్డ్ ఆవశ్యకతపై అందరిలోనూ ఒక అవగాహన తీసుకురాగలిగాము. ఈ రోజు ఈ ఆధార్ బేస్‌డ్ సెంటర్స్‌లో రష్ ఉన్న మాట వాస్తవం. ఈ మధ్య నేను ఎల్బీనగర్ కాన్స్టిట్యుయన్సీలో రెండు మూడు సెంటర్లకు వెళ్లినప్పుడు అధిక సంఖ్యలో అక్కడున్న దరఖాస్తుదారులకు టైం స్లాట్ అలాట్ చేయటం జరుగుతున్నది. రష్‌ను దృష్టిలో పెట్టుకొని సమయం సరిపోకపోతే అవసరమైన

చోట ఈ సెంటర్స్‌ని ఓపెన్ చేయాలనే ఆలోచన చేస్తున్నాము. హైదరాబాదు జిల్లాలో ఇప్పటి వరకు చాలా వరకు స్టెబిలైజ్ అయ్యాయి. ఇంకా ఎక్కడెక్కడ ఇబ్బందులున్నాయో ఆ ఇబ్బందుల్ని అధిగమించే ప్రయత్నం చేస్తాము. రష్ ఉన్న మాట వాస్తవం. ఎల్బీనగర్ కాన్‌స్టిట్యుయన్సీలో రష్ వల్ల ఇబ్బంది వచ్చినట్లు గమనించిన వెంటనే ఆ సమస్యను పరిష్కరించేందుకు కొత్తగా సెంటర్స్ ఓపెన్ చేయటానికి ప్రక్రియ మొదలుపెట్టాము. ఎవరైతే కార్డు తీసుకోలేదో, తీసుకోలేకపోతారో వారికి రేషన్ అందుబాటులో ఉండదా అన్న సందేహాన్ని గౌరవ సభ్యులు అక్బర్ గారు వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో పూర్తయ్యేంత వరకు, సాచురేషన్ అయ్యేవరకు రేషన్ ఇవ్వకుండా ఉండము. రేషన్ ఇస్తూనే ఈ ప్రక్రియ కంప్లీట్ చేసుకొని ప్రతి ఒక్కరికి ఐడెంటిఫికేషన్ నెంబర్ వచ్చే వరకు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవటం జరుగుతుంది. గౌరవ సభ్యులు కొంతమంది మూవ్‌మెంట్ ఆఫ్ గ్రెయిన్ గురించి చెప్పారు. ఇప్పటి వరకు స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీ ద్వారా చేస్తున్న మూవ్‌మెంట్ ఆఫ్ గ్రెయిన్‌ను జిపిఎస్ ద్వారా చేస్తే బాగుంటుందని వారు చెప్పిన అంశాన్ని తప్పకుండా పరిశీలన చేస్తాము. ఈనాటి వరకు మూవ్‌మెంట్ ఆఫ్ గ్రెయిన్‌కు సంబంధించి చూస్తే మెయిన్ గోదాము నుండి ఎమ్‌ఎల్‌ఎస్ పాయింట్ వరకు, ఎమ్‌ఎల్‌ఎస్ పాయింట్ నుండి రేషన్ షాపు డీలర్ వరకు జరుగుతున్న దానిని జిపిఎస్ ద్వారా సూపర్‌వైజ్ చేస్తే బాగుంటుందని వారు చెబుతున్న అంశాన్ని ప్రభుత్వ పరంగా ఆలోచన చేస్తాము. పోర్టబిలిటి విషయానికొస్తే ఎక్కడ రేషన్ కావాలంటే అక్కడే రేషన్ ఇవ్వటానికి వీలుగా ఈ ఆధార్ బేస్‌డ్ స్మార్ట్ కార్డ్ ఉపయోగపడుతుంది. పోర్టబిలిటి కూడా దీనిలో ప్రధానమైన అంశంగా తీసుకున్నాము. పోర్టబిలిటీ విషయంలో చాలా వరకు ఫ్లెక్సిబిలిటి పెట్టి ఈ రాష్ట్రంలో ఎక్కుడున్నా తీసుకునే అవకాశముంటుంది. ఎవరైనా ఎక్కడికైనా ట్రాన్స్‌ఫర్ అయినా, మైగ్రెంట్ లేబర్ ఎవరున్నా వారు గతంలో ఉన్న చోటికి పోయి రేషన్ తీసుకోవాలంటే ఇబ్బందులొస్తాయని భావించి పోర్టబిలిటి అంశాన్ని కూడా ఇందులో తీసుకున్నాము. ఎలక్ట్రానిక్ వ్యాలెట్‌గా ఉపయోగపడుతుందని వారు చెప్పారు. This will and shall become the multi-purpose card. The software which shall be embedded in the SMART Card, in times to come, we will see that the software shall encrypt and encompass all the possibilities for the near future. We shall keep it in mind that all the possible expansion in the software shall be included in the conclusion of the SMART card. మరి ఆ విషయంతో పాటు గౌరవ సభ్యులు విష్ణు గారు రేషన్ సరుకులన్నీ ఒకే సమయంలో అందజేయాలన్నారు. తప్పకుండా వారు చెప్పిన సూచనను పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళతాము. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే విధంగా ఒక కొత్త ప్రాజెక్టును అమలు చేస్తున్నాము. ఈ ప్రాజెక్టు అమలు ప్రక్రియలో భాగంగా విషయంలో గౌరవ సభ్యులు చెప్పిన సలహాలు, సూచనలు పరగణనలోకి తీసుకొని ముందుకు వెళతామని గౌరవ సభ్యులకు తెలియజేస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: నౌ క్వశ్చన్ నెంబర్ 14(3818) మినిస్టర్ ఫార్ రెవిన్యూ, ....

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు (మైకు లేకుండా ): సార్? దీనికి సంబంధించి టెండర్స్ విషయంలో అక్రమాలు జరిగాయి. నేను కావాలంటే డేట్లతో సహా చెబుతాను....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఇప్పటికే ఈ క్వశ్చన్ మీద 45 నిమిషాల సేపు చర్చ జరిగింది. We had a very substantial and detailed discussion on this. On the allegations, you said that you will send the documents. మీ దగ్గరే దైనా సమాచారముంటే మంత్రి గారికి పంపించమని చెప్పారు కదా? పోనీ నాకు పంపినా నేను మంత్రి గారికి అందజేస్తాను....

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడుః  సార్, టెండర్ కమిటీని ఒక దానిని ఏర్పాటు చేయాలి. టెండర్స్ కమిటీని ఏర్పాటు చేసిన తరువాతనే టెండర్స్ పిలవాలి. టెండర్ కమిటీని ఏర్పాటు చేయటం కోసం గవర్నమెంటు అక్టోబర్ 11న జీవో నెంబర్ 49ని విడుదల చేసింది. దాని ప్రకారం అక్టోబర్ ఫస్టన ఈ ప్రాసెస్ బిగిన్ చేయమన్నారు. కాని కమీషనర్ ఏం చేశారంటే సెప్టెంబర్ 13న నోటిఫికేషన్ ఇచ్చారు. దాని ప్రకారం సెప్టెంబర్ 13న కొటేషన్స్ దాఖలు చేయాలి. సెప్టెంబర్ 14న పరిశీలించాలి. 15న ఓపెన్ చేయాలి. 20 వరకు ఎల్ వన్‌గా వచ్చిన సంస్థకు 20వ తేదీన పనులు అప్పగించాలి. 21 నుంచి సంబంధిత సంస్థకు సంబంధించిన సమాచార సేకరణ ప్రారంభించాలి. దాని ప్రకారం 38 కంపెనీలు కొటేషన్ దాఖలు చేయగా ఆరింటిని వివిధ కారణాల వల్ల తిరస్కరించారు.

ఉ.10.30

మిగిలిన వాటిలో ఎల్-1గా వచ్చిన కంపెనీలను గుర్తించి, వాటికి పనులను అప్పగించకుండా పౌరసరఫరాల అధికారి ఎక్కువ మొత్తం కోడ్ చేసిన వారికి ఇవ్వాలని, మరలా కూడా టెండర్లు వేయవచ్చని, డెప్యూటీ డైరెక్టర్ ఆఫీసులోని బాక్సులో కొటేషన్లను అక్టోబర్ 11వ తేదీ లోపల దాఖలు చేయాల్సిందిగా ఆదేశించారు. అక్టోబర్ 11వ తేదీన ఏమి చేశారంటే, 2 గంటల ముందు మరలా పోస్ట్ పోన్ చేస్తున్నట్లు, తిరిగి అక్టోబర్ 18వ తేదీన టెండర్లను దాఖలు చేయమని చెప్పారు. ఇందులో ఎల్-1గా దాఖలు చేసిన కంపెనీల వారికి ఇవ్వలేదు. ఇప్పుడు హైదరాబాదు ప్రాంతంలో చూసినట్లయితే, హైదరాబాదులో 552 కేంద్రాలకు సెప్టెంబర్‌లో టెండర్లను పిలిచినప్పుడు, ఒక్కొక్క వ్యక్తికి 23 రూపాయల 45 పైసల చొప్పున, 100 కేంద్రాలలో పనులు చేయడానికి, స్మార్ట్‌షిప్ కంపెనీ వాళ్లు దాఖలు చేశారు. వారికి ఇవ్వకుండా 26 రూపాయల 78 పైసలు కోడ్ చేసిన వారికి ఇచ్చారు. అన్ని చోట్ల కూడా ఇదే విధంగా జరిగింది. నేను వివరాలు మొత్తం పంపిస్తాను. న్యూస్ పేపర్లలో కూడా పుంఖాను పుంఖాలుగా వచ్చాయి. ముఖ్యమంత్రి కార్యాలయం, చీఫ్ సెక్రటరీ కార్యాలయాల నుండి ఆదేశాలిచ్చినా కమీషనర్ లెక్క చేయలేదు. He acted on his own. కోట్ల రుపాయల దుర్వినియోగం జరిగింది. అప్పటి ముఖ్యమంత్రి గారి కార్యాలయం నుండి చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుండి గోల్‌మాల్ జరుగుతుంది, ఎందుకు ఇలా జరుగుతుందని కమీషనర్‌ని అడిగితే, ఆ కమీషనర్ లెక్క చేయలేదు. లెక్క చేయకుండా కోట్ల రూపాయల దుర్వినియోగం పాల్పడితే, దాని మీద మీరు చర్యలు తీసుకోరా? శాసన సభ ముందు వాటికి సంబంధించిన ఫైల్స్‌ను పెట్టండి. క్రొత్త ముఖ్యమంత్రి గారు వచ్చారు, నేను నీతి నిజాయితీగా పరిపాలన చేస్తానని చెబుతున్నారు, సంతోషం. మీకు ఆధారాలతో సహా మేము ఇస్తున్నాం. What happened in this? I am also giving the names of the companies. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యుఐడిఏ చేసినప్పటి నుండి 800 కంపెనీలను, వారు గ్లోబల్ టెండర్లను పిలిచి లిస్టవుట్ చేసి, వారిలో అప్లై చేసుకోమన్నారు. 38 కంపెనీలు అప్లై చేశాయి. ఆ వివరాలు మొత్తం ముఖ్యమంత్రి గారికి పంపిస్తాను, చూడమనండి. దీనిలో వాస్తవం ఉందో లేదో చెప్పమనండి. అలాగే ఈ సభ ముందు ఆ ఫైల్స్ మొత్తాన్ని పెట్టమని చెప్పండి. లేదా ఒక హౌసు కమిటీని వేయమని చెప్పండి. అధికారులు కోట్ల రూపాయలను దుర్వినియోగం చేస్తుంటే, ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన ప్రజల సొమ్ము దుర్వినియోగమవుతుంటే, ఏ విధంగా మీరు నీతిగా ప్రభుత్వాన్ని నడుపుతారు? దీనిలో అవినీతి జరిగింది, కోట్ల రూపాయలకు సంబంధించిన ముడుపులు చేతులు మారాయి. దీని మీద సమగ్రమైన విచారణ చేయాల్సిందిగా నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాము.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Deputy Speaker Sir, in continuation of what my learned friend Sri Muddukrishnama Naidu has just now mentioned, I would like to bring to your notice one fact that wherever these Aadhar Centres are there, there are some private people who are making money out of it. There are some mischievous elements sitting over there and collecting money from the poorest of the poor in the name of filling the forms. Political parties are also involved in this Sir. They are collecting money from the poor people for filling the application forms. This should be stopped Sir. If any such complaint is received, without taking into consideration their alignment with any political party, stringent action should be taken against those elements because the poor people are suffering.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! یہ بھی دیکھا جارہا ہے کہ ان سنٹرس کے پاس بیٹھ کر کچھ لوگ غریب لوگوں کے فارمس پر کرکے ان سے پیسے وصول کررہے ہیں۔ میں امید کرتا ہوں کہ حکومت اس تعلق سے بھی کاروائی کرے گی۔ جو بھی وہاں پر بیٹھ کر غریب لوگوں سے پیسے وصول کررہے ہیں، حکومت ان کے خلاف کاروائی کرے۔

MR.DEPUTY SPEAKER: It is about people filling up the forms.

శ్రీ డి.శ్రీధర్‌బాబు : అధ్యక్షా, ముద్దుకృష్ణమ నాయుడు గారు చెప్పిన అంశం విషయంలో మరొక్కసారి రీ-ఇటరేట్ చేస్తున్నాము. ఇక్కడ ఒక కమిటీ ఉంది. ఆ కమిటీ ఇంప్యానల్ చేసిన వెండర్స్‌ని పిలిచి నెగోషియేట్ చేయడం జరుగుతుంది. ఆ నెగోషియేషన్ విషయంలో వారు చెప్పిన అంశం, పత్రికలలో వచ్చిన అంశం ఏదైతే ఉందో, దానిని తప్పకుండా పరిశీలన చేస్తాం. రెండవది, ఈ కంపెనీలు ఏవైతే ఇంప్యానల్ అయ్యాయో, దీంట్లో నెగోషియేట్ చేయడానికి ఆస్కారముంది. ఆ నెగోషియేషన్‌లో కూడా ఎల్-1కు వర్క్ ఇవ్వడం జరిగింది. కానీ, ఎల్-1 ఎద్దైతే మెన్షన్ చేశారో, దాని కంటే తక్కువ రేటులో కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగింది. తద్వారా యుఐడిఏ ప్రాజెక్టుకి చాలా వరకు సేవ్ చేసే కార్యక్రమం చేయడం జరిగింది. ఉదాహరణకు అదిలాబాద్‌లో ఎల్-1 రూ.44 కి కోడ్ చేస్తే, ఆ కమిటీ నెగోషియేషన్‌లో రూ.29 లకే ఇవ్వడం జరిగింది. అంటే ఎల్-1 వచ్చిన తరువాత, ఎల్-1 వారితో కూర్చొని మాట్లాడి, రూ.29కి తీసుకురావడం జరిగింది. ఏమైనప్పటికీ పూర్తి స్థాయిలో యుఐడిఏ ప్రాజెక్టు ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులు, దీనికి సంబంధించిన ప్రభుత్వ డబ్బుల విషయంలో నెగోషియేషన్‌లో దాదాపు రూ.30 కోట్ల నుండి రూ.40 కోట్ల వరకు ఆదా చేయించే ప్రక్రియలో భాగంగా నెగోషియేషన్ జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

నెగోషియేషన్‌లో తక్కువ రేటుతో ఏముంటుంది? ఎల్-1 కంటే తక్కువ రేటులో ఇస్తున్నాం.

(అంతరాయం)

ఈ విషయంలో స్పష్టంగా, ఆ రోజు అక్టోబర్ మాసంలో తీసుకున్న నిర్ణయం మేరకు యుఐడిఏ ప్రాజెక్టుకి దాదాపు రూ.30 కోట్ల నుండి రూ.40 కోట్ల వరకు ఆదా చేయించే ప్రక్రియ జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. విషయ సేకరణ విషయంలో మధ్య దళారీల వలన ఇబ్బంది పడుతున్న విషయం మా దృష్టికి తీసుకువచ్చారు. మేము అక్కడ ఉన్న ఏజన్సీ వారికి చెప్పడం జరిగింది. అలాగే, ఎన్-లిస్టైన కంపెనీలను హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసి వారికి ఉపయోగకరంగా ఉండమని ఆదేశించడం జరిగింది. ఇంకా

ఏమైనా ఉంటే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Leave it at that.

శ్రీ గాలి ముద్దుకృష్ణను నాయుడు : ప్రొటెస్ట్ చేస్తున్నామండీ..

MR.DEPUTY SPEAKER: Yes, Muddukrishnama Naidu Garu, register your protest.

శ్రీ గాలి ముద్దుకృష్ణను నాయుడు : అధ్యక్షా, శ్రీ ఎన్.కిరణ్ కుమార్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అవుతూనే, నేను నీతి నిజాయితీకి, పారదర్శకతకు పెద్దపీట వేస్తాను, వాళ్లను గుర్తిస్తాను, నీతివంతంగా పరిపాలన చేస్తానన్నారు, చాలా సంతోషం. మేము ఈ రోజు స్పెసిఫిక్‌గా తేదీలతోసహా, కంపెనీల పేర్లతో సహా ఇచ్చాము. మంత్రి గారు ఏమంటున్నారంటే, మేము రూ.30 కోట్లు, రూ.40 కోట్ల వరకు తగ్గించామని అంటున్నారు. తమిళనాడులో ఒక కార్డుకు ఎంతిస్తున్నారు? కర్నాటకలో ఎంతిస్తున్నారు? రూ.20 కంటే తక్కువ ఇస్తున్నారు. మనదే highest paid in the country. అది వెరిఫై చేశారా మీరు? ఇతర రాష్ట్రాలతో పోల్చుకున్నారా?

MR.DEPUTY SPEAKER: The information you are talking is not part of the question. However, the Minister has said that he will examine.

శ్రీ గాలి ముద్దుకృష్ణను నాయుడు : మేము స్పెసిఫిక్‌గా అడిగినప్పుడు, కనీసం మేము ఎంక్వయిరీ చేస్తాం, మరలా సభ ముందుకు తీసుకువస్తామని చెప్పకుండా, మేము ఆదా చేశాం, గొప్ప చేశామని చెప్పుకోవడం దురదృష్టకరం. ఇందులో ప్రభుత్వ అవినీతి జరిగిందని మేము చెప్పినప్పటికీ, ఎంక్వయిరీ చేయించి నిర్మూలించాల్సిన ప్రభుత్వం, దీని గురించి ఏ మాత్రం పట్టించుకోకుండా, ఉదారంగా రూ.30 కోట్లు, రూ.40 కోట్ల వరకు ఆదా చేశామని అవాస్తవాలను చెప్పుకోవడం దురదృష్టకరం. దీనికి మా పార్టీ తరఫున నిరసన తెలియజేస్తున్నాం.

శ్రీ డి.శ్రీధర్‌బాబు : అధ్యక్షా, అక్టోబర్ మాసంలో జరిగిన దానిని మరొక్కసారి వివరిస్తాను. కేవలం ఒక పత్రికలో వచ్చిన అంశాన్ని అలిగేషన్ చేయడమనేది సభా సాంప్రదాయానికి విరుద్ధం. రెండవ అంశం తమిళనాడులోగానీ, ఇప్పటి వరకు యుఐడీఏ ప్రాజెక్టు ద్వారా ఆధార్ బేస్డ్ సెంటర్స్ విషయంలో నిర్ణయం తీసుకోలేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రో-యాక్టీవ్‌నెస్‌తో ముందుకు పోవాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున తీసుకువెళ్లుతుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వెండర్ ఎన్‌లిస్ట్‌మెంటుతో ఏ విధమైన ప్రమేయం లేదు. నెగోషియేషన్‌లో టెండర్ ప్రకారం వచ్చిన ఎల్-1 కంటే తక్కువ తీసుకురావడం అన్యాయమా? ఒక్కసారి గౌరవ సభ్యులను ఆలోచించమని కోరుతున్నాను. ఆ రోజు జరిగిన, ఈ రోజు జరిగినా ప్రక్రియలో ఏదైనా తప్పులుంటే, తప్పకుండా పరిశీలన చేస్తామని చెప్పాము. కానీ, ఇప్పుడున్న వాస్తవిక విషయాలను సభా దృష్టికి తీసుకురావడం మా ధర్మం. ఇప్పటికైనా, దయచేసి, వైల్డ్ అలిగేషన్స్ చేయకండి. వైల్డ్ అలిగేషన్స్ ద్వారా, ఆధార్ బేస్డ్ స్మార్ట్ కార్డ్స్ తీసుకువద్దామనే ఒక ప్రధానమైన ఆబ్జెక్టు ప్రక్క దారి పట్టే అవకాశముంది. పని చేసే అధికారులు కూడా

వెనుకకు పోయే ఆస్కారం ఉంటుంది. ఈ రోజు ప్రో-యాక్టీవ్‌నెస్‌తో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలి. తప్పు జరిగితే తప్పకుండా సవరణ చేస్తాము. ఎవరినీ కూడా డీ-మోరలైజ్ చేయకుండా, వైల్డ్ అలిగేషన్ చేయకుండా, ఏదైనా వారి దగ్గర డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఉంటే అలిగేషన్ చేయమనండి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉన్నారు, తప్పకుండా దాని పైన చర్య తీసుకోవడానికి ఆస్కారం ఉంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: We will move on to next question. Yes, question No.14(3818), Minister for Revenue.

## హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలోని అసైన్డ్ భూములు

ప్రశ్న నెం.14(3818)

శ్రీ ఇ.లక్ష్మీ నారాయణ (నిజామాబాద్ అర్బన్) - గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) లబ్ధిదారులు, ఉద్దేశించిన కార్యం కోసం భూములను వినియోగించనందున హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలోని అసైన్డ్ భూములను ప్రభుత్వం తిరిగి తీసుకున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, రెండు జిల్లాల్లో తిరిగి తీసుకున్న భూవి విస్తీర్ణమెంత;

ఇ) అర్హులైన దళితులకు సదరు భూమిని తిరిగి కేటాయించడమయిందా;

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

**రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ ఎస్.రఘువీరారెడ్డి ):**

అ) అవునండీ.

ఆ) 2,320 ఎకరాల విస్తీర్ణం మేరకు భూమిని తిరిగి తీసుకోవడమయింది.

ఇ)-ఈ) మొదటిసారి ఉల్లంఘనకు పాల్పడినందున, దళితులకు భూమిని తిరిగి కేటాయించడమయింది.

MR.DEPUTY SPEAKER: As the signatory is not there, we will move on to the next question. Yes, Question No.15 (3572), Minister for Civil Supplies.

(INTERRUPTIONS FROM SRI D.NARENDRA KUMAR, MEMBER, TDP)

MR.DEPUTY SPEAKER: It is beyond 10.30 a.m. I cannot entertain any more questions.

(INTERRUPTIONS CONTINUED)

SRI D.NARENDRA KUMAR: One submission Sir. మిమ్మల్ని కోరేదేమంటే, ఈ ప్రశ్న తదుపరి ప్రశ్న, రెండు ప్రశ్నలు కూడా రంగు మారిన ధాన్యానికి సంబంధించి ప్రశ్నలు కాబట్టి, ఈ రెండు ప్రశ్నలను క్లబ్ చేసి తీసుకొని, కొంత సమయాన్ని కేటాయించి డిస్కస్ చేయాలని మిమ్మల్ని కోరుతున్నాము.

MR.DEPUTY SPEAKER: I think the Government has already agreed. This is question hour. If you come in a different form, I will allow.

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః అది వేరు సార్. ఇప్పుడు రెండు ప్రశ్నలు ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి గిట్టుబాటు ధరల గురించి ఒకటి, అదే విధంగా, రంగు మారిన ధాన్యానికి సంబంధించిన ప్రశ్న మరొకటి ఉంది. ఈ రెండు ప్రశ్నలు కూడా ధరలకు సంబంధించినవి, ఒకే మంత్రి గారికి సంబంధించిన ప్రశ్నలు కాబట్టి, రెండు ప్రశ్నలను కలిపి తీసుకొని మాకు చర్చించే అవకాశాన్ని కల్పించమని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఉ.10.40

MR.DEPUTY SPEAKER: It is 10.42 a.m. now. I cannot give any more supplementaries on that. If you can come in a different form on this subject, I will allow. I will discuss with the Minister and if he agrees, we will definitely have a short discussion on that. I am willing to accommodate that.

(INTERRUPTIONS CONTINUED)

It will be a single supplementary only. It is 10.42 a.m. now. You know the procedures in the House. I have to run the House as per the procedure.

(INTERRUPTIONS CONTINUED)

By 11.00 a.m. we will have to finish the question hour. Let us first finish the other questions. Then we may club. Let us first finish the other questions. Then we can club the two questions. Yes, question No.16(3700), Minister for Higher Education.

## రాష్ట్రంలో కొత్త పాలిటెక్నిక్ కళాశాలలు

ప్రశ్న నెం. 16 (3700)

Sri J.Ranga Reddy - Will the Minister for Higher Education, Technical Education be pleased to state:

a) whether it is a fact that 46 new Polytechnic Colleges have been started in the State;
b) if so, the details thereof;
c) whether those colleges have been sanctioned and filled up the posts of Principal, Heads of Departments and Lecturers;
d) if so, the details thereof; and
e) whether these colleges are fulfilling the prescribed norms?

**MINISTER FOR HIGHER EDUCATION (SRI DAMODAR RAJANARSIMHA):**

a) Totally Fifty new Government Polytechnics have been sanctioned in the State.
b) Thirty three Government Polytechnics were sanctioned in the year 2008-09, Sixteen Government Polytechnics in 2009-10 & One Government Polytechnic in 2010-11 were sanctioned.
c)&d) 49 posts of Principals and 104 posts of Heads of Sections have been sanctioned in 49 Government Polytechnics. Out of which 23 posts of Principals and 12 posts

of Heads of Sections have been filled. Lecturers are being engaged on contract basis.

e) Government is making all its efforts to provide the required funds and infrastructure to these Polytechnics.

ఉ.10.50

శ్రీ జె. రంగారెడ్డిః రాష్ట్రంలో పాలిటెక్నిక్ కళాశాలలు మొత్తం 112 ఉన్నాయి. పాత కళాశాలలు 63 ఉంటే, 2009-10వ సంవత్సరంలో కొత్తగా 49 కళాశాలలు మంజూరు చేయడం జరిగింది. మొత్తం విద్యార్థులు 24,000 మంది చదువుకుంటున్నారు. లెక్చరర్ల పోస్టులు పాత కళాశాలల్లో 622 ఖాళీగా ఉన్నాయి. ఇటీవల 500 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లను నియమిస్తామని చెప్పారు. ఇంతవరకూ నియమించలేదు. డెప్యుటేషన్ మీద ఎంత మందిని వేసారు? వారు సరిగ్గా పని చేయని పరిస్థితి ఉంది. లెక్చరర్ల పోస్టులు ఖాళీగా ఉండడంవల్ల విద్యార్థులు చదువుకోలేక దూర ప్రాంతాలకు వెళుతున్నారు. ఉదాహరణకి, ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు నిర్మల్, బెల్లంపల్లి, నిజామాబాద్ వెళ్లి చదువుకుంటున్నారు. కోరుట్ల వారు సిరిసిల్లా, నిజామాబాద్ వెళుతున్నారు. వారికి టిఏ., డిఏ., రూ.200 ప్రభుత్వం భరించాలి. అయితే దానిని విద్యార్థులు పెట్టుకుంటున్నారు. డబ్బులు లేక చాలా మంది విద్యార్థులు మధ్యలో డ్రాపౌట్ అవుతున్నారు. సొంత భవనాలు లేనందువల్ల, ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో ఈ కళాశాలలను నిర్వహించడం వల్ల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు, ఈ కళాశాల విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఉన్న చోట్ల భవన వసతి లేకుండా రెండవ షిఫ్ట్ సిస్టమ్‌లో కళాశాలను నడిపిస్తున్నారు.

ఏఐసిటిఇ నిబంధనల మేరకు ప్రతి 15 మంది విద్యార్థులకు 1 లెక్చరర్ ఉండాలి. 20 మంది విద్యార్థులకు 1 లెక్చరర్‌ని పెట్టాలన్నారు. అది కూడా పెట్టడం లేదు. ల్యాబ్‌లు లేవు, పరికరాలు లేవు. 30 సంవత్సరాల నుండి ఉన్న ల్యాబ్‌లకు కొన్ని చోట్ల పరికరాలు ఉన్నాయి. కానీ అవన్నీ తుప్పు పట్టి ఉన్నాయి, మరమ్మత్తులు చేయాలి. మధ్యాహ్నం లెక్చరర్లు రాకుంటే తరగతులు సరిగ్గా నడవడం లేదు. హాస్టల్ వసతి లేకుండా ఉంది. ముఖ్యంగా అమ్మాయిలకు హాస్టల్ సదుపాయాలు లేవు. 1,800 మంది విద్యార్థులకు 200 మందికి మాత్రమే హాస్టల్ సౌకర్యం ఉంది. మిగతా వారికి లేదు. రూ.1,200 నుండి రూ.1,000 వరకూ విద్యార్థుల నుండి ఫీజును వసూలు చేస్తున్నారు. పేద విద్యార్థులకు చాలా ఉపయోగపడే పాలిటెక్నిక్ కళాశాలల్లో సరిపోయే లెక్చరర్లు లేక సొంత భవనాలు లేక, హాస్టల్ సదుపాయం లేక చాలా మంది విద్యార్థులు చదవలేక మధ్యలోనే మానివేయడం వల్ల డ్రాపౌట్స్ ఎక్కువగా ఉన్నాయి. కొత్తగా కళాశాలలు ఇచ్చారు. కళాశాలలకు అవసరమైన సిబ్బందిని, లెక్చరర్లని నియమించకుంటే, సొంత భవనాలు ఏర్పాటు చేయకుంటే, హాస్టల్ సౌకర్యాలు కల్పించకుంటే, ల్యాబ్ మొదలైన సౌకర్యాలు కల్పించకుంటే ఆ కళాశాలలు ఏ విధంగా నడుస్తాయి? ఈ విషయాలు వారి దృష్టిలో ఉన్నాయా అని అడుగుతున్నాను. లెక్చరర్ల పోస్టులు ఎప్పటివరకూ భర్తీ చేస్తారు. సొంత భవనాలు ఎప్పటివరకూ మంజూరు చేసి నిర్మిస్తారు, హాస్టల్ సౌకర్యం ఎప్పటివరకూ కల్పిస్తారు? టిఏ., డిఏ., రూ.200 ఇతర రాష్ట్రాలవారు ఇస్తున్నారు. ఇక్కడి విద్యార్థులకు కూడా ఆ విధంగా కల్పించడానికి ఏ విధమైన చర్యలు గైకొంటారో తెలపవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. మంత్రి గారు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చెప్పారు. అన్ని రకాలుగా అంటే, మాకు ఏమని అర్థమవుతుందంటే, అన్ని రకాలుగా ఇవ్వకుండా, చేయకుండా ఉండాలనే పద్ధతి తప్ప మరొకటి కాదు. ఇది చాలా అన్యాయం. ఈ సమస్యలన్నింటిని ఎప్పటిలోగా పరిష్కారం చేస్తారో చెప్పమనండి.

శ్రీ దామోదర్ రాజనర్సింహ : అధ్యక్షా, గత మూడు సంవత్సరాలలో 50 పాలిటెక్నిక్ కళాశాలలను కొత్తగా మొదలు పెట్టడం జరిగింది. దీనికి సంబంధించి 49 ప్రిన్సిపాల్ పోస్టులు శాంక్షన్ అయ్యాయి. ప్రతి పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్ హెడ్, ఇంజనీరింగ్ లెక్చరర్లు, కామన్ హెడ్, కామన్ లెక్చరర్లు, ప్రిన్సిపాల్ పోస్టులు మంజూరు చేయడం, తరువాత కొన్ని భర్తీ చేయడం జరిగింది. కొన్ని కాలేదు. వాస్తవంగా, 50 పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించి 784 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. కాంట్రాక్ట్ లెక్చరర్లను నియమించడం జరిగింది. ఈ పోస్టులు భవిష్యత్తులో భర్తీ చేయాలంటే ముందుగా పోస్టులను మంజూరు చేయాలి. త్వరలోనే భర్తీ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఏఐసిటిఇ నిష్పత్తి ప్రకారంగా లెక్చరర్, విద్యార్థుల నిష్పత్తి చూసినట్లయితే 1:15 అని సభ్యులు చెప్పారు. అది ఇంజనీరింగ్ కళాశాలలకు వర్తిస్తుంది. పాలిటెక్నిక్‌లకు కాదు. పాలిటెక్నిక్ లెక్చరర్, విద్యార్థుల నిష్పత్తి 1:20 ప్రకారంగా ఉంటుంది. దానితోబాటు 23 పాలిటెక్నిక్ కళాశాలల్లో 1 చోట మాత్రం ఎయిడెడ్ పాలిటెక్నిక్‌లో రెండో షిఫ్ట్ పద్ధతిలో నడుస్తోంది. మొత్తం 58 హాస్టల్స్ ఉన్నాయి. కొత్తగా కేంద్ర ప్రభుత్వం 36 పాలిటెక్నిక్ హాస్టల్స్‌కి సంబంధించి రూ.1 కోటి చొప్పున రూ.36 కోట్లు మంజూరు చేయడం జరిగింది. దానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తి అయింది. పని త్వరలో మొదలవుతుంది. రాష్ట్రంలో మంజూరు అయిన 50 పాలిటెక్నిక్‌లలో 21 పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించి రూ.2 కోట్ల ప్రతిపాదనలు నాబార్డ్‌కి పంపించడం జరిగింది. దాదాపు రెండు నెలల్లో టెండర్లు పిలుస్తాము. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, రాజీవ్ పల్లెబాట, పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ అథారిటి క్రింద 30 పాలిటెక్నిక్ కళాశాలల నిర్మాణ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. మిగతా 20 వచ్చే ఏప్రిల్ నెల తరువాత టేకప్ చేయడం జరుగుతుంది. టిఏ., డిఏల గురించి చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వాలు చెల్లించలేదు. ఇండస్ట్రియల్ ట్రాన్స్‌పోర్టేషన్‌కి సంబంధించి సంబంధిత ప్రిన్సిపాల్స్ ద్వారా భోజన ట్రాన్స్‌పోర్టేషన్ కాస్ట్ సదరు ప్రిన్సిపల్ ద్వారా భరించడం జరుగుతుంది. ఇంజనీరింగ్ లెక్చరర్లు, కామన్ లెక్చరర్లు మొదలైన 784 పోస్టులు త్వరలో భర్తీ చేస్తామని సభకు హామీ ఇస్తున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి: అధ్యక్షా, ల్యాబ్స్ లేవు. ఒకవేళ ఉన్నా పరికరాలు లేవు. ఉన్నని కూడా తుప్పు పట్టి ఉన్నాయి. హాస్టల్ సౌకర్యం లేదు. అమ్మాయిలు హాస్టల్ సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారు. వారంతా పేద విద్యార్థులు. 24,000 మందికి సంబంధించిన సమస్య. మంజూరు చేసారు, కాని లాభం ఏమిటి? హాస్టల్స్ లేవు, ల్యాబ్స్ లేవు, ఎప్పటివరకూ వీటిని సమకూరుస్తారు.

శ్రీ దామోదర్ రాజనర్సింహ : ఇదివరకే రూ.7 కోట్లు ల్యాబ్స్‌కి సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసింది. ఇంకా మంజూరు చేయవలసిన అవసరం ఉంది. నేను కూడా ఈ విషయంలో సభ్యులతో ఏకీభవిస్తున్నాను. బాలికల వసతి గృహం గురించి ఇంతకుముందు ప్రస్తావించాను. 36 వసతి గృహాలకి సంబంధించి రూ.36 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. టెండర్ ప్రక్రియ పూర్తి అయింది. ఒక సంవత్సరంలో పనులు పూర్తి చేస్తాము.

ప్రశ్న నెం. 17(3755)

MR.DEPUTY SPEAKER: Question No.17(3755) has been postponed at the request of the Member. We will move on to the next question. Question No.19(3706), Minister for Medical Education & Health.

## క్షయ నివారణ కార్యక్రమం

ప్రశ్న నెంః19(3706)

సర్వశ్రీ పీడిక రాజన్నదొర (సాలూరు), పి.రామాంజనేయులు(భీమవరం) – గౌ. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) రాష్ట్రంలో ఇటీవల కాలంలో క్షయ రోగుల సంఖ్య పెరిగిన విషయం వాస్తవమేనా;

ఆ) గత రెండు సంవత్సరాలలో నమోదయిన క్షయ రోగుల సంఖ్య ఎంత;

ఇ) జాతీయ క్షయ నియంత్రణ కార్యక్రమం అమలులో ఉదాసీన వైఖరి, క్షయ నియంత్రణ విభాగం సమన్వయ లోపమే క్షయ వ్యాధి పెరుగుదలకు ప్రధాన కారణాలని ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఈ) అయితే, క్షయ వ్యాధి నియంత్రణకు ప్రభుత్వం చేపట్టిన నివారణ చర్యలు ఏమిటి?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి):**

అ) లేదండి.

ఆ) గత రెండు సంవత్సరాలలో సవరించిన జాతీయ క్షయ నియంత్రణ పథకం క్రింద చికిత్స కొరకు నమోదయిన రోగుల సంఖ్య 2,28,475

ఇ) లేదండి

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ పీడిక రాజన్నదొర ః అధ్యక్షా, మంత్రి గారు మొదటి ప్రశ్నకు సమాధానం లేదని అన్నారు. రెండవ ప్రశ్నకు 2,84,478 మంది క్షయ రోగులు ఉన్నారని అంగీకరించారు. రాష్ట్రంలో చూసినట్లయితే ఒక సంవత్సరంలోనే 1 లక్షకు పైగా క్షయవ్యాధి బారిన పడిన వారున్నారు. అందులో ముఖ్యంగా 10,000 మంది చిన్నారులు ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లేవారున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి లెక్కల ప్రకారంగా ప్రపంచంలో ఉన్న ప్రతీ నలుగురు క్షయ రోగులలో ఒకరు భారతదేశంలో ఉన్నారని అంచనా ఉంది. నా సాలూరు నియోజకవర్గంలో 4 మండలాల్లో 3 మండలాల్లో లెక్కలు చూసినట్లయితే 2008వ సంవత్సరంలో 514 మంది, 2009వ సంవత్సరంలో 513 మంది, 2010వ సంవత్సరంలో 522 మంది ఈ క్షయవ్యాధి బారిన పడినవారున్నారు. దీని ప్రకారంగా క్షయ రోగులు పెరుగుతున్నారా, తగ్గుతున్నారా, పరిశీలించమనండి.

అధ్యక్షా, టి.బి.,యూనిట్స్ ఉన్నాయి కానీ ల్యాబ్‌లు సరిగ్గా పని చేయడం లేదు. టెక్నీషియన్స్‌కి ఎవరితోనూ సమన్వయం లేదు. సకాలంలో తనిఖీలు లేవు. సకాలంలో మందులు రోగులకు అందడం లేదు. దీనివల్ల రోగులకు సత్ఫలితాలు రావడం లేదు. చిన్న పిల్లలు, పేదలు ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఈ వ్యాధి సోకిన విద్యార్థి ఒక్కరు పాఠశాలకు వెళితే వారి వల్ల దాదాపు 15 మందికి ఈ వ్యాధి సోకుతోంది.

దీనిని నిర్మూలించడానికి నిర్లక్ష్యం చేస్తున్నామనిపిస్తుంది. టిబి వ్యాధి నివారణకి భారతదేశంలోనే అతి పెద్దదైన అనంతగిరి కొండలలో వికారాబాద్‌లో ఉన్న టిబి శానిటోరియం దీనస్థితిలో ఉంది. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఈ వ్యాధి నివారణకి సబంధించి సరైన చర్యలు తీసుకోవడం లేదు. పిల్లలకు సంబంధించి క్షయ వ్యాధి బారిన పడిన వారికి పౌష్టికాహారం ఉంది. పిల్లలలో, పెద్దలలో ఎక్కువ మంది రక్తహీనతకు గురవుతున్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో, మున్సిపాలిటీ మురికివాడలలో పేద వారు ఈ క్షయ వ్యాధి బారిన పడుతున్నారు. పై మూడు అంశాలను దృష్టిలో పెట్టుకొని క్షయ వ్యాధి నివారణకి ప్రభుత్వం తీసుకొంటున్న సత్వర చర్యలు ఏమిటి? వికారాబాద్ శానిటోరియం పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? టిబి సెంటర్లలో ఉన్న ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న వారు అభద్రతాభావంతో ఉన్నారు. వారు సకాలంలో పని చేయడం లేదు. ఆ ఉద్యోగులకు భద్రతను ఏ విధంగా కల్పిస్తారు?

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డిః అధ్యక్షా, ఈ వ్యాధిగ్రస్తులు పెరిగారని సభ్యులు అంటున్నారు. 2009వ సంవత్సరంలో 1,14,061 మంది ఈ వ్యాధిగ్రస్తులు ఉండగా, 2010వ సంవత్సరంలో 1,14,414 మంది అంటే ఇది మొత్తం రెండు సంవత్సరాలూ కలిపి చెప్పడం జరిగింది. వ్యాధిగ్రస్తులు పెరగలేదు. రివైజ్డ్ నేషనల్ టిబి కంట్రోల్ ప్రోగ్రామ్ క్రింద మందులు ఇస్తున్నారు. వికారాబాద్ శానిటోరియం గురించి అడిగారు. పూర్వ కాలంలో శానిటోరియంలో ఈ వ్యాధిగ్రస్తులను ఆ చల్లని ప్రదేశంలో పెట్టాలని ఉండేది. ఇప్పుడు పౌష్టికాహారంతోబాటు మంచి మందులతో ఈ వ్యాధి నయమవుతుంది. ఇప్పుడు మందులు కూడా రోగి ఇంటికి వెళ్లి ఇస్తున్నారు. ప్రభుత్వం చాలా చేస్తోంది. అక్కడక్కడ కొంత మంది మందులు వాడడం మధ్యలోనే ఆపివేయడం వల్ల ఈ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని అంటున్నారు. మామూలుగా టి .బి వ్యాధిగ్రస్తులు పెరగలేదు.

(అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః స్పెసిఫిక్‌గా ఉంటే మంత్రి గారికి ఇవ్వండి, వారు చేస్తారు.

## హైదరాబాదు, మలక్‌పేటలోని, శ్రీ సాయికృప వ్యవసాయ మార్కెట్‌లో సెస్సు వసూలు

ప్రశ్న నెం. 20 (3604)

సర్వశ్రీ డి. సుధీర్ రెడ్డి (ఎల్.బి.నగర్ ) – గౌ. మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ఉల్లిపాయలు, ఎండుమిర్చి మున్నగువాటిని తీసుకువచ్చే వందలాది లారీలు ప్రతి రోజూ హైదరాబాదు లోని మలక్‌పేట, శ్రీ సాయి కృప వ్యవసాయ మార్కెటుకు వస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) కమీషన్ ఏజెంట్ వారి వ్యాపారం కోసం మార్కెట్ కమిటికి ఒక శాతం సెస్‌ను చెల్లించాల్సిన విషయం వాస్తవమేనా;

ఇ) మార్కెటు కమిటీ అధికారులు, కమీషను ఏజెంట్లతో కుమ్మక్కై ప్రతి లారీ తీసుకువచ్చే సగం లోడుపై మాత్రమే సెస్సును విధిస్తూ ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల నష్టాన్ని కలిగిస్తున్న విషయం వాస్తవమేనా;

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

మార్కెటింగ్ శాఖ మంత్రి ( శ్రీ ఎమ్. ముఖేష్ గౌడ్ ):

అ) అవునండి. ప్రతి రోజూ దాదాపు 100 నుండి 150 లారీలు మార్కెటు యార్డుకు వస్తున్నాయి.

ఆ) అవునండి

ఇ) లేదండి

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ డి. సుధీర్ రెడ్డిః అధ్యక్షా, హైదరాబాదులో సాయిక్రుప మార్కెట్‌లో ఎండుమిర్చి, ఉల్లిపాయల లారీలు దాదాపుగా కొన్ని వందల సంఖ్యలో ఆ మార్కెట్‌కి వస్తున్నాయి. మార్కెట్‌లో 1 శాతం సెస్‌ని విధిస్తున్నారు. అది సక్రమంగా వారు చెల్లిస్తున్నారా అనేది మంత్రి గారు చెప్పాలి. మార్కెట్ కమిటి అధికారులు ఏజెంట్లతో కుమ్ముక్కయి వచ్చిన లారీల్లో సగం లారీలనే చూపించి సెస్‌ని ఎగనామం పెడుతున్నారు. అది మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వస్తే దానికి తీసుకొన్న చర్యలేమిటి?

మార్కెట్ కమిటీలో దాదాపు సెస్ విధానం ఐదారు అంచెలుగా ఉంటుంది. ఆ విధానాన్ని తెలపవలసిందిగా కోరుతున్నాను. మార్కెట్ కమిటీలో రెండు ఎకరాల స్థలం ఉంది. ఒక పురాతన భవనం ఉంది. అది సగం కూలిపోయే పరిస్థితిలో ఉంది. కాబట్టి ఆ స్థలాన్ని పార్కింగ్ స్థలంగా చేసి వచ్చే లారీల కోసం కేటాయిస్తే బాగుంటుందని మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

ఉ. 11.00

శ్రీ ఎం.ముఖేశ్ గౌడ్: అధ్యక్షా, రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి మరియు ఇతర రాష్ట్రాల నుంచి మలక్‌పేట సాయి కృప వ్యవసాయ మార్కెట్‌లోకి ఉల్లిగడ్డలు, ఎండు మిర్చి, చింతపండు మరియు ఎల్లిగడ్డ వంటి సరుకులు రావడం జరుగుతుంది. ఎంట్రీ గేట్ వద్దనే ఏ సరుకు ఎంత మొత్తం ఏ వ్యాపారస్థునికి వచ్చిందనే వివరాలను రిజిష్టర్‌లో ఎంట్రీ చేయడం జరుగుతుంది. తరువాత మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్స్, కమీషన్ ఏజెంట్స్ షాపు వద్ద సరుకును బహిరంగ వేలం వేయడం జరిగిన తరువాత సరుకు క్వాంటిటీ మరియు సరుకు రేటును కూడా రిజిష్టర్‌లో నమోదు చేస్తారు. ఈ విధంగా నమోదు చేసిన సరుకు వివరాలు మరుసటి రోజున సంబంధించిన కమీషన్ ఏజెంట్ లేదా ట్రేడర్ నుండి పట్టి వివరాలు వచ్చిన తరువాత కార్యాలయ సిబ్బంది ఎంట్రీ గేట్ వద్ద నమోదైన వివరాలు, వేలం జరిగిన తరువాత నమోదైన వివరాలతో క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన తరువాత ఏమైనా తేడాలొచ్చినట్లైతే సంబంధిత వ్యాపారస్థులకు నోటీసులను జారీ చేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియ పూర్తి అయిన తరువాత కమీషన్ ఏజెంట్ వారీగా వారు జరిపిన క్రియ ప్రక్రియలపై పదిహేను రోజులకొకసారి డిమాండ్ లిస్ట్ తయారు చేసి వారి వద్ద నుంచి మార్కెట్ ఫీజు లేదా సెస్సును వసూలు చేయడం జరుగుతుంది. కాబట్టి మార్కెట్‌కు వచ్చిన సరుకుపై సగం మాత్రమే ఫీజు వసూలు చేస్తున్నారనే ఆరోపణ వాస్తవం కాదని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. అలాగే సభ్యులు ప్రస్తావించిన పార్కింగ్ స్థలం విషయాన్ని ప్రభుత్వం సత్వరమే పరిశీలన చేస్తుందని కూడా మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: At the request of the Members, we have clubbed Question Nos. 3572 (15) and 3582 (18). Minister for Civil Supplies will answer the Questions.

## పంటలకు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం

ప్రశ్న నెం.15(3572 )

సర్వ శ్రీ తుమ్మల నాగేశ్వర రావు (ఖమ్మం), దేవినేని ఉమా మహేశ్వర రావు, చిన్నం రామ కోటయ్య(నూజివీడు), శ్రీమతి టి. వనిత (గోపాలపురం), శ్రీ ఎస్. వెంకట వీరరం (సత్తుపల్లి) – గౌరవనీయులైన పౌర సరఫరాలు, ఆహార, వినియోగదారు వ్యవహారాలు, లీగల్ మెట్రాలజి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని పంటల కోసం మార్కెటు ప్రమేయ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, 2005 నుండి మార్కెటు ప్రమేయ పథకం క్రింద పంటలవారీ వివరాలు, ఖర్చు చేసిన మొత్తమెంత?

**పౌర సరఫరాలు, ఆహార, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ డి. శ్రీధర్ బాబు):**

అ) అవునండి. కృష్ణాపురం ఉల్లిపాయల కోసం ఇది ఒక తాత్కాలిక పథకం మాత్రమే. రైతులు తమ ఉత్పత్తులను అయినకాడికి అమ్ముకోకుండా వారిని కాపాడే చర్యగా కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కార్యకలాపాల క్రింద ఎంఎస్‌పి చొప్పున రైతుల నుండి వరి, ముతక ధాన్యాలు, పప్పు ధాన్యాలను కూడా ప్రభుత్వ ఏజెన్సీలు అంటే ఎఫ్‌సిఐ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడు, ఐకెపి గ్రూపులు, ఏ.పి. మార్కు ఫెడ్ కొనుగోలు చేస్తున్నాయి.

ఆ) కృష్ణాపురం ఉల్లిపాయల కోసం మార్కెటు ప్రమేయ పథకం క్రింద, వరి, ముతక ధాన్యాలు, పప్పుధాన్యాల కోసం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కార్యకలాపాల క్రింద పంటవారీ వివరాలు, ఖర్చు చేసిన మొత్తాన్ని దిగువ సూచించడమయింది.

మార్కెటు ప్రమేయ పథకం క్రింద కృష్ణాపురం ఉల్లిపాయలు :

| సంవత్సరం | పరిమాణం (మెట్రిక్ టన్నులలో) | విలువ (రూ. లక్షలలో) |
|---|---|---|
| 2004-2005 | 27,677 | 7334.42 |
| 2005-2006 | 9,581 | 2203.88 |

కనీస మద్దతు ధర కార్యకలాపాల క్రింద కొనుగోళ్లు : వరి (ఎం.ఎస్.పి. చొప్పున)

| సంవత్సరం | పరిమాణం (మెట్రిక్ టన్నులలో) | విలువ (రూ.లక్షలలో) |
|---|---|---|
| 2005-06 | 2,92,862 | 17,469.44 |
| 2006-07 | 8,04,090 | 51,079.20 |
| 2007-08 | 5,93,728 | 44,372.30 |
| 2008-09 | 10,53,080 | 96,226.25 |
| 2009-10 | 4,87,898 | 47,715.81 |
| 2010-11 (14.2.2011 తేదీ వరకు) | 2,23,708 | 22,873.97 |

సడలించిన ప్రత్యేకతల క్రింద రైతుల నుండి ఈ క్రింది పరిమాణాలలో వరిని కూడా కొనుగోలు చేయడమయింది :

| సంవత్సరం | పరిమాణం (టన్నులలో) | విలువ (రూ.లక్షలలో) |
|---|---|---|
| 2006-2007 | 9,827 | 516.73 |
| 2008-2009 | 837 | 65.00 |
| 2010-2011 (14.2.2011 తేదీ వరకు) | 28,346 | 2,594.39 |

మొక్కజొన్న :

| సంవత్సరం | పరిమాణం (మెట్రిక్ టన్నులలో) | విలువ (రూ.లక్షలలో) |
|---|---|---|
| 2005-2006 | 5,93,627 | 31,993.21 |
| 2008-2009 | 1,77,613 | 14,919.58 |

ఇతర సంవత్సరాలలో, కనీస మద్దతు ధరల కంటే ధరలు అధికంగా ఉన్నందున కొనుగోళ్లు ఏమీ లేవు.

2010-11 (14.2.2011 వరకు)లో కనీస మద్దతు ధర కార్యకలాపాల క్రింద ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ రూ.31.92 లక్షల విలువ గల 91 టన్నుల పరిమాణంలో కందిపప్పును కొనుగోలు చేసింది.

ఆహారేతర పంటలు అంటే, పత్తి వంటి వాటి విషయంలో భారత పత్తి మార్కెంటింగ్ సంస్థ కనీస మద్దతు ధర కార్యకలాపాల క్రింద 2005-06లో ఈ క్రింది పరిమాణాలను కొనుగోలు చేసింది.

| సంవత్సరం | పరిమాణం (క్వింటాళ్లలో) |
|---|---|
| 2005-06 | 18,21,743 |
| 2006-07 | 28,09,275 |
| 2007-08 | 11,63,914 |
| 2008-09 | 1,71,93,625 |
| 2009-10 | 23,55,154 |

## వ్యవసాయోత్పత్తుల కొనుగోలు

ప్రశ్న నెం.18(3582)

సర్వశ్రీ అంబటి బ్రాహ్మణయ్య (అవనిగడ్డ), డి. నరేంద్ర కుమార్, దేవినేని ఉమా మహేశ్వర రావు, డి. వెంకట బాల వర్ధన రావు (గన్నవరం), వి.వి. శివరామరాజు (ఉండి) – గౌరవనీయులైన పౌరసరఫరాలు, ఆహార మరియు వినియోగదారు వ్యవహారాలు, లీగల్ మెట్రాలజి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో 2010, డిసెంబరులో కురిసిన భారీ వర్షాల వల్ల పంట నీట మునిగి వ్యవసాయ ఉత్పత్తులు రంగు మారిన కారణంగా దిగుబడి పరిమాణం బాగా పడిపోయిన విషయం ప్రభుత్వం గమనించిందా, అయితే, పంటవారీగా వివరాలు ఏమిటి;

ఆ) వ్యవసాయ ఉత్పత్తులను అయిన కాడికి అముకున్న విషయం కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఇ) అయితే, వాటిని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**పౌరసరఫరాలు, ఆహార మరియు వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ డి. శ్రీధర్ బాబు):**

అ) 2010, డిశెంబరులో కురిసిన భారీ వర్షాల వల్ల దిగుబడి నష్టం 11,09,376 మెట్రిక్ టన్నులుగా అంచనా వేయడం జరిగింది. పంట వారీగా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

2010, డిశెంబరులో కురిసిన భారీ వర్షాలు/వరదల వల్ల పంట నష్టపోయినందున అంచనా వేసిన దిగుబడి నష్టాలు

| వరుస సంఖ్య | పంట | అంచనా వేసిన దిగుబడి నష్టం (టన్నులలో) |
|---|---|---|
| 1. | వరి | 9,78,768.45 |
| 2. | మొక్కజొన్న | 9,894.30 |
| 3. | సజ్జ | 39.98 |
| 4. | కందులు | 24,986.80 |
| 5. | శనగలు | 17,407.46 |
| 6. | పెసర్లు | 998.02 |

| | | |
|---|---|---|
| 7. | మినుములు | 5,000.46 |
| 8. | అలసందలు/ఉలవలు | 16.19 |
| 9. | రాజ్మా | 2,249.82 |
| 10. | వేరుశనగ | 2,337.10 |
| 11. | జొన్న | 14.41 |
| 12. | రాగి | 517.61 |
| 13. | పత్తి | 1,02,652.25 |
| 14. | పొగాకు | 964.35 |
| 15. | చెరకు | 44,516.04 |
| 16. | నువ్వులు | 7.77 |
| 17. | పొద్దు తిరుగుడు | 5.18 |
| 18. | ఇసుక మేట వేయడం/నేల కోత | 0.00 |
| | మొత్తం | 11,90,376.19. |

ఆ) లేదండి.

ఇ) రాష్ట్రం ప్రకటించిన ధరపై ధాన్యం కొనుగోలు కోసం ధాన్యం కేంద్రాలను ప్రారంభించాల్సిందిగా ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసింది. మార్కెట్‌లో పోటీ ఉండేలా చూడటానికి రాష్ట్ర ఏజెన్సీల ద్వారా 30,000 కంటే ఎక్కువ మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగింది.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, ప్రశ్న నెంబర్ 3572 (15) లోని 'అ' ప్రశ్న అయిన, రాష్ట్రంలోని పంటల కోసం మార్కెట్ ఇంట్రవెన్షన్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న విషయం వాస్తవమేనా అని గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు జవాబు, కొన్ని సందర్భాల్లో నేరుగా మార్కెట్ ఇంట్రవెన్షన్ అవసరాలను గుర్తించి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అవసరమైతే అప్పుడు మార్కెట్ ఇంట్రవెన్షన్ కార్యక్రమాన్ని చేస్తుందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ మధ్యే కృష్ణాపురం ఉల్లిపాయల కోసం మార్కెట్ ఇంట్రవెన్షన్ కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగింది.

రైతులు తమ ఉత్పత్తులను అయినకాడికి అమ్ముకోకుండా వారిని కాపాడే చర్యగా కనీస మద్ధతు ధర కార్యక్రమాలను (ఎంఎస్‌పి) చొప్పున రైతుల వద్ద నుండి వరి, ముతక ధాన్యాలను, పప్పు ధాన్యాలను కూడా ప్రభుత్వ ఏజెన్సీలు అంటే ఎఫ్.సి.ఐ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, ఐ.కె.పి. గ్రూపులు, ఏ.పి. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నాయి.

మిగతా అంశాలకొస్తే, మొన్న కృష్ణాపురం ఉల్లిపాయల మార్కెట్ ప్రమేయ పథకాన్ని ప్రత్యేకంగా గుర్తించి, మొన్న దేశ వ్యాప్తంగా ఉల్లిపాయల ధర పెరుగుదల వల్ల జరిగిన ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని, ఆనాడు ఈ ఉల్లిపాయల కనీస మద్ధతు ధర విషయంలో కూడా నిర్ణయం చేసి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన చేయడం జరిగింది.

ఈ రోజు మార్కెట్ ఇంట్రవెన్షన్ కార్యక్రమాలు ఎప్పుడు, ఏ విధంగా జరిగినాయో, 2005 నుండి మార్కెట్ ప్రమేయం పథకం క్రింద పంటల వారీ వివరాలు, ఖర్చు ఎంత మొత్తంలో జరిగిందనే వివరాలను సభ ముందు ఉంచడం జరిగింది. గణాంకాల వివరాలను కూడా మీ ద్వారా సభ దృష్టికి తీసుకురావడం జరిగింది.

అదే విధంగా రెండవ ప్రశ్నకు సంబంధించి అంటే క్లబ్ చేసినటువంటి ప్రశ్న నెంబర్. 3582 (18) కు సంబంధించిన 'అ' ప్రశ్నకు సంబంధించి, రాష్ట్రంలో 2010, డిశెంబరులో కురిసిన భారీ వర్షాల వల్ల పంట దిగుబడి నష్టం 11,09,376 మెట్రిక్ టన్నులుగా అంచనా వేయడం జరిగింది. పంటల వారీ వివరాలు కూడా వివరంగా సభ ముందుంచడం జరిగింది.

అలాగే 'ఆ' ప్రశ్నకు సంబంధించి, ఫార్మ్ ప్రొడ్యూస్ ప్రొక్యూర్‌మెంట్ చేయలేదని, త్రో వే ప్రైస్‌లోనే రాష్ట్ర రైతాంగం అంతా కూడా అమ్ముకోవడం జరిగిందని సభ్యులు కోరడం జరిగింది. దానికి జవాబు లేదండి.

'ఇ' ప్రశ్నకు జవాబు, రాష్ట్రం ప్రకటించిన ధరపై ధాన్యం కొనుగోలు కోసం ధాన్యం కేంద్రాలను ప్రారంభించాల్సిందిగా ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసింది. మార్కెట్‌లో పోటీ ఉండేలా చూడటానికి రాష్ట్ర ఏజెన్సీల ద్వారా 30,000 కంటే ఎక్కువ మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : బ్రాహ్మణయ్య గారు ........ సప్లిమెంటరీ అడగండి.

శ్రీ అంబటి బ్రాహ్మణయ్య : స్పీకర్ సార్, 2010 వ సంవత్సరం నవంబర్, డిశెంబర్ మాసాల్లో కురిసినటువంటి అధిక వర్షాల వల్ల పంటలకు విపరీతమైనటువంటి నష్టం, గతంలో ఎప్పుడూ కూడా ఆ విధంగా జరగలేదు. గత యాభై సంవత్సరాల కాలంలో ఎప్పుడు కూడా ఇంత పంట నష్టం జరగలేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 41 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అంచనా వేయడం జరిగింది. కానీ, ఇంత పంట నష్టం జరిగినప్పుడు, రైతును ఏ విధంగా ఆదుకోవాలి, రైతుకు ఉన్నటువంటి ఇబ్బందులను తొలగించేదాంట్లో ప్రభుత్వం సరైనటువంటి నిర్ణయాలు తీసుకోలేదని ఈనాడు రైతాంగంలో ఉన్నటువంటి ఆలోచన.

అధ్యక్షా, గత సంవత్సరం ఆరు మాసాల కాలం పాటు వర్షాలు రాష్ట్రంలో కురియడం వల్ల, సకాలంలో వర్షాలు కురియడం వల్ల ఎనిమిది లక్షల హెక్టార్లలో పంటను ఎక్కువగా సాగు చేయడం జరిగింది. కానీ, ఈ అధిక వర్షాల వల్ల ప్రభుత్వ అంచనా ప్రకారం రూ. 1,270.00 కోట్ల రూపాయల పంట నష్టం జరిగిందని అంచనా వేశారు. యాభై శాతం లోపు రంగు మారిన ధాన్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నట్లైతే, పంట నష్టం దరిదాపుగా రూ. 2,200.00 కోట్ల మేరకు ఉండొచ్చనేది, రైతులు మరియు ఇతర అనుభవజ్ఞులు వేసినటువంటి అంచనా. రాష్ట్రంలోని ఒక కృష్ణా జిల్లాలోనే నాలుగున్నర లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. కృష్ణా జిల్లా,

గుంటూరు జిల్లా అదే విధంగా ఉభయ గోదావరి జిల్లాల్లో అదే విధంగా నల్లగొండ, ఖమ్మం వంటి జిల్లాల్లో కూడా పంట నష్టమనేది విపరీతంగా జరిగిందనేది మనకందరికీ తెలిసిందే. కానీ, ప్రభుత్వం వారు వేసినటువంటి పంట నష్టం అంచనా, ఇప్పుడే మంత్రివర్యులు మొదటి ప్రశ్న క్రింద సమాధానంగా చెప్పారు. ఏమిటంటే, కేవలం పంట నష్టం సుమారుగా పది లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే జరిగిందనే విధంగా వివరణ ఇవ్వడం జరిగింది. కానీ, మీరిచ్చినటువంటి లెక్కల ప్రకారమే చూసుకున్నట్లైతే, 25 నుంచి 30 లక్షల టన్నుల పంట నష్టం జరిగింది. కానీ, కొనుగోలు విషయాన్ని కనుక పరిశీలించినట్లైతే, యాభై శాతం వరకు రంగు మారిన ధాన్యానికైతే ఆంక్షలేమి లేకుండా కొనుగోలు చేస్తామని చెప్పారు. యాభై శాతం దాటిన రంగు మారిన ధాన్యం గానీ, మొలకెత్తిన ధాన్యం గానీ, తేమ గానీ, లేకపోతే నూక శాతం గానీ, దానికున్నటువంటి పర్సెంటేజ్ ప్రకారం కోత విధించడం జరుగుతుందని చెప్పడం జరిగింది.

స్పీకర్ సార్, రెండవ ప్రశ్నలో మంత్రి గారు ఇచ్చినటువంటి సమాధానాన్ని పరిశీలిస్తే, ఇవాళ ఇంత అపారమైనటువంటి పంట నష్టం జరిగితే, మీరిచ్చినటువంటి లెక్కల ప్రకారమే పది లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి పంట నష్టం జరిగినప్పుడు,కేవలం మీరు కొనుగోలు చేసింది ఎఫ్.సి.ఐ. కేంద్రాల ద్వారా గానీ లేదా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా గానీ, 30,000 టన్నులు మాత్రమే. అందువల్ల లక్షలాది మెట్రిక్ టన్నుల ధాన్యం రంగు మారి, చెడిపోయి రైతుల దగ్గర ఉంటే, కేవలం 30,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందంటే, ఇది రైతుకు ఏ విధంగా ఉపయోగపడినట్లవుతుందో ప్రభుత్వమే చెప్పాల్సి ఉంది.

దయచేసి నేను తమరికి విన్నవించేది ఏమిటంటే, ఇది అతి ముఖ్యమైనటువంటి ప్రశ్న.

ఉ.11.10

మీరు ఇచ్చిన లెక్కల ప్రకారమే. లక్షలాది టన్నుల ధాన్యం చెడిపోయి, రంగు మారి రైతు దగ్గర ఉంటే, కేవలం 30 లక్షల టన్నులు కొనుగోలు చేయడం జరుగుతుందంటే అది రైతులకు ఏ విధంగా ఉపయోగపడినట్లో చెప్పాలి. ఇది ముఖ్యమైన ప్రశ్న. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడి నేడు చర్చకు వచ్చినందున నాకు మాట్లాడ్డానికి సమయం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. రంగు మారిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యం ఎంత కొనుగోలు చేస్తున్నారు? మీరు మండల కేంద్రాల్లో కొనుగోలు చేయడానికి ఆదేశాలిచ్చామని చెప్పారు. కానీ, కొన్నది 30వేల టన్నులు మాత్రమే. అది కూడా రూ.450 నుండి రూ.500లకు 75 కేజీల బస్తా ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతోంది. జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని కేరళ, కర్నాటక, పంజాబ్ రాష్ట్రాలు రైతులను ఆదుకోడానికి 'బోనస్ పథకాన్ని' అమలు చేశాయి. రైతులు మొత్తుకొంటున్నా మన రాష్ట్రంలో బోనస్ ఇచ్చిన ప్రశ్నే లేదు. గత సంవత్సరం పండిన ధాన్యాన్ని నేను సబ్జెక్ట్‌కి అవుటాఫ్ ది వే వెళుతున్నానని అనుకోవద్దు. నేనూ రైతు కుంటుంబం నుండే వచ్చాను. 75 కేజీల బస్తా ధాన్యాన్ని రూ.500ల నుండి రూ.556 ల మధ్య అమ్ముకొన్నాను. అంటే ఎంత నష్టం జరిగిందో ఇక్కడున్న రైతు సోదరులందరూ ఆలోచించాలని కోరుతున్నాను. రైతులను ఆదుకొనేందుకు హెక్టార్‌కి ఆరు వేల రూపాయల నష్ట పరిహారం ఇస్తామని మీరు ప్రకటించారు. గతంలో ప్రకటించిన మాదిరిగానే రూ.1800లే ఎకరానికి ఇచ్చారు. మీరు ఇచ్చిన లెక్క ప్రకారంగా రూ.2400 ఎకరానికి ఇంత వరకూ ఇవ్వలేదు. పంజాబు, మరి కొన్ని రాష్ట్రాల్లో రైతుని ఆదుకోడానికి చర్యలు తీసుకొంటుంటే ఇక్కడ మనం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే, రాబోయే కాలంలో రైతు వ్యవసాయం చేయలేడు. నేటి

రైతు వ్యవసాయం చేయక వివిధ వృత్తులకు వెళుతున్నాడు . కౌలు రైతు గోడుని ఆలకించే వారు ఎక్కడా కనిపించడం లేదు. ఎకరానికి 20వేల రూపాయలను పెట్టుబడి పెడితే తీవ్రమైన నష్టం జరిగింది. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలలో ఎకరానికి పది బస్తాలు మాత్రమే పంట వస్తోంది. నా నియోజకవర్గంలోని కోడూరు మండలంలో ఎకరానికి వ్యవసాయాధికారులు వేసిన అంచనా ప్రకారం ఎకరానికి ఐదు బస్తాలే పండుతోంది. ఇంత నష్టం ఎప్పుడూ జరుగలేదు. రైతులను అన్ని విధాలా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అంతేకాకుండా ఎకరానికి పంట నష్టం పదివేల రూపాయల చొప్పున ఇవ్వాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా మా నాయకుడు శ్రీ చంద్రబాబునాయుడు గారు నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఇంతవరకు ఈ విషయంలో ఏ మాత్రం స్పందన ప్రభుత్వం నుండి రాలేదు. దయచేసి రైతులను పూర్తిగా ఆదుకోవాలి. రాబోయే కాలంలో రైతులకు ఉపయోగ పడే చర్యలను తీసుకొంటారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డా. చిన్నం రామ కోటయ్య: అధ్యక్షా, పంటల కోసం మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ రాష్ట్రంలో అమల్లో ఉందా? అంటే ఔనండీ, కృష్ణా పురం ఉల్లిపాయల కోసం ఈ తాత్కాలిక పథకం ఉందని మంత్రి గారు సమాధానం చెప్పారు. అంటే, ఈ పథకం క్రింద వేరే వ్యవసాయోత్పత్తులపై దృష్టి పెట్టడం లేదని అనుకోవచ్చు. అంటే, మిగిలిన అన్ని సమయాల్లో రైతులకు ఈ మద్దతు ధర వస్తుందని ప్రభుత్వం నమ్ముతోందన్న మాట. ప్రత్తి, చెరకు, టమోట, వరి, కూరగాయలు, సుబాబులకు కనీస మద్దతు ధర లేనప్పుడు రైతులు చేసిన ఆందోళనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయా? లేదా? తెలియజేయాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ఈ మధ్యనే టమాటాలు రోడ్డుపై పారవేసిన సంఘటనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయా? లేదా? తెలియజేయాలి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం క్రింద ప్రతి బడ్జెట్‌లో వంద కోట్లు కేటాయించి, రైతులకు సక్రమంగా మద్దతు ధరను ఇచ్చింది. 2004 తరువాత మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకానికి రెండు సంవత్సరాలు బడ్జెట్‌ని కేటాయించారు. కానీ కేటాయించిన సొమ్ముని వినియోగించలేదు. 2009-10వ సంవత్సరంలో అసలు నిధులే కేటాయించలేదు. ఇప్పుడు పామ్ ఆయిల్ రైతులకు రూ.75 కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ క్రింద డబ్బు ఇవ్వాలని ప్రభుత్వం లెక్కలు వేసుకొన్నప్పటికీ దాన్ని గురించి ఎక్కడా ప్రస్తావించ లేదు. పామ్ ఆయిల్ రైతులకు రూ.75 కోట్ల డబ్బులు ఇవ్వాల్సిన మాట వాస్తవమా? కాదా? ఎప్పటిలోపు ఇస్తారో తెలియజేయాలని కోరుతున్నాను. మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం అయిన కాడికి అమ్ముకోకుండా ఉండే పరిస్థితుల నుండి రైతుని బయట పడేసి స్థితికి తెస్తున్నట్లు మంత్రి గారు చెప్పారు. అనకాపల్లి మార్కెట్‌లో బెల్లం ధర రూ. 275 నుండి రూ.175లకు నేడు పడిపోయింది. చెరుకుకి మద్దతు ధర లేదని జహీరాబాద్, కృష్ణా జిల్లాల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. దీనికి మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం క్రింద మద్దతు ధర ప్రకటించాలా వద్దా అని అడుగుతున్నాను. అలాగే, 30 వేల టన్నుల మిర్చి కొనుగోలు చేయాలని 2007వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ, ధరలు అనూహ్యంగా పడిపోయినప్పుడు ఏ మేరకు కొనుగోలు చేయడం జరిగింది? కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ, ఏదో మామూలుగా కొని దాన్ని అమలు చేయని విషయం వాస్తవమా కాదా తెలియజేయాలి. ఉల్లిపాయలకు సంబంధించి 2004-06 సంవత్సరాల మధ్య మాత్రమే కొన్నారు. ఈ మధ్య ఉల్లిపాయల ధర కిలో రూ.75లకు వెళ్లినప్పుడు ఈ మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం క్రింద ప్రభుత్వం ఇంటర్వీనై కొని ఎందుకు అమ్మలేకపోయింది? అది కూడా ఆరు వేల క్వింటాళ్లు అమ్మినట్లు లెక్క చూపిస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రూ.99 లకు ఒక ప్యాకేజీ, రూ.49లకు ప్యాకేజీ క్రింద మరో ప్యాకేజీ అని చెప్పి రైతు బజార్ల ద్వారా ఇస్తామన్నారు. ఇది కూడా భోగి రోజున ప్రారంభించి కనుమ రోజున క్లోజ్ చేయడం జరిగింది. ఏదో పథకమని అప్పుడప్పుడు చెప్పి చేయడానికా? అని

అడుగుతున్నాను. నష్టాల్లో ఉన్నప్పుడు  రైతులను ఆదుకోని మద్దతు ధర ఇచ్చి,  అలాగే ధరలు పెరిగినప్పుడు వినియోగ దారుడిని ఆదుకోడానికి, ఉపయోగించుకోడానికి  పెట్టిన పథకాన్ని ఇంత అశ్రద్ధ చేయడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. ఈ రోజు లక్షా 23వేల కోట్ల బడ్జెట్‌లో మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్‌కి  ఏ మేరకు నిధులు కేటాయించారో తెలియజేయాలని కోరుతున్నాను.  వరికి ధర ఇస్తే తప్పు చేయలేమని 60 శాతం రైతులు చెపుతున్నారు. ఇంతకు ముందు బ్రాహ్మణయ్య గారు కూడా చెప్పారు. 25 ఐటమ్స్‌కి రైతులకు మద్దతు ధర ఇచ్చే అంశాన్ని  కేంద్ర ప్రభుత్వం మానీటర్ చేస్తోంది. మిగిలిన వస్తువులకు అవాంతరం ఏర్పడినప్పుడు మినిమం సపోర్ట్ ప్రైస్ విషయంలో ప్రభుత్వం ఇంటర్వీనై రైతులను కాపాడాల్సిన అవసరం ఉంది. కానీ అలా చేసిన దాఖలాలు లేవు.  మొన్ననే  ప్రత్తి రూ.2700లకు అమ్ముకొన్నారు. రైతు అమ్మిన తరువాత రూ.6000లకు ధర చేరుకొంది. అలాగే సకాలంలో చెరకు రైతులను ప్రభుత్వం ఆదుకోకపోవడం వల్ల మద్దతు ధర లేక వారు ఇబ్బందులు పడ్డారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ క్రింద మిగిన వాటికి ఎందుకు వర్తింపచేయడం లేదని అడుగుతున్నాను. ప్రత్యేకంగా పామోలీన్ ఆయిల్ రైతులకు ఇవ్వాల్సిన రూ.75 కోట్లు ఎప్పుడు ఇస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీమతి టి. వనిత : అధ్యక్షా, పామోలీవ్ ఆయిల్  పంటను పండించే దిశగా ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడం జరిగింది. అయితే, వారికి గిట్టుబాటు ధర ఈ రోజు లేనప్పుడు,  మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది.  సంవత్సరం పైగా అయిపోయింది. ఇప్పటి వరకు కేంద్రం డబ్బు రిలీజ్ చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం, రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేయలేదని కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరుగుతోంది.

ఉ.11.20

ఈ విధంగా ఒకరి మీద ఒకరు వంతులు వేసుకోవడం  గాకుండా  ఇద్దరూ ఒకేసారి రిలీజ్ చేసి పామాయిల్ రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.  మద్దతు ధర లేకపోవడం వల్ల రైతులందరూ నష్టపోయి ఆ తోటలను నరికేయడం జరుగుతోంది.  ఈ విధంగా వాళ్లు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు గనుక దయచేసి రైతులందరినీ ఆదుకుని  యంఐయస్ ప్రైస్‌ను రూ.5వేల నుంచి రూ.6500ల వరకు పెంచాలని సంబంధిత మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్ః  స్పీకర్ సార్,  మంత్రి గారు ఇచ్చిన సమాధానం చూస్తుంటే, అది చాలా అసంబద్ధమైన సమాధానం, అసమగ్రంగా ఇచ్చారు సభకు .  ఎందుకంటే డిసెంబర్ 16 వ తారీఖున గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సభలో స్టేటుమెంటు చేస్తూ చెప్పారు .  రైతుల దగ్గర వున్న తడిసిన ధాన్యం మొత్తం మేము కొంటాం, రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తాం అని హామీ ఇచ్చారు.   ఆ రోజున పరిస్థితుల్లో మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ఈ సభలో  డిమాండ్ చేయడం జరిగింది.  వరి  పండించే రైతు ఎవరైతే వున్నారో, ఆ రైతు తీవ్రమైన కష్టాలలో వున్నాడు, ఇబ్బందుల్లో వున్నాడు కాబట్టి బోనస్ ఇవ్వాలని, రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తే – బ్రహ్మాండమైన ప్యాకేజీ ఇచ్చామని ముఖ్యమంత్రి గారు  ఈ సభలో చెప్పారు.   తర్వాత ఏడు రోజులు నిరవధిక నిరాహార దీక్ష చేసినా ఈ ప్రభుత్వంలో చలనం లేదు గానీ కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అడ్వర్టయిజ్‌మెంట్లు  మాత్రం బ్రహ్మాండంగా వేశారు.   రైతుల కోసం మేము ఉన్నాం,  రైతులకు మేము బ్రహ్మాండమైన ప్యాకేజీ ఇస్తున్నాం, రైతుల కోసం మేము తడిసిన ధాన్యాన్ని కొనుగోలు

చేయడానికి సిద్ధంగా వున్నామని చెబుతున్నారు. మంత్రి గారి సమాధానం చూస్తే , చాలా అసమంజసమైన సమాధానం సభలో పెట్టారు, చాలా బాధ కలుగుతోంది. ఈ రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు పది జిల్లాలలో లక్షలాది ఎకరాలలో పంట వేస్తే, స్టేట్ ఏజన్సీస్ గానీ, ప్రభుత్వ ఏజన్సీస్ గానీ కొన్నది కేవలం 30వేల మెట్రిక్ టన్నులంటే, ఇక మీకు ఎంత చిత్తశుద్ధి వుందో అర్థమవుతోంది. మంత్రి గారిని అడుగుతున్నాను, మీరు కొనుగోలు కేంద్రాలు చేశామంటున్నారు కదా, మీ అంచనాల ప్రకారం రాష్ట్రం మొత్తంలో ఎంత తడిసిన ధాన్యం వుందో స్పష్టం చేయవలసిన అవసరం వుంది. మీరు దాన్ని సేకరించడానికి రూపొందించిన విధివిధానాలు ఏమిటో స్పష్టం చేయాలని మంత్రి గారిని డిమాండ్ చేస్తున్నాను. ఏ నిబంధనల మేరకు కొన్నారో స్పష్టం చేయవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఏ నిబంధనలైతే ప్రభుత్వం రూపొందించిందో ఆ నిబంధనలే రైతుకు ఉరి వేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా మా జిల్లాకు సంబంధించిన ఒక ఉదాహరణ మంత్రి గారి దృష్టికి తీసుకురాదలిచాను. ఎంత పంట నష్టపోయిందో చూస్తే .. గుంటూరు జిల్లాలో ఒక లక్షా తొంభై వేల హెక్టార్లలో 50 శాతానికి పైగా పంట నష్టపోయిందని ప్రభుత్వ నివేదికలున్నాయి. అంటే దాదాపు నాలుగైదు లక్షల ఎకరాలలో పంట నష్టపోతే ఇక ఎంత క్రాప్ వస్తుంది అధ్యక్షా? ఆ ఐదు లక్షల ఎకరాలలో మూడు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం దిగుబడి వచ్చింది 50శాతానికి పైగా తడిసిన దాంట్లో . కానీ ఇక్కడ ప్రభుత్వ ఏజన్సీలు కొనుగోలు చేసింది చూస్తే, ఒకసారి మంత్రి గారు ఆలోచన చేయాలి, మీ శాఖ ఏ విధంగా పని చేస్తోందన్నది. గుంటూరు జిల్లాలో చూస్తే రైస్ మిల్లర్లు 93578 మెట్రిక్ టన్నుల యఫ్ఏక్యు ధాన్యాన్ని కొన్నారు. స్టేట్ ఏజన్సీస్ 131 మెట్రిక్ టన్నుల నాన్ యఫ్ఏక్యు ధాన్యాన్ని కొన్నారు, రైస్ మిల్లర్లు 37751 మెట్రిక్ టన్నులు కొన్నారు. మీరు ఏదైతే జీఓ నెం .59 ప్రకారం వ్యాల్యూ కట్ అని పెట్టి, 50 శాతం వరకు తడిసిన ధాన్యాన్ని కొన్నామని చెప్పి పెద్దపెద్ద అడ్వర్టయిజ్మెంట్స్ ఇచ్చి మీరు బుకాయింపు చేస్తున్నారు. మీరు ఒకసారి చూస్తే .. ఈ 37751 మెట్రిక్ టన్నులు 5 నుంచి 10 శాతం వరకు నష్టపోయిన ధాన్యమే. మిగతా పది శాతం పైబడి ధాన్యం ఎంత కొనుగోలు చేశారో చూస్తే కేవలం 5వేల మెట్రిక్ టన్నులకు మించలేదు. 50 శాతం వరకు మేము కొంటామని ఏదైతే చెబుతున్నారో అది కేవలం రైతాంగాన్ని మభ్య పెట్టేందుకే చెబుతున్నారే తప్ప ఎక్కడా కూడా మీరు కొనుగోలు చేయలేదు. 50 శాతం పైబడి మా జిల్లాలోనే తడిసిన ధాన్యం వుంటే , 3 లక్షల మెట్రిక్ టన్నులంటే , కేవలం 15 శాతం పైబడిన దాంట్లో మీరు కొన్నది చూస్తే అది 400 మెట్రిక్ టన్నులు దాటలేదంటే అది చాలా బాధాకరం . మొన్న కూడా సమావేశం పెట్టారు, వారి దృష్టికి మేము తీసుకెళ్లాం . గౌరవ ముఖ్యమంత్రి గారిని మేము కలిశాం . అయ్యా! గతంలో మనకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రిలాక్సేషన్ ఇచ్చారు, తడిసిన ధాన్యం, రంగుమారిన ధాన్యానికి సంబంధించి 24 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం వాళ్లు మనకు రిలాక్సేషన్ ఇచ్చారని చెప్పాం . డిసెంబర్ 16 న ఈ సభలో ఒక చర్చ జరిగింది. రఘువీరారెడ్డి గారు అక్కడ కూర్చుని మమ్ములను ఎంత తిట్టాడంటే ... 1997లో వున్న జీ.ఓ. తీసుకొచ్చి, మీరు ఇక్కడ కూర్చుని ఏదో మాట్లాడుతున్నారని ఆ రోజు అన్నారు. మీరు ఈ సభలో వున్న రికార్డులు తీయండి అధ్యక్షా, ఆ రోజు రఘువీరారెడ్డి గారు ఇక్కడ కూర్చొని బుకాయించారు. మేమందరమూ ముఖ్యమంత్రి గారిని కలిశాం . అయ్యా, 2004లో 24 శాతం వరకు రంగు మారిన ధాన్యం కొనుగోలు చేసిన పరిస్థితులున్నాయని చెప్పి ఆ మెమోలు, జీఓలు మంత్రిగారికి, ముఖ్యమంత్రి గారికి ఇచ్చాం . రైతుల పక్షాన ఉండవలసిన ప్రభుత్వమే .... అధ్యక్షా, మీరు కూడా తెనాలి ప్రాంతానికి చెందిన వారే, మీరు రచ్చబండ కార్యక్రమానికి వెళితే ఎంతమంది రైతులు మిమ్ములను అడిగిన పరిస్థితులు లేవు సార్ ! మా ధాన్యం పరిస్థితి ఏమిటి, మా ధాన్యం కొనుగోలు చేయడం లేదు, ధరలు లేవు, మేము ఉండాలా చావాలా అని అడిగిన పరిస్థితి వుందా లేదా? దయచేసి ఈ ఛెయిర్లో కూర్చొని మీరే చెప్పండి,

మేము చెప్పింది వాస్తవం కాదా? ఈ రోజు రైతుల ఇళ్లల్లో ధాన్యం వుంది. దాన్ని ఎవ్వరూ కొనుగోలు చేయని పరిస్థితులున్నాయి. కొనుగోలు చేసే ఏజన్సీలు లేవు . ప్రభుత్వపరంగా సహాయం అందుతుందని ఆశిస్తే, ప్రభుత్వం కేవలం అడ్వర్టయిజ్‌మెంట్లకు, స్టేట్‌మెంట్లకు పరిమితమవుతోంది. మేము డిమాండ్ చేస్తున్నది ఒకటే. మేము ఆ రోజు కేంద్ర ప్రభుత్వం నుంచి రిలాక్సేషన్ తీసుకొచ్చాం . 24 శాతం వరకు ఎటువంటి వ్యాల్యూ కట్ లేకుండా తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా మేము చేస్తే, ఈ రోజు పది శాతం వరకు పరిమితం చేసి ఆ పది శాతంలో ప్రతి ఒక్క శాతానికి పది రూపాయలు కట్ అవుతోంది. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు జీఓల పరంగా చూస్తే – ప్రభుత్వమే దళారీ పాత్ర పోషించే పరిస్థితి వస్తోంది. ఎందుకంటే ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం .59 వల్ల రూ. 140 నుంచి రూ.300ల వరకు రైతు నష్టపోతున్నాడు. దీని మూలంగా మిల్లర్లు, మధ్య దళారీలు రైతులను మరింత దోపిడీ చేస్తున్నారు. మేము కోరేదేమంటే, వ్యాల్యూ కట్ లేకుండా రంగు మారిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయండి. అధికార పార్టీకి చెందిన 33 మంది పార్లమెంటు సభ్యులు కేంద్రంలో ఉన్నారు. ఎందుకు ఈ నిబంధనలను సడలించుకుని అనుమతులు తెచ్చుకోలేకపోతున్నారో చెప్పవలసిన అవసరం వుంది. కనీసం గతంలో మేము తెచ్చిన దానికన్నా తెస్తే రైతుకు బస్తాకు రూ.150లు లాభం జరుగుతుంది. మీ జేబులో వున్న డబ్బులు ఇవ్వడం లేదు . కేంద్ర ప్రభుత్వం నుంచి మనం తెచ్చుకునే అవకాశం వుంది, అది తెస్తే రైతుకు బస్తాకు రూ.150లు లాభం జరుగుతుందని చెబుతుంటే కూడా తేవడం లేదు. ముఖ్యమంత్రి గారు చాలాసార్లు ఢిల్లీకి వెళ్లారు. ఎందుకుని కేంద్రం నుంచి రిలాక్సేషన్ తెచ్చుకోలేకపోయారు? దీని వల్ల రైతులు నష్టపోతున్నారు. రూ.200లకు పైగా నష్టం జరుగుతోంది కాబట్టి ఎప్పటిలోగా ఆ రిలాక్సేషన్ తీసుకొస్తారో చెప్పాలి. మంత్రి గారిని కోరేదేమంటే రైతుకు రూ.200ల బోనస్ ఇవ్వండి, ఆ బోనస్ ఇచ్చి కొనుగోలు చేయండి. ఎందుకంటే ఈరోజు రైతు కష్టాలలో వున్నపుడు, కన్నీళ్లతో వున్నపుడు, ఒక లక్షా ఇరవై మూడు వేల కోట్ల రూపాయల బడ్జెటును మేము పెడుతున్నామని చెబుతున్న నేపథ్యంలో రైతుకు రూ.200ల బోనస్ ఇవ్వాలి.

MR. DEPUTY SPEAKER : Narender garu, this is Question Hour. I told you that if you want to discuss, you come in a separate form, then we will go into discussion. I have accommodated all your requests. You should also please try to co-operate with the Chair. ఛైర్‌తో కోఆపరేట్ చేయకుండా మీరు ఇలా చేస్తే ఎలా?

శ్రీ డి. నరేంద్ర కుమార్ : మేము కోఆపరేట్ చేస్తున్నాం కాబట్టే , మిగతా క్వశ్చన్స్ అయిపోయినా, మాకు ఆవేదన వుంది కాబట్టే రెండింటినీ క్లబ్ చేయమని కోరాం సార్. మంత్రి గారిని స్పష్టంగా మూడు డిమాండ్స్ అడుగుతున్నాం . ఈ వ్యాల్యూ కట్ లేకుండా పూర్తి స్థాయిలో, మీకు చేతనైతే, మీకు సామర్థ్యం వుంటే, గతంలో మేము తెచ్చినట్లయినా కనీసం 24శాతం తెండి, లేకపోతే కేంద్రంలో మీ ప్రభుత్వమే వుంది కాబట్టి 50 శాతం వరకు రిలాక్సేషన్ తెచ్చి యంయస్‌పి మీద కొనుగోలు చేయండి.

ఉ.11.30

అధ్యక్షా, వరి రైతులు కష్టాలలో, ఇబ్బందులలో ఉన్నారు. కాబట్టి వారికి రూ.200లు బోనస్ ఇవ్వాలని కోరుతున్నాము. అన్ని అఖిల పక్షాలను ప్రభుత్వం పిలిచింది. మన రాష్ట్ర అవసరాల మేరకు ఉంచి, మిగతా ధాన్యాన్ని రాష్ట్రంలోని ఎగుమతుల కోసం అనుమతులు ఇప్పించమని అడిగారు. లక్షా యాభై వేల మెట్రిక్ టన్నులు ఇచ్చామని కేంద్రం చెబుతుంది. దానివల్ల ఎవరికి ఉపయోగం? లక్షలాది టన్నుల ధాన్యం రైతుల

ఇండ్లలో ఉంది. వాటిని అయిన వరకు అమ్ముకుంటే అన్ని పక్షాలు కలిసి సహకరించడానికి సిద్ధంగా ఉన్నా కేంద్రం నుండి అనుమతులు ఎందుకు తేలేకపోతుంతో మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, అన్ని రాజకీయ పార్టీలు ఆందోళనలో ఉన్నాయి. రెండవ ప్రశ్న క్లబ్ చేశారు. మరల వేరే రూపంలోకి వచ్చేకంటే కొంత టైమ్ ఇచ్చి అందరినీ చెప్పనివ్వండి. అప్పుడు ప్రభుత్వం డెసెషన్ తీసుకుంటే బాగుంటుంది. రైతాంగం అంతా ఎదురు చూస్తున్నారు. రైతాంగం బాధలలో ఉన్నారు. మూడు సంవత్సరాల నుండి స్టాక్ అలాగే ఉంది. మిమ్మలను, ముఖ్యమంత్రి గారిని రెక్వెస్ట్ చేస్తున్నాను. గవర్నమెంట్ చెప్పేది రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల)ః అధ్యక్షా, ఉ.10.00 గంటల తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ అని అన్నారు. లిస్టులో ఉన్న రెండు ప్రశ్నలకు సంబంధించిన వారిలో ఒక్కరి వర్షన్ మాత్రమే చెప్పారు. రెండవ వారి వర్షన్ కూడా చెబితే బాగుంటుంది.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః కానివ్వండి. మాకు కూడా చాలా ముఖ్యమైన అంశం . వ్యవసాయ పరంగా రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు తెలియచేయడానికి ఇది ప్రధానమైన ప్లాట్‌ఫార్మ్. వారు ఆరోపణలు చేశారు . కాబట్టి జవాబు చెప్పవలసిన బాధ్యత ఉంది. సలహాలు ఇస్తారు, తీసుకుందాము. రైతాంగాన్ని కాపాడే భాగంలో మీరు సమయం ఇస్తే డెఫినెట్లీ వి విల్ టేక్.

శ్రీ గాదె వెంకట రెడ్డిః అధ్యక్షా, ప్రతి సంవత్సరం కూడా అధిక వర్షాలు, తుఫాన్లు కోస్తా జిల్లాలలో చాలా సహజం అయ్యాయి. ఈ సంవత్సరం 2010లో జూన్ నుండి డిసెంబర్ వరకు జల్ తుపాన్, లైలా తుఫాన్ మొదలైన వాటి వల్ల రైతులు, చేతి వృత్తుల వారు బాగా నష్టపోయారు. 2004లో ఇన్‌పుట్ సబ్సిడీ రూ.500 ఇచ్చారని గుర్తు చేస్తున్నాను. 2006లో దానిని ఎకరాకు రూ.750లు ఇచ్చింది. 2007-08లో ఎకరానికి రూ.1800లు చొప్పున హెక్టారుకు రూ.4500 ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారు. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఈ నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని హెక్టారుకు రూ.6000లు అన్ని క్రాప్స్‌కు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారని జ్ఞాపకం చేస్తున్నాను.

(ఈ దశలో శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ''అప్పుడున్న బడ్జెట్ ఎంత'' అని అడిగేరు.)

ఉన్న ఫ్యాక్ట్ కాదా? మీలాగా ఎలిగేషన్ చేయడం లేదు. రైతులందరూ గగ్గోలు పెడుతున్నారు. నా నియోజక వర్గంలో అప్పికట్ల గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో నలుగురు రైతులు రచ్చ చేయాలని వచ్చారు. అక్కడ రైతులు ఎక్కువగా ఉన్నారు. ఆ మీటింగ్‌లో కలెక్టరు గారు, జాయింట్ కలెక్టరు గారు ఉన్నారు. అక్కడ ఆ నలుగురు రైతులు తడిసిన ధాన్యం ఉందని కొనడం లేదని చెప్పారు. రేపు జె.సి.గారిని మీ ఇళ్లకు పంపించి ఆ ధాన్యాన్ని కొంటామని కలెక్టరుగారు చెప్పారు. తెల్లారి జె.సి.గారు వారి ఇళ్లకు వెళ్లి అడుగగా ఆ రైతుల వద్ద ధాన్యమే లేదు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః ఫార్మర్స్‌ను ఇన్‌సల్ట్ చేస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ఆయన ఒక స్పెసిఫిక్ ఇన్సిడెంట్ గురించి చెబుతున్నారు.

శ్రీ గాదె వెంకట రెడ్డిః అప్పికట్ల గ్రామం అంటే అందరికీ తెలుసు. టిడిపి హోల్డ్ ఎక్కువగా ఉన్న గ్రామము. చంద్రబాబు గారు చూసి వచ్చారు. ఎలిగేషన్ చేయడం చాలా ఈజీ. అసలు ఫ్యాక్ట్ ఈ విధంగా ఉంది. రైతులకు సంబంధించినంత వరకు కొంత ధాన్యం మిల్లర్స్ ద్వారా కొనాలని నిర్ణయం చేశారు. లేదంటే సివిల్ సప్లైస్, ఎఫ్‌సిఐ ద్వారా కాని కొనాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఈ ప్రభుత్వం రైతుల మీద ఉన్న ప్రేమతో సబ్సిడీ ఇంక్రీజ్ చేసి నష్టపోయిన రైతులకు రూ.1000లు సబ్సిడీ ఇచ్చిన ప్రభుత్వమని తెలియచేస్తున్నాను. రైతు మీద ప్రేమ ఉన్న ప్రభుత్వం కాబట్టి నష్టాలలో ఉన్న రైతును ఆదుకొని వారికి సహాయం అందిస్తుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఎలిగేషన్ చేసిన వారు ఈ కార్యక్రమాలకు రావాలి. 2004లో ఏమి జరిగిందో, 2004 తరువాత ఏమి జరిగిందో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోండి . రైతుల మీద ప్రేమ ఎవరికి ఉందో నేను చెప్పనక్కర లేదు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌లోకి ఉల్లిపాయలను తీసుకువచ్చారు. మిగిలిన అన్ని క్రాప్స్‌ను మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్‌లోకి తీసుకురావాలని కోరుతున్నాను. తద్వారా రైతాంగాన్ని ఆదుకున్నవాళ్లమవుతాము. ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చే విధంగా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విషయాలలో ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుంది. ప్రభుత్వానికి రైతుల మీద అపారమైన ప్రేమ ఉందని తెలియచేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ఒక స్పెసిఫిక్ ఇష్యూ చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, వెంకటరెడ్డి గారు అప్పికట్ల గ్రామం గురించి ఒక మాట చెప్పారు. మీ నియోజక వర్గంలోని అనేక గ్రామాలను చూశాము. అన్ని గ్రామాలలో వరి ధాన్యం గత మూడు సంవత్సరాల నుండి స్టాక్ పెట్టిన పరిస్థితిని మేము చూశాము. అన్నీ కొన్నామని చెబుతున్నారు. అప్పికట్లకు ఇద్దరం వెళదాము, ఎంత స్టాక్ ఉందో చూపిస్తాము. మీ నియోజక వర్గంలో జమ్ములపాలెం, నర్సాయపాలెం మొదలైన గ్రామాలు తిరిగాను. మరల మీరు మీ నియోజక వర్గానికి వెళ్లాలి కదా. మీరు చెప్పే మాటలు ఎంత వాస్తవమో తెలియాలి. మూడు సంవత్సరాల స్టాక్ మొత్తం ఇంటి దగ్గర నిల్వ చేశారు. రైతులను ఆదుకున్నామని చెబుతున్నారు. మీ నియోజక వర్గానికి పోదాము, ఎవరు వస్తారో రండి నేను నిరూపిస్తానని మీ మెంబర్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ.11.40

శ్రీ గాదె వెంకటరెడ్డిః అధ్యక్షా, గౌరవనీయులు చంద్రబాబు నాయుడు గారు మా నియోజకవర్గంలో తిరిగారు. ఎన్ని గ్రామాలు తిరిగారండీ? నర్సాయపాలెం, కంకటపాలెం, జమ్ములపాలెం, జిల్లెలమూడి, అప్పికట్లలో తిరిగారు. మొత్తం నియోజకవర్గంలో అయిదారు గ్రామాలు మాత్రమే తిరిగారు. వాస్తవమే, నేను కాదనడంలేదు. అక్కడ నుడికారు ఉంది. నర్సాయపాలెం, జమ్ములపాలెం, కంకటపాలెం గ్రామాలలో ధాన్యం పురులు ఉన్నాయి. పురులలో ధాన్యం ఉంది. నేను నియోజకవర్గంలో పర్యటిస్తున్నప్పుడు ఏమయ్యా, ఎందుకు ఇంకా పురులలో ధాన్యం ఉంచారంటే, ఐఎంబిటి ధాన్యం గత సంవత్సరం 1300 రూపాయలు ఉన్నప్పుడు

అమ్ముకోలేదు, ఇపుడు ధర పూర్తిగా పడిపోయింది అన్నారు. వీటనన్నింటినీ దృష్టిలో పెట్టుకొని నేను ధాన్యం కొనాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వ అసమర్థతవల్లే ధాన్యం కొనుగోలు చేయలేదని అనడం ధర్మం కాదని మనవి చేస్తున్నాను. అప్పికట్ల గ్రామానికి సంబంధించినంతవరకు నేను మభ్యపెట్టే మాటలు చెప్పేవాడిని కాదు. ఆ గ్రామాలలో సమస్య ఉన్నప్పుడు అక్కడ నేనున్నాను, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు కూడా ఉన్నారు. జరిగిన సంఘటన గురించి ఎంక్వైరీ చేయమని జాయింట్ కలెక్టర్‌ను పంపించి విచారించిన తరవాత రోజు నుంచి ధాన్యం 1100 రూపాయలకు కొన్నారు. ఎవరైతే గోల చేశారో, వారి దగ్గర ధాన్యం లేదు. పొలిటికల్ ఇష్యూ టేకప్ చేశారని చెబుతున్నాను. నేను రైతుల మీద నింద వేయడంలేదు. చంద్రబాబు నాయుడు గారు ఎక్కడికి వెళదామంటే నేను అక్కడికి వస్తాను. మీకు తెలియదేమో, నా నియోజకవర్గంలో నేను ఇంటెన్సివ్‌గా ఇంటింటికీ తిరుగుతాను. నేను ఇక్కడ కూర్చొని ఉపన్యాసాలు చెప్పేవాడిని కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, రైతులకు సంబంధించిన సమస్యపైన మాట్లాడడంకోసం కొంచెం రాజకీయాలకు పక్కనపెట్టి రైతులకు న్యాయం జరిగేటటువంటి పద్ధతుల్లో మాట్లాడాలి.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

నేను ఏమన్నాను సార్? రాజకీయాలను కాస్త పక్కనపెట్టి రైతుల సమస్యల పైన రైతులకు న్యాయం జరిగే విధంగా మాట్లాడుకొందామన్నాను. దాని మీద నవ్వితే ఎలా? ఇక్కడ కూర్చొన్న మన గౌరవ సభ్యులలో దాదాపు తొంబై శాతం రైతు కుటుంబాలనుంచి వచ్చిన వారే. ఇవాళ రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందంటే, మేం ఒకటికి నాలుగు సార్లు లెక్కలు వేశాం. వ్యవసాయ శాస్త్రవేత్తలతో, వ్యవసాయంలో అనుభవమున్నవారితో మాట్లాడి, రైతుకు ఎంత పెట్టుబడి అవుతుంది, ఆ రైతు పెట్టిన పెట్టుబడి పైన ఎంత దిగుబడి వస్తుంది, దిగుబడిని అమ్ముకుంటే ఎంత మొత్తం వస్తుందని లెక్క చూస్తే , దిగుబడి బాగా వచ్చి మద్దతు ధర వస్తేనే రైతుకు వచ్చిన మొత్తం అక్కడిక్కడికి సరిపోతుంది. మనం ఆశించిన ప్రకారం దిగుబడి వచ్చి మద్దతు ధర వస్తే కొంత ఫర్వాలేదు. రైతు ఆశించిన ప్రకారం దిగుబడి రాకపోతే, మద్దతు ధర లేకపోతే రైతుకు నష్టం తప్ప ఏ మాత్రం ప్రయోజనం లేదు. ఇవాళ ధాన్యం విషయానికొస్తే నల్గొండ, గుంటూరు, కృష్ణా, ఖమ్మం జిల్లాల్లో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఏరియాలో ధాన్యం దిగుబడి బాగా వచ్చింది. రంగు మారిన ధాన్యం ఖరీదు చేసే విషయంలో ఎఫ్‌సిఐ ద్వారా, సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు ద్వారా లేదా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తామని చెప్పారు. కానీ పది శాతం కంటె ఎక్కువ ఎక్కడా కొనుగోలు చేయలేదు. ఇది వాస్తవం. మేం ప్రతి రోజూ రైతుల మధ్యే ఉంటాం, మార్కెట్ యార్డులలో తిరిగాం. రైతుల పక్షాన ఎప్పటికప్పుడు అధికారులు, వ్యాపారులతో మాట్లాడుతున్నాం. గుంటూరులో ధాన్యం కొనుగోలు చేస్తుంటే నల్గొండకు ధాన్యం ఎందుకు తీసుకొస్తారు? గుంటూరు జిల్లా నుంచి విపరీతంగా ధాన్యం రావడం వలన నల్గొండ జిల్లాలో ధాన్యం ధర పడిపోయింది. ఎక్కడ కూడా ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ధాన్యానికి మద్దతు ధర రావడంలేదు. కేవలం పది శాతం కంటె ఎక్కడా కొనుగోలు చేసే పరిస్థితి లేదు. ప్రభుత్వ రంగ సంస్థలతో కొనుగోలు చేయిస్తామన్నారు కానీ ప్రభుత్వ రంగ సంస్థలు మొక్కుబడిగా కొనుగోలు చేశాయి తప్ప ఎక్కడా పూర్తి స్థాయిలో కొనుగోలు చేయలేదు. పది శాతం కంటె ఎక్కువ ప్రభుత్వ రంగ సంస్థలు కొనుగోలు చేసిన పరిస్థితులు లేవు. రైతులు కళ్లాలలో ధాన్యం ఉంచుకొని, మార్కెట్ యార్డులకు తరలించి రోజుల తరబడి కాపలా కాస్తూ, అధికారుల చుట్టూ, వ్యాపారుల చుట్టూ

తిరిగినా కూడా, 100, 200 రూపాయలకు తక్కువకు ఇస్తామని చెప్పినా కూడా కొనుగోలు చేసిన దిక్కు లేదు. ఇది వాస్తవం. నేను సీజన్‌లో నెల రోజులు లేదా కనీసం 20 రోజులు రైతుల బాధలు తెలుసుకొంటాను.

ప్రత్తి విషయానికొస్తే, ప్రత్తి ధర క్వింటాలుకు 1500, 1600 రూపాయలకు కూడా కొనే దిక్కు లేదు. పొలంలో పత్తి సేకరించడానికి క్వింటాలుకు 1500,1600 రూపాయలు కూలీలకు ఖర్చు అవుతుంది. కూలీలకు చెల్లించిన ఖర్చులు కూడా రాని పరిస్థితి ఒక్కొక్కసారి వస్తుంది. ప్రత్తి ధర విషయంలో ప్రభుత్వం కాస్త జోక్యం చేసుకోవాలని గత శాసనసభ సమావేశంలో కూడా నేను మాట్లాడాను. కానీ ప్రత్తి రైతులకు న్యాయం జరగలేదు. ధాన్యం పండించిన రైతులు, ప్రత్తి, మిర్చి పండించిన రైతులకు వారు పండించిన పంటకు గ్యారంటీగా ఇంత ధర వస్తుందనే పరిస్థితి లేదు. అదే విధంగా ప్రభుత్వపరంగా మీరు కనీస మద్దతు ధర కల్పించలేకపోతున్నారు, నష్టపోయినవారికి నష్టపరిహారం ఇవ్వలేకపోతున్నారు, పంటల బీమా పథకం ద్వారా కూడా నష్టపరిహారం ఇప్పించారా అంటే అది కూడా లేదు. పంటల బీమా పథకం ఫార్స్‌గా తయారైంది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొనేటప్పుడు ఇన్సూరెన్స్ కింద డబ్బు జమ వేసుకుంటున్నారు కాని పంటలవారీగా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని నష్టపరిహారం ఇచ్చారా అంటే అదీ లేదు. నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ప్రభుత్వం నుంచి ఇవ్వలేకపోయారు, పంటల బీమా పథకం నుంచి ఇప్పించలేకపోయారు, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర మీరు వ్యాపారుల చేత ఇప్పించలేకపోయారు, ప్రభుత్వరంగ సంస్థల చేత పంటను కొనుగోలు చేపించలేకపోయారు. ఈ రకంగా రైతులకు వ్యవసాయానికి కావలసిన పెట్టుబడి విపరీతంగా పెరిగిపోయింది. ఎరువుల ధరలు పెరిగాయి, డీజిల్ ధర పెరిగింది, వ్యవసాయ కూలీల రేట్లు పెరిగాయి. ఈ విధంగా అన్ని రకాలుగా వ్యవసాయ రంగానికి, రైతులకు అవసరమైన పెట్టుబడులు పెరిగాయి. పండించిన పంటను మద్దతు ధర రాకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇదే పరిస్థితి రాష్ట్రంలో కొనసాగితే, భవిష్యత్తులో ఏ పంట పండించకుండా, వ్యవసాయం చేయలేం బాబూ అని చెప్పి పారిపోవలసి వస్తుంది. ఇది వాస్తవం. మనమందరం రైతు కుటుంబాల నుంచి వచ్చినవారం కాబట్టి రైతులు నష్టపోకుండా ఉండడానికి తీసుకోవలసిన చర్యలు తీసుకోవాలి.

పంట నష్టం జరిగినపుడు, మార్కెటింగ్ అవకాశాలు కల్పించే విషయంలో రైతులకు అవసరమైన వాటికి సబ్సిడీ ఇచ్చే విషయంలో గానీ, రైతులు నష్టపోకుండా చర్యలు ప్రభుత్వపరంగా చేపట్టకపోతే, రైతులను ఆదుకోకపోతే ఎలా? ప్రతిపక్షాలు ఎపుడూ అడుగుతుంటాయని మీరు అనుకొంటే అది చాలా తప్పు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసినవారూ రైతులే, ఇతర పార్టీలకు ఓట్లు వేసినవారూ రైతులే. రైతులు రైతులే. రైతులు అన్ని విధాలుగా నష్టపోతున్నారు. రైతులు నష్టాలకు గురవడమే కాకుండా అన్యాయాలకు గురవుతున్నారు కాబట్టి వాస్తవాలను ప్రభుత్వం గమనించి వారికి నష్టం జరగకుండా వారిని ఆదుకోవడానికి తీసుకోవలసిన చర్యల గురించి ఆలోచించి, చర్యలు చేపట్టకపోతే, ఆయా పద్ధతులను అవలంభించకపోతే వ్యవసాయ రంగానికి, రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించినవారవుతారు. గౌరవ ముఖ్యమంత్రి గారు దీని విషయమై ప్రత్యేకంగా అధ్యయనం చేపించి రైతులకు న్యాయం చేయడానికి తీసుకోవలసిన చర్యలు చేపట్టాలని రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకొనేందుకు ఆలోచించాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా.జయప్రకాశ్ నారాయణ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ముందుగా ఈ ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశాన్ని లఘుచర్చగా మార్చాలని సూచించిన పెద్దలు చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు

తెలియజేస్తున్నాను. దానిని సహృదయంతో అంగీకరించిన మిమ్మల్ని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఎందుకంటే ఖచ్చితంగా ఈ రాష్ట్రంలో అత్యంత కీలకమైన సమస్య ఇది. వ్యవసాయం రంగంలో ఉన్న సంక్షోభం. అందుకే ఎన్నోసార్లు సమయం లేకపోయినా కూడా మీ దృష్టిని ఆకర్షించడానికి నేను ప్రయత్నం చేశాను. పార్టీల జోలికి నేను వెళ్లదలచుకోలేదు.

ఉ. 11.50

అధ్యక్షా, వివాదాల జోలికి నేను వెళ్లదలచుకోలేదు. కాని ప్రభుత్వ విధానాలను చాలా లోతుగా ఆలోచన చేసి చెబుతున్నాను. మనందరి ఆలోచన కూడా రైతుకు న్యాయం చేయాలనే ఉంది. రైతుకు అన్యాయం చేయాలనే కోరిక మనలో ఎవరికీ గానీ ఏ పార్టీకి గానీ లేదు. కానీ మనమంతా కలిసి రైతుకు అన్యాయమే చేస్తున్నాం. మన విధానాల్లో మామూలు లోపాలు గాకుండా చాలా తీవ్రమైన లోపాలున్నాయి. తీవ్రాతి తీవ్రమైన లోపాలున్నాయి.

అధ్యక్షా, కనీస మద్ధతు ధర వల్ల రైతుకు న్యాయం జరుగుతుందని ఎవరైనా భ్రమ పడితే అది భ్రమ మాత్రమే. ఇప్పుడే పెద్దలు శ్రీ వెంకట రెడ్డి గారు చెప్పారు. రాష్ట్రంలో వరి పండించే రైతును ఎక్కడైనా అడగండి. ఈ సంవత్సరం నాకు కనీస మద్ధతు ధర వల్ల ప్రభుత్వం నుంచి న్యాయం జరిగిందనే రీతిలో ఏ ఒక్క రైతన్నా ఆంధ్ర ప్రదేశ్‌లో చెప్పగలిగితే నేను బేషరతుగా మీ అందరికీ క్షమాపణ చెబుతాను. ఇవాళ తడిసిన ధాన్యం కొన్నదానికి సంబంధించి చెబుతాను. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి దగ్గరలోని కోరుకొండ మండల కేంద్రంలో నేను స్వయంగా చూశాను. 23 రోజుల పాటు అక్కడ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే బహుశా అక్కడ యాభై వేల రూపాయలు ఖర్చు అయియుంటుంది. అక్కడ మహిళలు ఉండి డెమాన్‌స్ట్రేషన్ పెట్టారు. అక్కడ కేవలం మూడు బస్తాల ధాన్యాన్ని కొన్నారు. ముఖ్యమంత్రి గారి సమాధానం ఏమిటంటే, మార్కెట్‌లో రేటు ఉంది కాబట్టి అవసరం లేదనే విధంగా నాకు చెప్పారన్నారు. కానీ, మీరు 440/- రూపాయలు ఇస్తున్నారు కాబట్టి, 440/- రూపాయల రేటే ఉందని మనం అనుకుంటున్నాం. మిమ్మల్ని రేటు పెంచమని కూడా నేను అడగడం లేదు. ఎందుకంటే ఆర్.బి.ఐ. వల్ల ప్రభుత్వానికి పరిమితులున్నాయని నాకు తెలుసు. చెడిపోయిన ధాన్యాన్ని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఇచ్చిన ధర కంటే మిల్లరు అదనంగా యాభై రూపాయలిచ్చి కొన్నారు. అందుకనే మీరు ఎక్కువగా ధాన్యాన్ని కొనలేదు.

అధ్యక్షా, వాస్తవానికి తడిసిన ధాన్యం రంగు మారడం చేత మీకు పౌష్టికత ఏమీ పోదు. కేవలం రంగు మారుతుంది అంతే. మామూలు బియ్యానికి కొనుగోలు కష్టమౌతుంది. ఉప్పుడు బియ్యంగా మారిస్తే, ఖచ్చితంగా గిరాకీ ఉన్న చోట అమ్ముకుంటే రేటు రావచ్చు. మన రాష్ట్రంలో గిరాకీ లేదు. మన దేశంలో లేదు. ముఖ్యమంత్రి గారిని మళ్లీ మళ్లీ కోరాం. అయ్యా, విదేశాల్లో అమ్మే ఏర్పాటు చేయండి, దాని వల్ల ఎవరికీ నష్టం లేదు, మన రైతుకే లాభం ఉంటుందని పదే పదే కోరడం జరిగింది. ప్రాశ్చాత్య దేశాల్లో గాని, ముఖ్యంగా మధ్య ప్రాచ్య దేశాల్లో అంటే గల్ఫ్ దేశాల్లో మంచి గిరాకీ ఉంది. ఒకప్పుడు ఈ దేశం నుంచి ఇరవై లక్షల మెట్రిక్ టన్నుల ఉప్పుడు బియ్యాన్ని అమ్ముకునే వాళ్లం. మతి లేక, ప్రభుత్వానికి విజ్ఞత లేక, విదేశాల్లో అమ్మే అవకాశం లేక..... నేను ఈ ప్రభుత్వాన్ని అనడం లేదు. మన్నించండి. కేంద్ర ప్రభుత్వానికి ఖచ్చితంగా ఈ విషయంలో విజ్ఞత లేదు. ఎగుమతులను విజ్ఞత లేక కేంద్రం నిషేధించింది. మనకు డిమాండ్ లేకున్నా అక్కడ డిమాండ్

ఉంటే కూడా ఎగుమతులను నిషేధించారు. ఆ డిమాండ్ తీసుకుని, నిషేధాలను తొలగించి ఒక పది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయట అమ్మినట్లైతే కనీసం రైతులకు క్వింటాలుకు మూడు, నాలుగు వందలొచ్చేది. కాని విపరీతంగా నష్ట పోవడం జరిగింది. మద్ధతు ధర వల్లో, ధాన్యం సేకరణ వల్లో రైతుకు లాభం లేదు. మార్కెట్ నడవనిస్తే ధర తగ్గకుండా, ధరను చంపేయకుండా, రైతు నడ్డి విరవకుండా ప్రభుత్వ విధానముంటే చాలు.

అధ్యక్షా, దేశంలోపలనే అంటే రాష్ట్రం నుంచి బయటి రాష్ట్రాలకు గానీ, కనీసం ప్రక్క జిల్లాలకు కూడా ధాన్యాన్ని వెళ్లనీయకుండా చూస్తున్నారు. ప్రక్క రాష్ట్రానికి కూడా ధాన్యం వెళ్లనీయొద్దంటున్నారు. ఒక ప్రక్కనేమో మన విధానాలు రైతుకు సాయం చేసేవిగా ఉంటూ మరో ప్రక్కన ధరలు పెరుగుతున్నాయేమోనన్నటువంటి భయంతో, ఓట్లు పోతాయన్న భయంతో రైతుకు అన్యాయం చేస్తున్నాం.

అధ్యక్షా, మన రాష్ట్రంలో రెండు కోట్ల మందికి రేషన్ కార్డులున్నాయి. మళ్లీ రచ్చబండ కార్యక్రమంలో మరో ముప్పై ఐదు లక్షల అప్లికేషన్లు రేషన్ కార్డుల కోసం వచ్చాయని ఇవాళ చెప్పారు. రెండు కోట్ల మందికి అంటే సివిల్ సప్లైస్ శాఖా మంత్రి గారు ఎనిమిది కోట్ల మంది జనాభాకు కుటుంబంలో నలుగురు ఉన్నారనుకుంటే మీరు బియ్యం ఇస్తుంటే, ఇంక ఎవరికి ధరలు పెరిగేది? అధ్యక్షా, మీకు, నాకూనా ధరలు పెరిగేది? అయినా మీరే చెప్పారు. ఏమనంటే సూపర్ ఫైన్ బియ్యం, మంచి బియ్యం బి.పి.టి. బియ్యం కిలో 24/- రూపాయలుంది మన రాష్ట్రంలో అని నిన్న ఒక ప్రశ్నకు సమాధానంగా మీరే సభలో చెప్పారు. ఏమిటి వచ్చిన ఇబ్బంది? రేటు మీద రెస్ట్రిక్షన్స్ పెట్టి ఎందుకు మనం రైతును చంపేస్తున్నాం? ఎగుమతులు లేకుండా ఎందుకు ఆటంకం కల్గిస్తున్నాం? ఉత్పత్తి పెరిగిందని మనమే చెబుతున్నాం. గత యేడాది కంటే ~~ఈ~~ సంవత్సరం నలభై ఐదు, యాభై లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగిందని నిన్న బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. అంటే ఉత్పత్తి పెరిగింది గానీ వినియోగం మాత్రం పెరగడం లేదు. మీరు ఎలాగ లెక్కవేసినప్పటికీ ముఖ్యమంత్రి గారూ, రాష్ట్రంలో ఇవాళ బియ్యానికి ఉన్న డిమాండ్ ఎనభై, తొంభై లక్షల మెట్రిక్ టన్నులు దాటదు. కనీసం నలభై, యాభై లక్షల మెట్రిక్ టన్నుల ఆ మిగిలిన ధాన్యాన్ని ఏంచేద్దామని? అంటే రైతును చంపేయడం కోసమని. మేము విదేశాల్లో ధాన్యాన్ని అమ్మనీయం, ప్రక్క రాష్ట్రాలకు పోనివ్వం, రేటు పెరగనీయం, మీ చేతనైతే అమ్మేయండి, లేకపోతే మానేయండి అనే రీతిలో ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఎలాంటి పద్ధతి అధ్యక్షా ఇది? మన విధానం ఉద్దేశం అ ప్రకారం ఉంది. అంటే ప్రభుత్వ విధానం ఖచ్చితంగా వ్యవసాయాన్ని నాశనం చేసేదిగా ఉంది.

MR. DEPUTY SPEAKER: Yes. What are you demanding Jayaprakash Narayan garu?

డా. జయప్రకాష్ నారాయణ్: అక్కడికే వస్తున్నాను అధ్యక్షా, ఇవాళ రెండు పంటలే బాగున్నాయి. పత్తి పంట బాగుంది. అది ప్రభుత్వం వల్ల కాదు. ఎగుమతుల పుణ్యమా అని పత్తికి డిమాండ్ పెరిగింది. మన శత్రు దేశమైన పాకిస్థాన్ దేశం భారత దేశంలో ఉత్పత్తి చేసే పత్తి కావాలని మన దేశం పత్తిని కోరింది. మన దేశంలో ఉల్లిపాయల కొరత వచ్చి, ఉల్లిపాయల కోసం పాకిస్థాన్ దేశాన్ని మనం అడిగితే మీరు పత్తిని ఇస్తే మేము ఉల్లిపాయలనిస్తామని చెప్పారు. కాబట్టి పత్తిపై ఎగుమతి నిషేధం లేకుండా తమిళనాడు ముఖ్యమంత్రి గారైన శ్రీ యం.కరుణానిధి గారు ఆయన రాష్ట్రంలో టెక్స్‌టైల్ పరిశ్రమకు కావాలని చెప్పి నిషేధాన్ని పెట్టమని చెప్పారు.

గట్టిగా అంతా కలిసి రైతు ఉద్యమాలు చేసిన కారణాన పత్తి ఎగుమతిపై నిషేధాన్ని పెట్టలేదు. కాబట్టే ఇవాళ పత్తి రేటు బాగున్నది. పత్తి రేటు బాగుండడానికి కారణం కేవలం ఇవాళ మార్కెట్‌లో డిమాండ్ పెరగడం తప్ప ప్రభుత్వ విధానాల వల్ల కాదు. ఎక్కడ ప్రభుత్వ జోక్యం ఉంటే అక్కడ రేట్లు తక్కువగా ఉన్నాయి.

అధ్యక్షా, చెరుకు విషయాన్ని తీసుకోండి. పెద్దలు, అనుభవజ్ఞులంతా ఉన్నారు. అందరికీ తెలుసు. రాష్ట్రంలో చెరుకు పండించే ఒక రైతునైనా సరే రేటు బాగుందని చెప్పే రైతును చూపించండి నాకు. గత సంవత్సరం కంటే కూడా ఈ సంవత్సరం చెరుకు రేటు తగ్గిపోయింది. అయ్యా, మీరు కనీసం ఎస్.ఎ.పి. (State Advisory Price) ఆ సలహా ప్రైస్‌ను ఇవ్వండి, రాష్ట్రానికి పైసా ఖర్చు ఉండదని, మీరు కమిటీని వేసి రేటును ప్రకటించండి అంటే ప్రకటించలేక పోతున్నారు. ప్రభుత్వాన్ని ఆ విషయం గురించి అడిగితే సహకార చక్కెర ఫ్యాక్టరీలకు మేము డబ్బు ఇవ్వాల్సి వస్తుందని, ఆ విధంగా యాభై, వంద కోట్ల రూపాయల మేర మా డబ్బు పోతుంది కాబట్టి మేము ఆ పని చేయలేక పోతున్నామని అంటున్నారు.

అధ్యక్షా, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం చెరుకు రేటు రాష్ట్రంలో ప్రతి ఫ్యాక్టరీ క్రింద రెండు వేల మూడు వందల రూపాయలకు తగ్గింది. కొన్ని యాజమాన్యాలు ఒక ప్రాంతంలో ఒక రేటునిస్తున్నాయి. మరొక ప్రాంతంలో వేరొక రేటునిస్తున్నాయి. ఉదాహరణకు హనుమాన్ జంక్షన్‌లో ఫ్యాక్టరీ ఉన్న వారే దక్కన్ సుగర్ ఫ్యాక్టరీని కొనుగోలు చేశారు. తెలంగాణ ప్రాంతంలో అక్కడ డిమాండ్ ఉంది కాబట్టి అక్కడ రేటు ఎక్కువగా ఇస్తున్నారు. వాళ్లే హనుమాన్ జంక్షన్‌లో తక్కువ రేటు ఇస్తున్నారు. ఎందుకంటే, They can get away with what they have or what they give. ఎస్.ఎ.పి. రేటు ఇవ్వడానికి ఏమి ఇబ్బంది అధ్యక్షా ? రూపాయ కూడా ఖర్చు పెట్టనక్కర్లేదే? కేవలం ఒక స్టేట్ అడ్వయిజరీ ప్రైస్‌ను పెట్టి, ఆ కమిటీని సమావేశపరచి, కనీసం రెండు వేల నాలుగు వందల రూపాయలు, రెండు వేల మూడు వందలు, నాలుగు వందలకు కు తక్కువ గాకుండా మనం రెండు వేల ఐదు వందలు టన్ను చొప్పున కోరుతున్నాం. కానీ కనీసం టన్నుకు 2,200/-, 2,300/- రూపాయలైనా ఇచ్చినట్లైతే ఖచ్చితంగా గిట్టుబాటు అవుతుంది. ఇవాళ, రేపు చెరుకు రైతులు చాలా మంది చెరుకు పంటను పండించడానికి ముందుకు రావడం లేదు. అదే రైతును మీరు బెల్లించి మీకెందుకు చెరుకుకు రేటును మేమిస్తాం పంటను పండించమని అంటారు. పంటను వేస్తే మళ్లీ నాశనం చేస్తారు. అంటే మన విధానాలే అధ్యక్షా రైతును నాశనం చేస్తున్నది. మాటలు ఎన్నైనా చెప్పొచ్చు. సంకల్పం ఏదైనా కావచ్చు. మన చేతలు పర్యవసానాన్ని నిర్ణయిస్తాయి.

అధ్యక్షా, ఆయిల్ పామ్ విషయం ప్రస్తావనకు వచ్చింది. మార్కెట్ ఇంట్రవెన్షన్ స్కీములో ఇప్పటికీ కూడా ముఖ్యమంత్రి గారు 26,000 కోట్ల రూపాయలు మనం ఇవ్వవలసిన చట్టబద్ధమైన డబ్బు, మనం కమిట్ అయ్యాం ఇవాళ. మళ్లీ ఆయిల్ పామ్ విషయానికొస్తున్నాను. ఐదు నిమిషాల వ్యవధి ఎక్కువైనా పర్వా లేదు. ఎందుకంటే ఇంతకంటే కీలకమైన అంశం మరొకటి లేదు. దయచేసి కాస్త ఓపిక పట్టండి.

ఆయిల్ పామ్‌ను తీసుకున్నట్లైతే, పాకిస్థాన్ దేశం శత్రు దేశమైనా సరే, ఎట్లైతే కాటన్ పంట విషయంలో సహాయం చేస్తోందో అదే విధంగా మలేషియా దేశం కూడా సిద్ధంగా ఉంది. మలేషియా దేశం నుంచి ఆయిల్ వస్తుంటే వాళ్లు ఎక్స్‌పోర్ట్ డ్యూటీ వేశారు. కానీ మనం ఇబ్బడి ముబ్బడిగా ఆయిల్ వస్తుంటే, రాయలసీమ మొత్తం కూడా ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఉంటే మన ఆయిల్‌సీడ్ గ్రోయర్స్ స్థోమతను

రక్షించుకోవాలనే కోరిక ఈ కేంద్ర ప్రభుత్వానికి లేదు. ఒక రూపాయ కూడా దిగుమతి సుంకం లేదు. కానీ మలేషియా దేశం వారు ఎగుమతి సుంకాన్ని వేస్తున్నారు. వాళ్ల లాభం సంపాదించడానికి ఆ విధంగా సుంకాన్ని వేస్తున్నారు. ఏం అధ్యక్షా, మన దేశ రైతులను కాపాడు కోవాలనే కోరిక మనకు లేదా? ప్రపంచంలో మరే పెద్ద దేశంలో కూడా రైతులకు ఇంత ద్రోహం చేసే ప్రభుత్వం లేదు అధ్యక్షా. ప్రతి దేశం ఎక్స్‌పోర్ట్స్ పెంచాలని, రైతులకు అండగా నిలబడాలని పోరాడుతుంటే మన దేశంలో ప్రభుత్వం రైతులకు రేటు రాకూడదని, మార్కెట్‌లో రేటు పెడితే ఓట్లు పోతాయని, ఏదో ఒక వంకన రైతుకు అన్యాయం చేస్తోంది.

నేను నిర్దిష్టమైన దృష్టాంతాలు చెబుతాను. కాదని ఎవరైనా చెప్పమనండి. నేను చెప్పేది అబద్ధమని ఏ ఒక్క అంశంలోనైనా చెప్పమనండి.

అధ్యక్షా, ఇవాళ చేపల విషయం తీసుకోండి. కోస్తాంధ్రలో చాలా ప్రాంతాల్లో చేపల పెంపకం దేశంలోనే అతి పెద్ద పెంపకం మన రాష్ట్రంలోనే ఉన్నది. అధ్యక్షా, ఫంగేషస్ అనే ఒక రకమైన చేప ఉన్నది. ఈ ఫంగేషస్ అనే చేప కిలో రేటు 60/- రూపాయలు ఉంటే విదేశాల నుంచి ఒక రూపాయి కూడా దిగుమతి సుంకం లేకుండా బర్మా, బంగ్లాదేశ్ నుంచి మరియు ఇతర దేశాల నుంచి ఇబ్బడి ముబ్బడిగా దిగుమతులను అనుమతించడంతో అరవై రూపాయలున్న రేటు ఇవాళ ముప్ఫై రూపాయలైంది. అంటే ఇక్కడ రేటు పెరిగితే పెరగకుండా చంపేయడం కోసం దిగుమతుల్లో సుంకం లేకుండా ప్రోత్సహిస్తున్నారు. ఇక్కడ రేటు తగ్గితే పెంచడానికి వీలు లేకుండా దిగుమతిని నిషేధిస్తున్నారు. అధ్యక్షా, ఈ రైతులకు న్యాయం చేయడానికి ఉందా లేక అన్యాయం చేయడానికి ఉందా ఈ ప్రభుత్వం? ప్రపంచంలో ఇంకొక దేశాన్ని చూపించండి. చైనాను చూడండి. ఒక నియంతృత్వ దేశమైన చైనాలో చూడండి. రైతులకు అన్యాయం చేసే విధానం అక్కడ కూడా లేదు. అదే ఫ్రాన్స్‌లో అయితే దీన్లో పదో వంతు అన్యాయం జరిగితే రోడ్లన్నీ బందీ అవుతాయి. ట్రక్కులన్నీ కూడా అక్కడి రోడ్లు ఆక్రమించేస్తాయి. అక్కడ మూడు శాతం రైతులున్నారు. పాపం ఇక్కడ రైతులంతా అమాయకులు కాబట్టి కులాల పేరుతో, పార్టీల పేరుతో చీలిపోయారు కాబట్టి రైతులకు భయంకరమైన ద్రోహం చేస్తున్నారు.

అధ్యక్షా, డిమాండ్లకు వచ్చే ముందు మళ్లీ ప్రభుత్వానికి ఒకసారి మనవి చేస్తున్నాను. మీకు ధరలు పెరగడం వల్ల ఇబ్బందులు వస్తాయనే భయం వద్దు. రెండు కోట్ల మందికి రేషన్ కార్డులున్నప్పుడు రెండు రూపాయలకే కిలో బియ్యం వారందరికీ పంపిణి చేస్తున్నప్పుడు, అయితే రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నమాట బూటకం. బూటకం అని నేను అనుకోవడం లేదు. లేకపోతే అనవసరంగా ఆందోళన పడి రైతులను అన్యాయం చేస్తున్నారు. దేశంలో ఇవాళ ఫుడ్ సెక్యూరిటీ బిల్లు అని అంటున్నారు.

అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల్లో తొంభై శాతం మందికి రెండు రూపాయల బియ్యం అని, లేకపోతే మూడు రూపాయల బియ్యం అని అంటున్నాం. పట్టణంలో యాభై శాతం మందికి బియ్యం పంపిణీ జరుగుతోంది. ఇంకెవరికి ఇబ్బంది? ఆ తరువాత మిగతా వారికి ఒక రూపాయ రేటు పెరుగుతుందనే భయంతో మీరు ఎక్స్‌పోర్ట్ ఆపేస్తాం, రాష్ట్రం నుంచి బయటకు పోనివ్వం, రేటు పెరగనివ్వం, రైతులను చావనిస్తాం అనే విధానాన్ని అవలంభిస్తున్నారు. ఈ పద్ధతిని మానుకోవాలి. అందుచేత నిర్దిష్టమైన డిమాండ్‌ను ఇప్పుడు నేను కోరేది. ఇవాళ ఇంకొక అంశం ఏమిటంటే ఆనియన్ రేటు పెరగ్గానే దేశమంతా

గగ్గోలవుతోంది, పార్టీలన్నీ గందర గోళం చేస్తాయి. ఇవాళ ఆనియన్ ధర పడిపోయింది. ఆ విషయంలో మాట్లాడే వ్యక్తి ఒక్కడు లేడే? అదే విధంగా టమోట ధర కిలో పదహారు రూపాయలైతే పత్రికల్లో పతాక శీర్షికలో వస్తుంది. అదే టమోట మదనపల్లెలో అర్థ రూపాయికి కిలో అయితే రోడ్డు మీద పారబోసుకుంటారు. అప్పుడు ఎవరూ పట్టించుకోరే? కోల్డ్ స్టోరేజ్ ఫెసిలిటీ ఏ మాత్రం లేదే? రాష్ట్రంలో రెండు కోట్ల తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల పండ్లు, కూరగాయలు ఉత్పత్తి అవుతుంటే ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల మేరకే కోల్డ్ స్టోరేజ్ ఫెసిలిటీ మనకు ఉన్నది. ప్రభుత్వం దగ్గర దాదాపు జీరో.

మ.12.00

ఈ కోల్డ్ స్టోరేజెస్ ఉన్నది కూడా ప్రధానంగా గుంటూరు జిల్లాలో ఉన్నాయి. గుంటూరు జిల్లాలో మిర్చి పంట కోసం 70 నుండి 80 వరకు కోల్డ్ స్టోరేజీ గోడౌన్స్ ఏర్పాటు చేయగానే మిర్చి పంట స్టెబిలైజ్ అయిపోయింది. ధర పడిపోకుండా రైతుకి రేటు వస్తుంది. వినియోగ దారుడికి రేటు పెరగకుండా ఆగుతుంది, దాని మీద మీకు శ్రద్ధ లేదు. కాబట్టి, ప్యాడీ ఎగుమతుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం సిద్ధపడాలి, కేంద్రాన్ని ఒప్పించి తీరాలి. ఉత్పత్తి పెరుగుతున్నప్పుడు డిమాండు పెరగనప్పుడు, విదేశీ వాణిజ్యం, రాష్ట్రం బయట వాణిజ్యం తప్ప వేరే మార్గమేమిటో చెప్పండి. మీరు రేటు ఇవ్వలేరు, మీకు ఆ శక్తి లేదు. శక్తికి మించి మనం కోరడం కూడా ధర్మం కాదు. ఇక్కడ ఇంత మందికి మీరు రెండు రుపాయలకు కిలో బియ్యం లేక మరొకటి ఇచ్చినప్పుడు, సామాన్యుల అవసరాలను తీర్చినప్పుడు ఇంకొక రూపాయ పెరుగుతుందన్న భయం మీకు అవసరం లేదు. ఈ రోజు అంతర్జాతీయ మార్కెట్‌లో వివిధ కారణాల వలన బ్రహ్మాండమైన రేటు ఉన్నది. పాకిస్థాన్‌లో ఉత్పత్తి లేకపోవడం, మరికొన్ని దేశాలలో ఉత్పత్తి పడిపోవడంచేత, అంతర్జాతీ మార్కెట్లో ఆహారం ధాన్యాల ధరలు బాగున్నప్పుడు, వర్షాలు కురవడం వలన కొన్ని చోట్ల పంటలు దెబ్బతిన్నా కూడా ఇబ్బడిముబ్బడిగా దాదాపు ఆరు కోట్ల టన్నులు బియ్యంగానీ, గోధుమలు గానీ దేశంలో లభిస్తుంటే, మన అవసరాలకు మించి దాదాపుగా రెట్టింపు ధాన్యం దేశంలో లభ్యంగా ఉంటే, ఇప్పుడు ఎగుమతి చేయకపోతే మరెప్పుడు చేయగలం? భారతదేశం మొత్తంలో జమ్ము కాశ్మీర్ రాష్ట్రం నుంచి వ్యవసాయ ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా అపడం లేదు. కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఆపేస్తున్నారు. ఏ రకమైన ఆంక్షలు లేకుండా శాశ్వత ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ నుండి కూడా దేశంలో ఎక్కడైనా ఎప్పుడైనా ఏ ధాన్యాన్నైనా అమ్ముకునే ఏర్పాట్లు చేయండి.

రెండవది, షుగర్‌కేన్ కోసం వెంటనే కమిటీని ఏర్పాటు చేసి, సమావేశపరచి, దయచేసి షుగర్‌కేన్‌కి రూ.2300లకు తగ్గకుండా స్టేట్ అడ్వయిజరీ ప్రైస్‌ని ప్రకటించండి. సహకార ఫ్యాక్టరీలకు డబ్బులు అవసరమైతే రూ.50 కోట్లు ఇచ్చేయండి. రూ.50 కోట్లను ఆదా చేయడం కోసం, చెరకు రైతులకు వేల కోట్ల రూపాయల నష్టం చేయకండి. మూడవది, ఆయిల్ ఫామ్స్‌కి ఆ రేట్లను, రూ.26 కోట్లను వెంటనే ఇచ్చేయండి. పామాయిల్ మీద దిగుమతి సుంకాన్ని వేయండి. ఆ దిగుమతి సుంకం నుంచి వచ్చే ఆదాయాన్ని మన రాయల సీమలో ఉన్న, మన దేశంలో నూనె గింజలను పండించే రైతులకు సబ్సిడీగా ఇవ్వండి. ఇక ఈ దేశం విదేశాల మీద ఆధారపడకుండా రైతులు చూసుకుంటారు. ఈ రోజు విదేశాల నుండి భారతదేశానికి కోటి టన్నుల వరకు అంటే 60 శాతం నుండి 70 శాతం వరకు వంట నూనెలను దిగుమతి చేసుకుంటున్నాం. దానిని ఆపే ఏర్పాట్లను చేయండి. నాలుగవది, ఫ్రూట్స్ వెజిటబుల్స్ విషయంలో కోల్డ్ స్టోరేజీని పెద్ద ఎత్తున ఏర్పాటు చేయండి, ఫుడ్ ప్రాసెసింగును చేపట్టండి. ఫ్రూట్స్ అండ్ విజిటబుల్స్‌ను ఉత్పత్తి చేసే పెద్ద దేశాలలో

మనం రెండవ స్థానంలో ఉన్నాం. కేవలం 2.2 శాతం మాత్రమే ప్రాసెసింగ్ జరుగుతుంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 30 శాతం వృధాగా పోతోంది. ఎలుకలు తినేస్తున్నాయి, కుళ్లిపోతున్నాయి, పారేస్తున్నారు. దేశానికి భయంకరమైన నష్టం జరుగుతోంది. మీరు కోల్డ్ స్టోరేజీని ఏర్పాటు చేయండి, ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటు చేయండి. ఈ రకంగా రైతుల ఆదాయాన్ని పెంచి, వినియోదారుల ధరలను తగ్గించండి. కానీ వినియోగదారుల పేర్లు చెప్పి, అవినీతి అక్రమాల కోసం, పందికొక్కులు తినడం కోసం రైతుకి అన్యాయం చేయడం – ఈ దేశంలో వ్యవసాయ రంగాన్ని గ్రామీణ భారతాన్ని నాశనం చేయడమే అవుతుంది.

శ్రీ గాలి ముదుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, ఎఫ్‌సీఐ వాళ్లు వారి దగ్గర డబ్బు లేదని, కొనుగోళ్లు చేయడం ఆపేశారు. రెండవది, ఎఫ్‌సీఐ గోడౌన్స్ అన్నింటిలో కూడా పాత ధాన్యం నిలువ ఉంది. చెరుకు మద్దతు ధర గురించి కూడా చెప్పారు. ఈ రోజు మన రాష్ట్రంలో తక్కువ ఇస్తున్నారు, ఎంత ఇస్తున్నది చెప్పలేదు, మద్ధతు ధరను ప్రకటించలేదు. మహారాష్ట్రలో రూ.3 వేలు, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలలో రూ.2500 మద్ధతు ధరను ఇస్తుంటే, మన దగ్గర రైతులకు రూ.1800 కూడా ఇవ్వడం లేదు. అలాగే, గాదె వెంకట రెడ్డి గారు మాట్లాడుతూ, 2004లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు యకరానికి కేవలం రూ.500లే ఇచ్చారు, మేము పెంచామని చెప్పారు. ఏమండీ.. ఆ రోజు బడ్జెట్ ఎంత? ఆ రోజు ఉన్న యూరియా ధర ఎంత? ఆ రోజు డీజిల్ ధర ఎంత ఉంది. ఈరోజు ఉన్న బడ్జెట్ ఎంత? ధరలు ఏ విధంగా ఉన్నాయి.

మొట్టమొదట భారతదేశంలో ఇన్‌పుట్ సబ్సిడీ అనే కాన్సెప్ట్‌ను ప్రవేశపెట్టింది చంద్రబాబు నాయుడు గారు. అంతకు ముందు ఇన్‌పుట్ సబ్సిడీ అనేది ఎక్కడా ఏ రాష్ట్రంలో కూడా లేదు. రైతుకు నష్టం జరిగితే నష్టపోవడమే గానీ, ఇన్‌పుట్ సబ్సిడీ అనేది లేదు. అటువంటిది మొట్టమొదటిసారిగా భారతదేశంలో ఇన్‌పుట్ సబ్సిడీ గురించి చెప్పింది చంద్రబాబు నాయుడు గారు. మన రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతుకి నష్టం జరిగిన సందర్భంలో ప్రవేశపెట్టడం జరిగింది. అంతకు ముందు కాంగ్రెస్ వాళ్లు రూలింగ్ చేశారు. ఈ రాష్ట్రంలో గానీ ఇతర రాష్ట్రాలలో గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ, ఎక్కడా ప్రవేశ పెట్టలేదు. ఇన్‌పుట్ సబ్సిడీ అనే కాన్సెప్ట్‌ని తెచ్చింది చంద్రబాబు నాయుడు గార్లైతే, ఈ రోజు తమిళనాడులో హెక్టార్‌కి రూ.10 వేలు ఇస్తున్నారు, మహారాష్ట్రలో రూ.10 వేలు ఇస్తున్నారు, మనం కేవలం రూ.6 వేలే ఇస్తున్నాము. దీనిని గాదె వెంకట రెడ్డి గారు గొప్పగా చెప్పుకుంటున్నారు.

ఈ రోజు ఇన్‌పుట్ సబ్సిడీ ఎంతండి? యకరానికి రూ.200 ఇస్తున్నారు. బ్యాంకు అకౌంటు ఓపెన్ చేయాలంటే రూ.500 కట్టాలి. ప్రభుత్వం ఇచ్చే ఇన్ పుట్ సబ్సిడీని చూస్తుంటే దారుణంగా ఉంది. రెండు వందలు, నూట యాభై రుపాయలు, ముప్పయి రూపాయలు ఆ చెక్కులను అక్కడే ఎమ్మార్వో ఆఫీసుల దగ్గర చించేసి పోతున్నారు. ఏంటండీ ఇది.. మాకు యకరాల కొద్దీ నష్టం జరిగితే, రూ.200, రూ.300 ఇస్తున్నారు. మేము బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయాలంటే రూ.500 నుండి వెయ్యి రూపాయల వరకు అవుతుంది. ఎక్కడ నుంచి తెచ్చి కట్టగలమని రైతులు బాధపడుతున్నారు. ఈ యొక్క తడిసిపోయిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యం, రంగు మారిన ధాన్యం గురించి ముఖ్యమంత్రి గారు ఏదైతే ప్రామిస్ చేశారో, ఆ విధంగా పూర్తిగా కొనుగోలు చేయడంలేదు. రైతులు నష్టపోతున్నారు. దాదాపు 40 లక్షల టన్నులు తడిసిపోయిన ధాన్యం, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యం రైతుల దగ్గర ఉంది, లేదని వెంకట్‌రెడ్డి గారు చెబుతున్నారు. వారిని రమ్మని చెప్పండీ

వెళ్లదాం. అసెంబ్లీ నుండి ఒక కమిటీని పంపించమని చెప్పండి, అన్ని జిల్లాలను, గ్రామాలను తిరగనియ్యండి, తిరిగి ఒక రిపోర్ట్‌ను వారినివ్వనివ్వండి. దాని మీద ప్రభుత్వం పరిశీలన చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇప్పుడే కొంత మంది సభ్యులు చెప్పారు. ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు. దీని మీద కొంచెం సీరియస్‌గా ముఖ్యమంత్రి గారు ఆలోచించి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. పోయిన అసెంబ్లీ సెషన్స్‌లో కూడా ఇదే సబ్జెక్ట్ మీద హౌస్ అడ్జెర్న్ కావడం, ఆ తరువాత నేను నిరవధిక నిరాహారదీక్షను చేపట్టడం, అదే మాదిరి ఫీల్డుకు కూడా వెళ్లి చాలాసార్లు చూడటం, ఈ సంవత్సరంలో ఆరు నెలలు అంటే ఆరు సార్లు ఖరీఫ్ పంట మొత్తం అకాల వర్షాలు పడ్డాయి. అదేమాదిరిగా గవర్నమెంటు కూడా సమాధాన మిచ్చిన సందర్భంలో చాలా పెద్దఎత్తున ఎప్పుడూ జరగని నష్టం జరిగిందని, అనేకమార్లు ఒప్పుకోవడం జరిగింది. అది ఒప్పుకున్న తరువాత ఈ సంవత్సరం మనం ఊహించని విధంగా, గత 30 సంవత్సరాలలో ఎప్పుడూ ఈ విధంగా జరగలేదు. ఒక ప్రక్క అకాల వర్షాలు, మరో ప్రక్క తెగుళ్లు కూడా వచ్చాయి. వేరు శనగ గానీ, శనగలుగానీ, కంది గానీ, మిరప గానీ, అన్ని పంటలకు తెగులొచ్చింది. మీ నియోజక వర్గంలో కూడా పసుపును మీరు చూశారు అధ్యక్షా, మొత్తం కుళ్లిపోయింది. ఒకటి కాదు మొత్తం చాలా భయంకరంగా వరి ధాన్యం గానీ, వేరు శనగ గానీ, పోగాకు గానీ, ప్రత్తిగాని, శనగలు, మిరప, అదేమాదిరిగా కంది ఇంకో ప్రక్క చూస్తే పామాయిల్, చెరకు రైతులందరూ చాలా ఇబ్బందులను అనుభవించారు. ఆ విషయంలో మేం పదే పదే ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేశాం. పదే పదే మేము ఆల్ పార్టీ మీటింగులు కూడా పెట్టుకున్నాం. మేమందరం వెళ్లి డెలిగేషన్ ఇచ్చాం. ముఖ్యమంత్రి గారికైతే మా పార్టీ సభ్యులు ఇటీవల కూడా అసెంబ్లీలో చర్చకు రాలేదనే ఉద్దేశంతో వెంటనే చర్య తీసుకోవాల్సిందిగా కోరుతూ ఒక మెమోరాండాన్ని కూడా సమర్పించారు. మేము అన్ని విధాలుగా ప్రయత్నం చేసినా, ప్రభుత్వం మాత్రం అనుకున్న విధంగా స్పందించడం లేదు. నేను ఇప్పుడు ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే, మొత్తం 40 లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగిందని మీరిచ్చిన సమాధానంలో చెప్పారు. కానీ, దాదాపు ఆ సీజన్‌లో 60 లక్షల యకరాలలో పంటలు దెబ్బతిన్నాయి. గత 50 సంవత్సరాలలో ఎప్పుడూ రానటువంటి నష్టం వచ్చింది. అదే మాదిరిగా వ్యాల్యుయేషన్ కూడా మీరు చేస్తే, ఎంత వ్యాల్యూ వేశారు? అది కూడా ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉంది. కానీ, మా లెక్క ప్రకారం రైతాంగం రూ.3 వేల నుండి రూ. 4 వేల కోట్ల వరకు నష్టపోయారు.

మరో వైపు ఈ సంవత్సరం వచ్చిన దిగుబడిని చూస్తే, ఒక్కొక్క యకరానికి 15 బస్తాలకు తగ్గిపోయింది. మరో ప్రక్క పూర్తిగా పంటంతా కొట్టుకుపోవడం, అదేమాదిరిగా రంగు మారడం, బురదలో కలిసిపోవడం జరిగింది. ఇంకో ప్రక్క మీరు చూస్తే, ఎంత భయంకరమైన పరిస్థితి ఉందంటే, ఏ సీజన్‌లో కూడా ఈ మాదిరిగా జరగలేదు. డిసెంబర్‌లో ఇంత పెద్దఎత్తున వర్షాలొస్తాయని ఎప్పుడూ మనం ఎక్స్‌పెక్ట్ చేయలేదు. డిసెంబర్‌లో పెద్ద ఎత్తున వర్షాలు వచ్చాయి. అదే మాదిరిగా పంట కోసుకొని ఇంటికి తెచ్చుకునే సమయంలో, పంటను కోసి పొలాల్లో పెట్టారు, పొలాల్లో పెట్టిన తరువాత వెంటనే వర్షాలు కురవడం వలన పంట మొత్తం కుళ్లిపోయింది. వేరు శనగ కూడా రెడీగా పంట మొత్తాన్ని పెరికి పెట్టారు. పెరిగి వేసిన కుప్పలన్నీ నాలుగైదు రోజులు తెరపిలేకుండా వర్షాలు కురవడం వలన మొలకొచ్చేసింది. ఒక్క గింజ కూడా ఇంటికొచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఇంకో ప్రక్క పొగాకైతే ఎప్పుడూ ఈ మాదిరిగా జరగలేదు. పొగాకు నర్సరీలు మొత్తం కొట్టుకొని పోయాయి.

మ.12.10

ఈ విధంగా చూస్తే చాలా దారుణంగా పంటలన్నీ నష్టం అయ్యాయి. రైతుల దగ్గర కనీసం నలభై లక్షల మెట్రిక్ టన్నుల రంగు మారిన ధాన్యముంటే ప్రభుత్వం కొనుగోలు చేసింది కేవలం ముప్పై రెండు లక్షల మెట్రిక్ టన్నులని చెప్పారు. మీరు చెప్పిన దాని ప్రకారం పదకొండు నుంచి పన్నెండు లక్షలు ఇచ్చారు. నేను అడిగేదేమిటంటే ప్రభుత్వమే ముప్పై వేల రూపాయలకు కొనే పరిస్థితికి వస్తే బయట దీనిపైన ఎంత ఎక్స్ప్లాయిటేషన్ జరిగిందనే దాని మీద మీరొక్కసారి ఆలోచించాల్సిన అవసరమున్నది.

నేను ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేసేదేమిటంటే గత సంవత్సరం పదిహేను వందల నుంచి పదహారు వందల రూపాయలు బస్తా అమ్మితే ఈ సంవత్సరం బస్తా ఏడు వందల రూపాయలకు కూడా కొనే నాథుడు లేడు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఖర్చులు బాగా పెరిగాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగాయి. ఇంకొక పక్కన ఎరువుల ధరలు పెంచారు. కూలీ రేట్లు పెంచారు. క్రిమి సంహారక మందుల ధరలు పెరిగాయి. ఇన్వెస్ట్మెంటు పెట్టుబడిలో మాత్రం మూడు శాతం కంటే ఎక్కువ పెరిగిపోయింది. సంవత్సరం, సంవత్సరానికి వంద శాతం కంటే ఎక్కువ పెరిగిపోయాయి. ఎంత భయంకరమైన పరిస్థితి అంటే కొంత మంది రైతులు వారు పండించిన పంటలను ఇంటికి కూడా తెచ్చుకోకుండా ఎవరైతే కూలీల కిస్తున్నారో వారు యాభై శాతం, డెబ్బై శాతం కూడా వాళ్లకు కాంట్రాక్ట్ ఇచ్చే పరిస్థితి వచ్చింది. పత్తి మరియు ఇతర రకాలైన పంటలకు కనీసం కోసిన దానికి ఖర్చుకు కూడా రాకుండా ఉంటే రైతు ఏదో ఒకటి చేయాలి కాబట్టి చేసే పరిస్థితికి వచ్చారు.

అయితే మీరు చెప్పిన దాని ప్రకారం రైస్ మిల్లర్స్ కొన్నారన్నారు. వారు కేవలం రూ. 450 /- కి కొన్నారు, రూ. 700/- లకు కొన్నారు. గ్రామాలలో రైతుల దగ్గర మూడు సంవత్సరాల స్టాక్ నిల్వ ఉన్నది. కావాలంటే మీకు చూపిస్తాను. ఒక్క కారంచేడు, దాని పక్కన ఉన్న రెండు మూడు గ్రామాలలోనే పది లక్షల బస్తాల ధాన్యం స్టాక్ ఉన్నది. ఈ సంవత్సరం వచ్చిన ధాన్యాన్ని మళ్లీ పురులలో కట్టి స్టాక్ పెట్టుకునే పరిస్థితికి వచ్చారు. గత సంవత్సరం ఒక బస్తా పదిహేను వందల రూపాయలు అమ్మితే ఈసారి పెట్టుబడులు డబల్ పెరిగిన తర్వాత అదే ధాన్యాన్ని బస్తాకు ఏడు వందల రూపాయలకు అమ్ముకోవాలంటే ఎంత బాధ ఉంటుందనేది మీరు ఒకసారి ఆలోచించుకోవాల్సిన అవసరమున్నది. మీరు కేంద్రంతో మాట్లాడి ఎగుమతులకు కూడా అనుమతినిప్పించమని అన్ని పార్టీల నాయకులం మిమ్మల్ని కోరాం. పంజాబ్ రాష్ట్రంలో కొన్ని రకాల ధాన్యాలను ఎగుమతులకు అనుమతించారు. మన దగ్గర కూడా అంతకంటే మెరుగైన ధాన్యం ఉన్నది. దీనికి ఎక్స్పోర్ట్స్ పర్మిషన్ ఇవ్వమని అడిగితే ఇంతవరకు ఇవ్వలేదు గనుక రేట్లు పెరిగే పరిస్థితి లేదు. అంటే మీరు ధాన్యం కొనరు, ఎగుమతులకు పర్మీషన్లు ఇవ్వరు, రైతు మాత్రం ఇబ్బంది పడాలి. నేను రాజకీయాలు మాట్లాడటం లేదు.

జయ ప్రకాష్ నారాయణ్ గారు చెప్పినట్లుగా ప్రపంచ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని డీజిల్ ధరలు పెంచుతున్నారు. ప్రపంచ మార్కెట్లో ఎరువులకు కావలసిన ముడి సరుకుల ధరలు పెరిగాయని ఎరువుల ధరలు పెంచుతున్నారు. రైతుకు పెట్టుబడులు పెరిగిన తర్వాత అదే రైతు తాను పండించిన ధాన్యం అమ్ముకోవాలంటే ఎగుమతులకు పర్మిషన్ ఇవ్వడం లేదు. అంటే ఎప్పుడైతే ధరలు పెరుగుతాయో అప్పుడు మీరు కావాలని ఎక్స్పోర్ట్స్ బ్యాన్ చేస్తున్నారు. అదే ధరలు తగ్గితే మాత్రం దిగుమతులు చేస్తున్నారు. ఎగుమతులు, దిగుమతుల విషయంలో రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారు తప్ప ఇంకొకటి మాత్రం కాదు.

స్వామినాథన్ గారి కమిటీని వేశారు. మీరు కూడా రెండు మూడు చెన్నారెడ్డి కమిషన్‌లను వేశారు. ఏ కమిటీ అయినా ఇంతవరకు రెకమండేషన్‌లకు నోచుకున్నదా అని నేను అడుగుతున్నాను. స్వామినాథన్ గారు వారి రిపోర్టులో చెప్పిన దాని ప్రకారం ఏవైతే వ్యవసాయం ఖర్చులు మొత్తం క్యాలిక్యులేట్ చేసుకుని, రైతు కూలీ గాని కౌలుదారు గాని మొత్తం క్యాలిక్యులేట్ చేసుకుని యాభై శాతం లాభం వస్తే తప్ప రైతులు వ్యవసాయం చేసే పరిస్థితిలో ఉండరని చాలా స్పష్టంగా చెప్పారు. ఈ సంవత్సరం ఇంకొక భయంకరమైన పరిస్థితి ఏమిటంటే రైతే కాదు రైతు కూలీ, కౌలు దారులు మీ నియోజకవర్గంలో కూడా చాలా మంది ఉన్నారు కాబట్టి మీకు కూడా తెలుసు. కౌలుదారులైతే పదివేల రూపాయలు పదిహేను బస్తాల ధాన్యానికిస్తే, కొన్ని దిక్కుల్లో ఇరవై వేల రూపాయలిస్తున్నారు. వాణిజ్య పంటలు వేస్తే కౌలుకు ఒప్పుకున్నారు, కౌలు డబ్బులిచ్చారు. కౌలుదారులంతా మొత్తం యస్.సి,యస్.టి,బి.సిలు, ఆర్థికంగా వెనుకబడి భూములు లేని పేద ప్రజలే ఉన్నారు. వాళ్లు పెట్టుబడి పెట్టారు, పంట చేతికొచ్చే సమయం వచ్చింది. కౌలుదారులు డబ్బులిచ్చారు కానీ ఈ రోజు కౌలుదారుని పరిస్థితి చూస్తే ఒక్కొక్క కౌలుదారునికి అయిదు లక్షల రూపాయల నుంచి పది లక్షల రూపాయల అప్పు చేసే పరిస్థితి ఏర్పడింది. ఒక పక్కన రైస్ మిల్లర్స్ కొనలేదు. కొన్ని రోజులు రైస్ మిల్లర్స్‌తో స్టేక్ పెరిగింది. దానివల్ల కూడా బాగా నష్టపోయారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ చూస్తే మొత్తం 57 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పుడు FCI కొనాలి. లెవీ కోసం 57 లక్షల మెట్రిక్ టన్నులు మార్చి లోపల కొనాలంటే మీరిప్పటి వరకు కొనింది 24 లక్షల మెట్రిక్ టన్నులు. ముఖ్యమంత్రి గారు ఇంపేషెంటుగా కనిపిస్తున్నారు. ఎందుకంటే ఆయన ఇంపేషెంట్ కాదు రాష్ట్రంలోని రైతాంగమంతా చాలా ఇంపేషెంట్లుగా ఉన్నారు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

MR.DEPUTY SPEAKER:Yes, leave it at that.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః పంజాబులో పండించిన గోధుమలను తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్ గోడౌన్‌లలో పెట్టారు. అవి వెకేట్ చేయించమని మనందరం మాట్లాడాము. వాటికి రేట్స్ వస్తున్నాయి లేదంటే ఉప్పుడు బియ్యం ఉన్నాయి, వేరే దగ్గరికి పంపిస్తామన్నారు కానీ ఇంతవరకు పంపించే పరిస్థితి లేదు. ఇటీవల అన్ని గోడౌన్స్ ఫుల్ అయ్యాయి. గోడౌన్స్‌ను వెకేట్ చేసే పరిస్థితులు లేవు. గోడౌన్స్‌లో స్పేస్ లేదు కాబట్టి FCI గాని రైస్ మిల్లర్స్ గాని తీసుకునే పరిస్థితులు లేవు. ఆ రేట్స్ కూడా చూసినట్లైతే రోజుకు పది వస్తాయని నెలకు మూడు వందలు వస్తాయనుకుంటే మొదటి పదిహేను రోజుల కాలంలో ఇరవై వచ్చే పరిస్థితి వచ్చింది. 10.02.2011 రోజున FCI వారు మా దగ్గర డబ్బులు లేవు, కొనుగోలు నిలిపివేయమని ఆర్డర్స్ ఇచ్చారు. దాని వల్ల మళ్లీ పూర్తిగా ధరలు పడిపోయే పరిస్థితి వచ్చింది. నేను ముఖ్యమంత్రి గారిని మరియు మంత్రులను అడిగేదేమిటంటే ఈ రోజు వేరే రాష్ట్రాలలో మీరిచ్చిన ఆర్డర్స్‌లో నార్మ్స్‌ను ఎగ్జెంప్ట్ చేయడం చూస్తే 2010-11 సంవత్సరంలో చెడిపోయిన, రంగుమారిన, మొలకెత్తిన, పురుగులు తిన్న గింజలకు మీరిచ్చిన ఎగ్జెంప్షన్ 4%. 2004 సంవత్సరంలో ఇదే FCI తో మేం కన్విన్స్ చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని మెప్పించి తీసుకొచ్చింది దెబ్బతిన్న గింజలకు 4%, రంగు మారిన గింజలకు 10%, మొలకెత్తిన గింజలకు 10%. మొత్తం ఇరవై నాలుగు శాతం ఆ రోజు తీసుకొచ్చి అమలు చేసినట్లుగా సంబంధిత జి.ఓ కూడా మీ దగ్గర ఉన్నది. లేదంటే నా దగ్గర ఉన్నది పంపిస్తాను. పూర్తిగా తయారు గాని కుదించిన వంకర గింజలకు 3% మీరిస్తే మేము 6% ఇచ్చాము. అదే విధంగా తేమ గరిష్ట శాతం 17% మీరిచ్చారు. మేం 18% ఇచ్చాం. In Tamil Nadu the maximum limit in respect of moisture content in paddy, grains is allowed upto 20% among the existing norms of 17%. పక్క రాష్ట్రంలో 20% వాళ్లకిచ్చి అదే కేంద్ర ప్రభుత్వం

అదే FCI మనకు 17% ఇచ్చారంటే ఏ విధంగా జస్టిఫై చేస్తామనేది మీరే ఆలోచించాల్సిన అవసరమున్నది. వేరే రాష్ట్రాలకిచ్చినంత కూడా మనం ఎందుకు సాధించలేకపోయామనేది మీరు ఒక్కసారి ఆలోచించాలి. ఈ రోజు మీరు 7% పెట్టారు. అదే పంజాబ్‌కైతే 10% రంగు మారిన ధాన్యానికి ఇచ్చారు. అక్కడ ఇచ్చినంత కూడా మనం రాష్ట్రంలో తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది. పంజాబ్‌లో అయితే వాళ్లకు కూడా ఇదే జి.ఓ ఇచ్చారు. ఒక్క తమిళనాడుకే కాకుండా పంజాబ్‌కు కూడా 20% ఇచ్చారు. ఈ విధంగా మీరు చూస్తే ఇంకొక పక్కన దెబ్బతిన్న రంగు మారిన ధాన్యానికి కూడా పంజాబ్‌లో 10% ఇచ్చారు. అంటే మన రాష్ట్రానికి తక్కువ ఇస్తున్నారు, ఇతర రాష్ట్రాలకు ఎక్కువ ఇస్తున్నారంటే మంత్రులు ఫెయిల్ అయ్యారా లేదంటే గవర్నమెంటు ఫెయిల్ అయిందా? లేదంటే కేంద్రమే వివక్ష చూపిస్తున్నదా? మన రాష్ట్రం నుంచి 33 మంది ఎంపీలను గెలిపించారు. ప్రస్తుతం 32 మంది ఎంపీలున్నారు. 32 మంది ఎంపీలుండి కనీసం రాష్ట్ర రైతాంగానికి న్యాయం చేయలేకపోతే ఏ విధంగా సమర్థిస్తారో మీరే చెప్పాల్సిన అవసరమున్నది. పంజాబ్ రాష్ట్రంలో మొత్తం ప్రకాశ్ సింగ్ బాదల్ 19 వేల కోట్ల రూపాయలు ఓవర్ డ్రాఫ్ట్‌ను RBI నుంచి తీసుకున్నారు. మొత్తం కొనుగోళ్లు 72 గంటలలో చెక్కులు కూడా ఇస్తున్నారు.

మ. 12.20

ఒక ప్రక్కన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై వివక్షత చూపించింది. ఈ రోజున పంజాబ్ రాష్ట్రంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి గారైన శ్రీ ప్రకాష్ సింగ్ బాదల్ గారు 19,000 కోట్ల రూపాయలను ఆర్.బి.ఐ. నుంచి ఓవర్ డ్రాఫ్ట్‌ను తీస్తున్నాడు. మొత్తం కొనుగోళ్ల మీద డెభై రెండు గంటల్లో చెక్కులను కూడా రైతులకు నేరుగా ఇస్తున్నారు. ఎంత ధాన్యం పండించినా ఆ ధాన్యాన్ని ఎం.ఎస్.పి. ఇచ్చి రైతుల వద్ద నుండి కొని అవసరమైతే డబ్బులు బారో చేసి నష్టం వస్తే మళ్లీ తీసుకునే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, 2003వ సంవత్సరంలో అంటే ఎన్నికల కంటే ముందు చూసినట్లైతే, డిశెంబర్‌లో ఇదే మాదిరిగా హెవీ రైన్స్ వచ్చినప్పుడు ఆనాటి ప్రభుత్వం జి.వో. విడుదల చేసింది. ఆ జి.వో.ను ఈ నాటి ప్రభుత్వానికి మేము చూపించాం. ఆ రోజున అధికార యంత్రాంగం మా దృష్టికి తీసుకువచ్చింది. వాళ్లన్నది ఒకే మాట. ఏమిటంటే, సార్, ఈ బియ్యం కొనలేమని, ఈ ధాన్యాన్ని కొంటే బాతులు కూడా తినవని చెప్పి చాలా స్పష్టంగా చెప్పారు. అయితే నేను ఒక మాట వాళ్లకు చెప్పాను. ఏమిటంటే, రైతాంగం నష్టాల్లో ఉంది కాబట్టి ధాన్యాన్ని కొనాల్సిందేనని, మీరు ఏమి చేస్తారో నాకనవసరమని, తప్పనిసరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయమని చాలా స్పష్టంగా ఆదేశాలిచ్చాం. ఫైనల్‌గా చూస్తే, ఆ రోజు కొన్న ధాన్యానికి నష్టం రాలేదు. బ్యాలెన్స్ అయింది. అదే మాదిరిగా ఒకసారి కొనుగోలు విషయంలో ఎఫ్.సి.ఐ. మొండికేస్తే, మేము కొనమంటే, ప్రభుత్వం సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా, అదే మాదిరిగా మన డిపార్టుమెంట్స్ అన్నింటిని ఏర్పాటు చేసి, ఎఫ్.సి.ఐ.ని ఏర్పాటు చేసి 600 కొనుగోలు సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసి రాష్ట్రం మొత్తం ధాన్యాన్ని కొనిచ్చాం. ఆ విధంగా వత్తిడి తీసుకువచ్చాం. మళ్లీ అదంతా కావాలంటే ఎఫ్.సి.ఐ.కి ఇచ్చే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ఈరోజున దేశంలోని తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో రైతులకు బోనస్ ఇచ్చారు. 200/- రూపాయలు ఒక మెట్రిక్ టన్ను వరి ధాన్యానికి బోనస్ ఇచ్చిన పరిస్థితి అక్కడ వచ్చింది. మనం మన రాష్ట్రంలో ఎందుకు ఆ విధంగా బోనస్‌ను రైతాంగానికి ఇవ్వకూడదని ముఖ్యమంత్రి గారిని నేనడుగుతున్నాను. ఈ సంవత్సరం రైతాంగం పూర్తిగా నష్టపోయింది. గతంలో మేము సభలో గట్టిగా మాట్లాడితే, ముఖ్యమంత్రి గారు

పాత బకాయిలేమైతే ఉన్నాయో, వాటిని ఇన్‌పుట్ సబ్సిడీకి రిలీజ్ చేశారు. తమిళనాడు రాష్ట్రంలో పది వేల రూపాయలను ఇస్తున్నారని, ఆ విధంగా పది వేలు, ఇరవై వేల రూపాయల చొప్పున ఇవ్వమని ప్రభుత్వాన్ని మేము అడగడం జరిగింది. ముగ్గురు సభ్యులు ఎవరైతే ఉన్నారో వారితో కేంద్రంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీని హర్యానా రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో కేంద్రం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ హెక్టారుకు 25,000/- రూపాయల చొప్పున రైతులకు ఇవ్వాలని కేంద్రానికి సిఫారస్ చేస్తూ, మినిమమ్ అంత ఇస్తే తప్ప నష్టపరిహారం రాదని, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని కేంద్రానికి రెకమెండ్ చేసింది. ఆ విషయంలో కమిటీ సిఫారస్‌లను అమలు చేయమని ప్రభుత్వాన్ని మేము కోరాం. ఆ విషయంలో 6,000/-ల చొప్పున హెక్టారుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇవ్వడం జరిగింది. మళ్లీ దాంట్లో కూడా డిస్‌క్రిమినేషన్ పెట్టారు. ఏమిటంటే, డిశెంబర్ మాసంలో కురిసిన వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు 6,000/- రూపాయల చొప్పున హెక్టారుకు ఇచ్చే ఏర్పాటు చేసి, అదే ఖరీఫ్‌లో పంట దెబ్బ తింటే 4,000/- రూపాయల చొప్పున హెక్టారుకు ఇచ్చే విధంగా ఏర్పాటు చేశారు. ఇదెక్కడ వివక్షత అధ్యక్షా. ఒకే సీజన్, అదే పంట, అదే రైతు. అట్లాంటప్పుడు డిశెంబర్ మాసానికి ఒక రేటు, ముందు మాసానికి ఒక రేటు ఇవ్వడమనేది ఎంత అన్యాయమో మీరే ఒక సారి ఆలోచన చేయాల్సిన అవసరముంది అధ్యక్షా.

ఇంకో వైపు ఈ రోజున తమిళనాడు రాష్ట్రంలో అయితే చాలా స్పష్టంగా ఈ ధాన్యానికి ఎగ్జమ్షన్స్ ఇవ్వడం, అదే మాదిరిగా రంగు మారిన ధాన్యానికి కూడా ఇవ్వడం, వాళ్లు కొనడం మొత్తం చేశారు. నేను మీ ద్వారా అడుగుతున్నదేమిటంటే, ముఖ్యమంత్రి గారిని మేము చాలా పర్యాయాలు అడగడం జరిగింది. కనీసం ఈ ప్రభుత్వానికి కొంచమైనా కనికరం ఉండాలి. ఈ రోజు రైతాంగం చాలా దెబ్బ తినింది. అది మామూలు దెబ్బ కాదు, కోలుకోలేని దెబ్బ తినింది. ఏ రైతు దగ్గరకు వెళ్లినా సరే, వాళ్ల కళ్ల వెంట కన్నీరు తప్ప ఇంకొకటి లేదు. ఆడవాళ్ల విషయానికొస్తే, వాళ్ల మెడలో ఉన్న బంగారపు పుస్తెలను తీసుకుపోయి తాకట్టు పెట్టగా వచ్చిన డబ్బును తీసుకువచ్చి పంటపై పెట్టుబడిగా పెట్టారు. ఈ నాడు వారిని కూడా పలకరించే పరిస్థితి లేదు. రాష్ట్రంలో చాలా భయంకరమైనటువంటి పరిస్థితి ఉన్నది.

( సభ్యులు, శ్రీ గాదె వెంకట రెడ్డి "అలా మాట్లాడడం చాలా అన్యాయం" అని అన్నారు).

వెంకట రెడ్డి గారూ నేను మాట్లాడేది అన్యాయమైతే, మనం క్షేత్ర స్థాయికి పోదాం. వెంకట రెడ్డి గారూ మీరు ఉంటే ఆనందంగా ఉండొచ్చు గానీ, రైతాంగం అయితే ఆనందంగా లేరు. దయచేసి మీరు అర్థం చేసుకోండి. నేను మీతో ఆర్గ్యు చేయడానికి కూడా సిద్ధంగా లేను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు ప్లీజ్ కంక్లూడ్..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఈ రోజున ఒక విపత్తు గత ముప్పై సంవత్సరాల్లో రానిది రాష్ట్రంలో సంభవించింది. రైతాంగం చాలా కష్టాల్లో ఉంది.

(ట్రెజరీ బెంచీల వైపు నుంచి '' ఆడవాళ్లు బంగారు పుస్తెలను తాకట్టు పెట్టడం అనేటటువంటిది జరగలేదు '' అని ఒక గౌరవ సభ్యుడు అన్నారు).

అవునయ్యా, బంగారు పుస్తెలను కూడా ఆడవాళ్లు తాకట్టు పెట్టారు. కావాలంటే మీరు రండి నేను చూపిస్తాను. మీరు గ్రామాల్లోకి పోతే వాళ్ల బాధలు తెలుస్తాయి.

MR. DEPUTY SPEAKER: Chandra Babu Naidu garu..... Let us not deviate...

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంత పెద్ద విపత్తు రాష్ట్రంలో సంభవించినప్పుడు, మామూలుగా ఎవరూ దాన్ని ఆదుకునే పరిస్థితి ఉండదు. ప్రభుత్వమే ఆదుకోవడానికి ముందుకు రావాలి. దానికి తోడు మళ్లీ అదనంగా ఈ మధ్యే ఆదిలాబాద్, కరీంనగర్, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాల్లో సుడిగాలి వచ్చి, అకాల వర్షాలు కురిసిన కారణాన ఉండే మామిడి మరియు మిగిలిన పంటలు కూడా నేలపాలైనాయి. అంటే రైతుకు దెబ్బ మీద దెబ్బ పడుతోంది. అయితే ఈనాడు ఇటువంటి విపత్కర పరిస్థితులు రైతాంగానికి ఎదురైనప్పుడు ప్రభుత్వం చొరవ తీసుకుని ముందుకు రావాల్సి ఉంటుంది. ఎన్నో పర్యాయాలు ఇక్కడ సభలో వ్యవసాయంపై చర్చించాం. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించి ఈ నాడు రాష్ట్రంలో జరిగిన పంట నష్టాన్ని నేషనల్ కెలామిటి క్రింద డిక్లేర్ చేయించమని మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాం. మీతో పాటు మేము కూడా కేంద్రం వద్దకు వస్తామని చెప్పాం. అందరం కూడా వెళ్లి జరిగిన పంట నష్టాన్ని, రైతులు పడిన కష్టాన్ని మీరు కొంత వరకు, కేంద్రం కొంత వరకు నేషనల్ కెలామిటి క్రింద పరిగణించి రైతాంగాన్ని ఆదుకుంటే కొంత వరకు న్యాయం జరిగేది. కానీ అలా జరగలేదు. ఆ విషయంలో ఇప్పటికైనా ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలని నేను మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అలాగే దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ హెక్టారుకు పది వేల రూపాయల చొప్పున ఇస్తుంటే, ఇక్కడ మన రాష్ట్రంలో ఆరు వేల రూపాయలు హెక్టారుకు ప్రభుత్వం ఇస్తోంది.

MR.DEPUTY SPEAKER: You are repeating the same thing.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: కానీ, మేము హెక్టారుకు 25,000/- రూపాయల చొప్పున రైతాంగానికి ఇవ్వమని కోరుతున్నాం. అదే విధంగా ఉల్లి, పొగాకు తదితర పంటలు కూడా పూర్తిగా పోయాయి. వాటికి 15,000/- రూపాయల చొప్పున, అదే మాదిరిగా పండ్ల తోటలకు 12,500/- రూపాయల చొప్పున రైతులకు ఇవ్వమని కోరాం. దయచేసి ఆ దిశగా మీరు ఆలోచించి ఇప్పించండి. అలాగే కౌలు రైతులకు పరిహారం నేరుగా ఇవ్వాలి. ఈ విషయం మళ్లీ సభలో చర్చకు వస్తుందో, రాదో అనే ఉద్దేశంతో మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాం. అదే విధంగా దేవాలయ భూములుంటే కౌలును ఎగ్జంప్ట్ చేయమని కూడా మేము ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాం. ఎందుకంటే వాటి మీద కూడా ఈ నాడు ప్రభుత్వం వసూలు చేసే పరిస్థితికి వస్తోంది.

ఈ రోజున రంగు మారిన ధాన్యాన్ని చాలా వరకు రైతాంగం అమ్ముకుంది. కొంత వరకు పంటను నేలపాలు చేశారు. మొత్తానికి జరిగేదేదో జరిగింది. రైతుల దగ్గర ధాన్యం చాలా ఉంది. నేను ఒకటే ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఏమిటంటే, గత సంవత్సరం రేటు ఎట్లా ఉందో, కనీసం మీరు ఎక్స్‌పోర్ట్సైనా తెప్పించండి, లేకపోతే రేటును పెంచి ఎం.ఎస్.పి. ధర ప్రకారం మీరు ఇచ్చే మార్గాన్ని ఆలోచించండి. ప్రొక్యూర్ చేయాల్సిన అవసరముంది. ఆ దిశగా కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఈ సంవత్సరం కనీసం ఎగ్జమ్షన్ క్రింద క్వింటాలు ధాన్యానికి రెండు వందల రూపాయల చొప్పున ఎకరాకు నాలుగు నుంచి ఐదు వేల రూపాయల

చొప్పున రైతాంగానికి పంట నష్టం క్రింద  ప్రభుత్వం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోండి. నష్టం లేదు. రైతాంగం చాలా ఇబ్బందుల్లో ఉంది. ఆ విధంగా నష్ట పరిహారం ఇచ్చినట్లైతే కొంత వరకైనా పరిస్థితి బాగుపడి కోలుకునే పరిస్థితికి వస్తుంది. ఇప్పటికైనా ఒక నిర్దిష్టమైన టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌ను నిర్ణయించుకుని, గోడౌన్స్‌లో ఉండే ధాన్యాన్ని బయటకు తీసి ఇతర రాష్ట్రాలకు పంపించడం, ఉప్పుడు బియ్యం ఉంటే  బయటకు పంపించడం, అదే మాదిరిగా గోధుమలుంటే వాటిని కూడా తిరిగి  పంపించాల్సిన అవసరముంది. అదే విధంగా పత్తి పంట కూడా రైతు దగ్గర ఉంటే ధర లేదు, తీరా రైతు దగ్గర నుంచి వెళ్లిన తరువాత రేటు వచ్చే పరిస్థితి వచ్చింది. అలాగే చెరకు రైతు పరిస్థితి అయితే అతి దారుణంగా ఉంది. పోయిన సంవత్సరం ఉన్న ధర కూడా కనీసం ఈ సంవత్సరం రావడం లేదు. వాళ్ల విషయంలో ప్రభుత్వం ఎందుకు ఎస్.ఎ.పి. (State Advisory Price) ఇవ్వడం లేదో నాకైతే అర్థం కావడం లేదు.  ఇవ్వడానికి ఏమి కష్టమో నాకు తెలియడం లేదు. మీరు స్టేట్ అడ్వయిజరీ ప్రైస్‌ను డిక్లేర్ చేయండి. రైతులను పే చేయమని ఇన్‌సిస్ట్ చేయండి. ఇప్పుడే డా.జయప్రకాష్ నారాయణ్ గారు ప్రభుత్వానికి చెప్పారు. ఆ విషయంలో ఎందుకు మనం గట్టిగా మాట్లాడలేకపోతున్నాం? పోయిన సంవత్సరం కనీసం 2,000/-, 2,100/- రూపాయలిస్తే, ఈ సంవత్సరం దాన్ని 1,700/-, 1,600/- రూపాయలిచ్చే పరిస్థితికి ప్రభుత్వం వచ్చింది. అందుకే ఇప్పుడైనా సరే, ప్రభుత్వం తరపున  సుగర్‌కేన్ కైతే 2,500/- రూపాయలను ఎస్.ఎ.పి. క్రింద ఫిక్స్ చేయండి, అదే మాదిరి కటింగ్ మరియు ట్రాన్స్‌పోర్ట్ చార్జీల క్రింద అదనంగా  కొంత మొత్తాన్ని నిర్ణయించండి, అలాగే ప్రభుత్వం పామాయిల్‌కైతే 75 కోట్ల రూపాయల అప్పు ఉంది. దాన్ని కూడా ఫైనలైజ్ చేయండి.

అలాగే సుబాబులైతే అధ్యక్షా, ఎప్పుడో ఒక మార్కెట్ యార్డ్‌లో సబ్ సెంటర్స్‌ను  ఏర్పాటు చేసి ప్రొక్యూర్ చేస్తే, మొత్తానికి కొనే నాథుడే లేక రైతులు అవస్థలు పడుతున్నారు. సుబాబులకు 2,500/- రూపాయలిప్పించండి. శనగలు కనీసం మూడు సంవత్సరాల నుంచి కోల్డ్ స్టోరేజ్‌లో, గోడౌన్స్‌లో ఉంచుకొని బాధ పడుతున్నారు. దాన్ని కూడా మీరు ప్రొక్యూర్ చేయడం గానీ, బయటకు పంపించే మార్గాన్ని అన్వేషించండి. పొగాకు రైతు పూర్తిగా నష్టపోయాడు. దాన్ని ఎగ్జంప్ట్ చేసి వాళ్లకు 30,000/- రూపాయలను మీరు బ్యారల్ లోన్స్ ఇచ్చారు.  అవి కూడా మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ రోజు మేమడిగినటువంటి అన్ని విషయాలను మీరు  దృష్టిలో ఉంచుకోవాలి.  పంట బీమా పథకం ఉంది. ఇంతకు ముందు మిత్రులు చాలా మంది చెప్పారు. ఆ విషయంలో రైతుకు ఎక్కడైనా రాష్ట్రంలో బెనిఫిట్ వస్తుందా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.  ఏ రైతుకు బెనిఫిట్  రావడం లేదు. బెనిఫిట్ వచ్చేది కేవలం ఇన్సూరెన్స్ కంపెనీలకే.  అంతే తప్ప ఏ రైతుకు బెనిఫిట్ రావడం లేదు. నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ఏమిటంటే, అలాంటి పాలసీని మీరు సమీక్షించండి. మీరు ఇన్‌సిస్ట్ చేయండి. ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుని రైతాంగానికి ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చూడండి.  ఏదైతే క్రాప్ కటింగ్ ఎక్స్‌పెరి మెంట్స్ ఉన్నాయో, వీళ్ల ఇష్టం ప్రకారం వీళ్లు చేయించుకోవడం, టైమ్ కూడా మెయింటైన్ చేయకపోవడం, రైతుకు కూడా  రికార్డు లేకుండా పోవడం, ఫైనల్‌గా ఇస్తే తీసుకోకుండా పోయే పరిస్థితి వస్తోంది. దీన్ని ట్రాన్స్‌పరెంట్‌గా చేయాల్సిన అవసరముంది.  అదే మాదిరిగా వ్యవసాయ ఉత్పత్తుల మీద వ్యాట్‌ను తీసివేయండి. ఇప్పటికైనా సరే బియ్యం తదితర వాటిపైన వ్యాట్‌ను తీసివేస్తే, కొంత వరకైనా  రేటు పెరిగే అవకాశం ఉంటుంది.

ఇంకో వైపు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి వర్తింపజేయండి. అది అంత పెద్ద కష్టం కాదు. మేము కూడా కేంద్రానికి చెప్పాం. ఇలాంటి చాలా సమస్యలు ఉన్నాయి. దయచేసి ముఖ్యమంత్రి గారిని మేము కోరేదేమిటంటే, ఒకటి, రెండు పర్యాయాలు వారు స్టేట్‌మెంట్లిచ్చారు. కానీ కేవలం అవి స్టేట్‌మెంట్లకే పరిమితమయ్యాయి. వారు ఢిల్లీకి వెళ్లి నప్పుడు కూడా చెప్పామని చెప్పారు. ఈ రోజు నెల్లూరు వరి ఉంది. దీని పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇప్పటికీ కూడా రైతుల వద్ద స్టాక్ ఉంది. మొత్తం పంట అంతా పోయింది. అది మీరే తప్పు చేశార ని ఆనాటి అగ్రికల్చర్ మినిస్టర్ గారు కూడా ఒప్పుకున్నారు. మేమే సీజన్‌ను గురించి చెప్పలేకపోయాం, దాని వల్ల పంట వేశారు, నష్టపోయారని వారు చెప్పారు. ఆ విధంగా పంట నష్టం జరిగినప్పుడు, ఈ రోజు రాష్ట్ర రైతాంగం చాలా కష్టాల్లో, నష్టాల్లో ఉన్నారు. పట్టుదలకు పోవద్దండి. సభలో ప్రతిపక్షాలు అడిగారని మీరు కావాలని రైతులకు అన్యాయం చేయకండి. ఆ క్రెడిట్ మీరే తీసుకోండి. ముందుకు రండి. మీరు రమ్మంటే మేము కూడా ఢిల్లీకి వస్తాం. అందరం కల్సి వెళ్దాం. కేంద్రాన్ని మీరు ఒప్పించండి. రాష్ట్రంలో ఉండే రైతాంగానికి మనో ధైర్యాన్ని కల్పించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉంది. రైతాంగం చాలా దిగాలుగా ఉంది. రైతులు, కౌలుదారులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. దయచేసి ముఖ్యమంత్రి గారిని ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. అలాగే మంత్రి మండలిని, కాంగ్రెస్ నాయకులను కూడా ఆలోచన చేయమని కోరుతున్నాను. నేను కూడా రాజకీయాల్లో 32 సంవత్సరాల నుంచి ఉన్నాను గానీ ఎప్పుడు చూడలేదు. అంటే ఇంత కష్టం రాష్ట్ర రైతాంగానికి ఏనాడూ కల్గలేదు. అంత భయంకరమైనటువంటి పరిస్థితులున్నాయి. దానికి నేను చెప్పడమే కాదు. మీ నియోజక వర్గమే ఒక ఉదాహరణ మాత్రమే. ఈ విధంగా రాష్ట్ర రైతాంగం ఒక ప్రాంతం అని కాదు, ఒక జిల్లా అని కాదు, మొత్తం రాష్ట్రంలోని అన్ని మండలాల్లో అన్ని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దయచేసి ఆలోచించండి. రైతాంగాన్ని ఆదుకోవడానికి మీరు ముందుకు రండి. మేము మీకు పూర్తిగా సహకరించడానికి ముందుంటాం. మీరు ఏమి చెబితే ఆ విధంగానే చేయడానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం. దయచేసి రైతాంగం సమస్యలపైన పాజిటివ్ స్పందన ఇవ్వాల్సిందిగాను, రైతాంగాన్ని ఆదుకునే రీతిలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మరొక సారి ప్రభుత్వాన్ని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY SPEAKER: Yes... Minister garu.

మ.12.30

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు పెద్దలు చంద్రబాబు నాయుడు గారు, బ్రాహ్మణయ్య గారు, రాంకోటయ్య గారు, శ్రీమతి వనిత గారు, నరేంద్ర కుమార్ గారు, గాదె వెంకట్ రెడ్డి గారు, రంగారెడ్డి గారు, జయ ప్రకాష్ నారాయణ్ గారు, ముద్దు కృష్ణమ నాయుడు గారు ఈ చర్చలో పాల్గొనడం, అదే విధంగా మా పార్టీకి సంబంధించిన సభ్యులు కూడా ఈ చర్చలో పాల్గొనాలని ప్రత్యేకించి మా సహచర మంత్రివర్య సోదరులు ఆయా జిల్లాలకు సంబంధించిన ధాన్య సేకరణ విషయంలో ప్రో యాక్టివ్‌గా పని చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చేసే భాగంలో ఉన్నారు. వారందరు కూడా ఈ చర్చలో పాల్గొనాలని ఆలోచన చేసినప్పటికీ మీరు సమయం ఇవ్వలేదు. ఇది ఒక మంచి సుదీర్ఘమైన చర్చ. ముఖ్యమంత్రి గారు కూడా ప్రత్యేకంగా రైతుల విషయం గురించి చర్చ జరుగుతున్న సమయంలో ఇక్కడ ఉన్నారు, ఇది రైతుల పక్షపాత ప్రభుత్వమని చెప్పుకోడం మాటల వరకే కాదు చేతలలో కూడా చూపెడుతూ ముందుకు పోతున్నది. ఏది ఏమైనప్పటికీ గౌరవ సభ్యులు రైతులకు సంబంధించిన అనేక విషయాలపై మాట్లాడటం జరిగింది.

ప్రధానంగా రంగుమారిన ధాన్యం గురించి చర్చకు వెళ్లే ముందు పామాయిల్ విషయంలో రైతులకు రావలసిన  డబ్బులు ఇంకా చెల్లింపు కాలేదని చెప్పారు.  కేంద్ర ప్రభుత్వం ఇచ్చే యాభై శాతం వాటా గురించి మేం వేచి చూస్తున్నాము. మేం ప్రయత్నం చేసి తొందరగా ఆ డబ్బులు ఇప్పించే ఏర్పాట్లు చేస్తామని పామాయిల్‌కు సంబంధించిన రైతాంగ సోదరుల గురించి సభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానం చెబుతున్నాను.

రాం కోటయ్య గారు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ గురించి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ పెట్టామని చెప్పారు.  ఫండ్ పెట్టాలని ఆలోచన చేశారేమో గానీ..................

(శ్రీ నారా చంద్రబాబు నాయుడు  '' కావాలంటే మీరు పాత  రికార్డ్ చూసుకోండి '' అన్నారు)

రైట్ సార్.  అసలు మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌ను పెద్ద ఎత్తున తీసుకొచ్చింది మా ప్రభుత్వమే.  నేరుగా ఫండ్ ఏర్పాటు చేయాలని అనేక మార్లు అనుకున్నా  మనం ఈ రోజు అయిదు వందల కోట్ల రూపాయలు, వంద కోట్ల రూపాయల ఫండ్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నప్పటికీ రైతుకు ఇబ్బంది వచ్చినప్పుడు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ద్వారా అంతకంటే ఎక్కువ నిధులను వెచ్చించి ఆదుకునే ప్రయత్నం చేసింది మా ప్రభుత్వమేనని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అభ్యంతరాలు )

ఏది ఏమైనప్పటికీ మీరు చెప్పినదంతా విన్నాము.  మేం చెప్పింది కూడా విన్న తర్వాత మళ్లీ మీరు మాట్లాడండి. ఎవరి పక్షానా రైతు కాదు.  రైతు పక్షాన అందరం నిలబడాల్సిన అవసరం ఉన్నది.  ఈ ప్రభుత్వం రైతు పక్షాన నిలబడాలని ఆలోచన చేస్తున్నది.  మార్కెట్ ఇంటర్‌వెన్షన్ అనే ప్రక్రియ భాగంలోనే  FCI గాని, మార్క్‌ఫెడ్ గాని, ఐకెపిలు గాని ధాన్యం సేకరణ చేస్తున్నదా లేదా అనేది ప్రతి ఒక్క సభ్యుడికి తెలుసు. ఇందిరా క్రాంతి పథకం కింద మహిళా సోదరీమణులకు కూడా వారి ఆర్థిక పరపతిని పెంచే కార్యక్రమంలో భాగంలోనే ఒక పక్షాన ఆలోచన చేస్తూ రైతు పండించిన ధాన్యాన్ని దగ్గరలోనే వారికి సరైన మద్దతు ధరతో కొనుగోలు చేసే ప్రక్రియ భాగంలో ఐకెపి సెక్టార్స్ ద్వారా మార్కెట్ మెకానిజాన్ని ఉపయోగించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అభ్యంతరాలు )

నేను వాస్తవాలు మాట్లాడుతుంటే  భయమెందుకండీ.  మీరు మాట్లాడేదంతా విన్నాం కదా? ఏది ఏమైనప్పటికీ మార్కెట్ ఇంటర్‌వెన్షన్ మెకానిజమ్‌ను ఇన్‌వాల్వ్ చేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్న భాగంలో ఎక్కడా కూడా రాజీ లేకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.  ఈ ప్రయత్నంలో చిన్న చిన్న స్ట్రక్చరల్ డిఫికల్టీస్, ప్రొసీజరల్ డిఫికల్టీస్ ఉండొచ్చు, ఉండకూడదని కాదు.  అవి కూడా అధిగమించి చేసే ప్రయత్న భాగంలోనే ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు నడుస్తుంది.  రైతాంగ సోదరులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాం, ఇంకా చేసే ప్రయత్నంలోనే ఉన్నాము.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అభ్యంతరాలు )

వారు మంచి సూచనలు ఇచ్చినా, సలహాలు ఇచ్చినా పాటించడానికి చాలా బ్రాడ్‌గా వెడుతున్నాము. ముఖ్యంగా మాకు కావలసింది రైతు సంక్షేమం. మేం పట్టుదలకు పోవడం లేదు. మేం చెప్పిన మాటలే రైతులు వినాలి, ఇతర పార్టీలు వినాలనే దృష్టితో మేం వెళ్లడం లేదు. రైతు సోదరులకు మేలు జరిగే ప్రతి ఒక్క అంశం కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ ఆలోచన చేసే గత ఆరు సంవత్సరాల కాలంలో రైతులకు సంబంధించి ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసిందనేది ప్రతి ఒక్కరికి తెలుసు. అందుకోసమే రెండు మార్లు ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతు సోదరుల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చింది. మూడవసారి కూడా వారి ఆశీస్సులు పొందడానికి ఇంకేమేం కార్యక్రమాలు చేయాలో అవన్నీ చేసి ముందుకు నడుస్తామని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యులు అంతరాయం కల్గిస్తూ పోడియం దగ్గరికి రాసాగారు)

MR.DEPUTY SPEAKER: Let him complete. I will give you an opportunity. Please go back to your seats. Yes, Chandra Babu Naidu Garu.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, నేను రాజకీయాలు చేయాలంటే చాలా చేసేవాడిని. నేను రాజకీయాలు మాట్లాడాలంటే ఇక్కడే ఈ హౌస్‌లోనే చాలా విషయాలు మాట్లాడతాను.

MR.DEPUTY SPEAKER: Let's avoid it.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, నేను సబ్జెక్టు మాత్రమే మాట్లాడాను. రాష్ట్రంలోని రైతులు చాలా దీనమైన పరిస్థితులలో ఉన్నారు, కష్టాలలో ఉన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క రైతు వారి సమస్యల గురించి సభలో చర్చకు వస్తుందా లేదా అనే టెన్షన్‌లో ఉన్నారు. రైతు సమస్య గురించి చర్చకు వచ్చింది, ఇప్పుడు కూడా బాధ్యతారాహిత్యంగా మాట్లాడితే పుండు మీద కారం చల్లినట్లు అవుతుంది. ముందుగా ఈ ప్రభుత్వం సమస్యలను గురించి అర్థం చేసుకుంటే కనీసం సమస్య పరిష్కారం గురించి ఆలోచించే విధానం వస్తుంది. కానీ ఆ విధంగా కాకుండా మీ ప్రభుత్వ హయాంలో అలా చేశారు, మా ప్రభుత్వం ఇలా చేస్తుంది అనడం .........

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః అలా ఏం అనలేదు.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, మీ ప్రవర్తన అదే మాదిరిగా ఉన్నది. మీరు కొత్తగా డ్వాక్రా సంఘాలకు చెప్పాం, మొత్తం ధాన్యమంతా వేశాం, ఇది కొత్తగా నేర్చుకొచ్చాం అంటున్నారు ఇవన్నీ ఎక్కడండీ. మీరు ఒక్క పైసా కూడా డబ్బులివ్వక, ధాన్యం కొన్నవారు కూడా అప్పులపాలై అవస్థ పడే పరిస్థితికి వచ్చారు. అవన్నీ కాదు, మేం నిర్దిష్టంగా ముఖ్యమంత్రి గారిని అడిగేదేమిటంటే కనీసం హౌస్ పది నిమిషాలు అడ్జర్న్ చేసి మేం అడిగిన ప్రశ్నలకు మీరు ప్రిపేర్ అయి రాష్ట్ర రైతాంగానికి సమాధానం చెప్పండి. ఆ విధంగా కాకుండా మేం అడిగిన విషయాలను మీరు ఆషామాషీగా, తమాషాగా తీసుకొని మళ్లీ మీరు కావాలని రాజకీయం చేయడం కరెక్ట్ కాదు. మాకు ఆవేదన, కోపం ఉన్నది. నేను ఎనిమిది రోజులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తే కనీసం ఈ

ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదు. నాకు ఎంత బాధ ఉందనేది మీరు అర్థం చేసుకోవాలి. జాతీయ నాయకులు వచ్చి డిమాండ్ చేసినా కూడా ఈ ప్రభుత్వం బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తిస్తున్నది.

మ.12.40

అందుకే నేను బాధతో, ఆవేదనతో చెపుతున్నాను. కోపంతో చెప్పడం లేదు. రాష్ట్ర రైతాంగం కష్టాల్లో ఉన్నారు. ముఖ్యమంత్రి గారు నవ్వుతున్నారు. సంతోషం. కానీ మీరు నవ్వడం కాదు, రాష్ట్ర రైతాంగాన్ని నవ్వే పరిస్థితికి తీసుకువస్తే బాగుంటుంది. వారు ఏడుస్తుంటే మీరు నవ్వితే మాత్రం చాలా ప్రమాదం వస్తుంది. ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని తెలియజేస్తున్నాను. కొంచెమైనా కన్‌సర్న్ ఉండాలి. బాధల్లో ఉండే వ్యక్తులను చూసి నవ్వితే చాలా ప్రమాదం వస్తుంది.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి: సార్, ఇప్పుడు ఉన్న ఆవేదనలో పది శాతమైనా మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఉండి ఉంటే రైతులకు మేలు జరిగేది. నేను రైతులను చూసిగానీ, వేరే వారిని చూసిగానీ ఆనంద పడడం లేదు. ఈ ఆవేదన మీరు అధికారంలో ఉన్నప్పుడు ఉంటే బాగుండేది. కనీసం ఇప్పుడైనా గమనించారు. రైతు గురించి, రైతు సమస్యల గురించి మాట్లాడేది కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను. మా ప్రభుత్వం రైతు ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఇప్పుడైనా మీరు గమనించారు. సంతోషం. రైతులకు ఏమి చేయబోతున్నామో స్పష్టంగా చెపుతాం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ముఖ్యమంత్రి గారు చెప్పిన తరువాత I have to reply for that.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు చెప్పిన మాటలన్నీ సొల్యూషన్ కోసమే కదా. మంత్రి గారు సమాధానం చెప్పిన తరువాత మళ్లీ మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, రైతులకు ఎవరెవరేం చేశారో చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. రైతుల పొట్టపై ఎవరు కొట్టారో చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. 120 ఎస్.ఇ.జడ్. లు పెట్టి రైతుల భూములు కొట్టేసిన ప్రభుత్వం మీది. ఈ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. మీరు సిగ్గు లేకుండా మాట్లాడే పరిస్థితికి వచ్చారు. రైతుల కోసం సాగునీటి సంఘాలను, రైతు బజార్లు పెట్టింది మేము. ఇన్‌పుట్ సబ్సిడీని తెచ్చింది కూడా మేమే. డ్రిప్ ఇరిగేషన్ విషయంలో జాతీయ స్థాయిలో టాస్క్ ఫోర్స్ వేస్తే 75 శాతం సబ్సిడీ ఇవ్వాలని రికమండ్ చేసింది తెలుగుదేశం ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను. ఇవన్నీ ఆ రోజు మా ప్రభుత్వం చేసింది. ఈ ఏడు సంవత్సరాల్లో దాదాపు 13 వేల మంది రైతులు ఈ ప్రభుత్వ హయాంలో చనిపోయారు. మీరు జలయజ్ఞం చేశారు. అది ధనయజ్ఞంగా చేశారే, తప్ప రైతుల కోసం చేసింది కాదు. ఆ విషయాన్ని గుర్తుంచుకోవాలి. నేను మిమ్మల్ని బ్లేమ్ చేయడం లేదు. మీరు వచ్చి వంద రోజులే అయింది. మీ గురించి మళ్లీ మనం మాట్లాడుకొందాం. అవన్నీ మీ ప్రభుత్వ అకౌంట్‌లోనే ఉన్నాయి. గత ఆరేడు సంవత్సరాలుగా మీ ప్రభుత్వం చేసిన పనుల వల్ల రైతులకు పూర్తిగా నష్టం జరిగింది.అటు కేంద్రం లోనూ, ఇటు రాష్ట్రంలోని పరిస్థితిని చూస్తే మీరు పూర్తిగా కుంభకోణాల్లో ఇరుక్కు పోయారు. రైతులకు ఒరగపెట్టిందేమీ లేదు. ఈ దేశంలో నా స్థాయి నాయకుడు ఎవరూ కూడా ఎనిమిది రోజులు నిరాహార దీక్ష చేయలేదు. రైతుల కోసం నిరాహార దీక్ష చేసి, వ్యవసాయాన్ని జాతీయ ఎజెండాగా చేశాం. మీరు ఒప్పుకొన్నా, ఒప్పుకోకపోయినా, మీరే

కాదు, కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే పరిస్థితి వస్తుంది. రైతుల కోసం మేం పోరాడతాం. మీ విమర్శలు కాదు. రైతులు కష్టాలు పడుతుంటే నవ్వడ మనేది చాలా విచారకరం. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాల్సిందిగా మరో మారు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, మనం ఏం మాట్లాడుతున్నాం, వారేమి మాట్లాడుతున్నారో నాకైతే అర్థం కావడం లేదు. రైతుల గురించి రంగు మారిన ధాన్యం గురించి మాట్లాడుతున్నాం. నేను చెప్పేది ఒక్కటే. రైతుల గురించి ఇప్పుడు చూపించే ఆవేదన ఆయన అధికారంలో ఉన్నప్పుడు చూపించి ఉంటే బాగుండేది. ఆ విషయం తప్ప నేను వేరే మాటే మాట్లాడలేదు. రైతు గురించి మాట్లాడాలి, రైతుల సమస్యలపట్ల పరిష్కార మార్గం కనుక్కోవాలని అపోజిషన్ పార్టీగా వారు ఇప్పటికైనా గమనించారు. ఇది సంతోషించదగ్గ విషయమని చెప్పాను. ఉచిత విద్యుత్‌ని ఇస్తే కరెంటు తీగలపై బట్టలు ఆరేసుకోవాలా అని ఎప్పుడూ నేనైతే చెప్పలేదు కదా. మీరు కూడా రైతుల గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. రైతు సమస్యల గురించి ఈ శాసన సభలో చర్చ జరగాలి. రైతులకు ఎవరేం చేశారో, ఎంత చేశారో తప్పక చర్చించాలి. ఉచిత కరెంటు ఇస్తామంటే కరెంటు తీగలపై బట్టలారేసుకోవడం తప్ప కరెంటు ఉండదని అడ్వర్టైజ్‌మెంట్స్ ఇచ్చిన ఘనత మీ ప్రభుత్వానికి ఉంది. మళ్లీ దాన్ని ఐదు సంవత్సరాల తరువాత మార్చుకొని 'మేము అన్నీ ఉచితంగా ఇస్తాం' అని చెప్పిన ఘనత కూడా మీకే దక్కింది. అందుకని ఆ విషయాలు ఇప్పుడు మాట్లాడక్కర లేదు. మంత్రి గారు సమాధానం చెప్పిన తరువాత నేను ఇంటర్వీన్ కావాల్సి ఉంటే ఖచ్చితంగా ఇంటర్వీన్ అవుతాను.

MR.DEPUTY SPEAKER: We will leave it at that. We will go into the seriousness of the subject.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :అధ్యక్షా, నేను మాట్లాడేటప్పుడు ఎక్కడా కూడా కంపేరిజన్ చేయలేదు. మంచి సలహాలు, సూచనలు ఇస్తే ఈ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వంగా ఎల్లప్పుడూ ఆహ్వానిస్తుంది. కానీ రాజకీయం చేయడానికి వారు మాట్లాడుతున్నారు. వారు ఒక అలిగేషన్ చేసినప్పుడు, ఆ విషయంలో నా బాధ్యతగా ఉన్న వాస్తవ పరిస్థితులు ఏమిటి? జరిగిందేమిటి అన్న ప్రధానమైన ధర్మంతో చెపుతున్నాను. దయచేసి ఆలోచించండి. రైతు సంక్షోభంలోఉన్నప్పుడు ఏ విధమైన కార్యక్రమాలు చేపట్టి, రైతులకు మానసిక స్థైర్యాన్ని ఇచ్చి వారిని ఏ విధంగా ముందుకు నడిపించాలనే ప్రయత్నం చేయాలే తప్ప మరొకటి కాదు. అసలే ఇబ్బందుల్లో ఉన్న రైతులను ఇంకా ఇబ్బంది పెట్టే కార్యక్రమాలను ఎవ్వరూ చేయరాదు. ఎవరూ చేయరు. చేసిన వారెవరైనా ఉంటే ఈ సమాజంలో వారు రైతుకి వ్యతిరేకిగా ఉంటారు. డిసెంబరు మాసంలో కురిసిన అకాల వర్షాల వల్ల, వచ్చిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిన కార్యక్రమాలను ఒక్కరైనా అభినందిస్తారని అనుకొన్నాను. ఈ రోజు ఇన్‌పుట్ సబ్సిడీ విషయానికి వస్తే, వారే దాన్ని మొదలు పెట్టారని చెపుతున్నారు. సంతోషం. తప్పకుండా హర్షిస్తాం. ఈరోజు ఇన్‌పుట్ సబ్సిడీ పెంచడం జరిగింది. ఇంకా పెరగాలి. ఇన్‌పుట్ సబ్సిడీ పది వేల రూపాయలు కావాలి. ఎందుకంటే అది రాజకీయమైన అంశం. ఇన్‌పుట్ సబ్సిడీని పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇంకా పెరగాలంటే దానికి అవకాశం ఉంటుంది. రాజకీయాలకు అతీతంగా మాట్లాడే అవకాశం ఉంటుంది. మేము పెంచిన విషయాన్ని కూడా వారు మాట్లాడేందుకు జంకుతుంటే, చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. డిసెంబరు మాసంలో వచ్చిన ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, రైతు ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నమైంది. అది కాకుండా చూడాలన్న ఉద్దేశ్యంతోనే ఇన్‌పుట్ సబ్సిడీని ఎప్పుడూ లేని విధంగా ఆరు వేల రూపాయల వరకు పెంచాము. ఈ విషయం వాస్తవం

కాదా? ఒకసారి ఆలోచించండి. చంద్రబాబు నాయుడు గార్కి సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర ఉంది. వారి అనుభవాన్ని ఉపయోగించుకొని రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను ముందుకు ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. కానీ నేను వార్ని ఈ రోజు అడుగుతున్నాను. ఎప్పుడైనా ఇబ్బంది వచ్చినప్పుడు, రైతులు తీసుకొన్న లోన్స్‌పై వడ్డీని మాఫీ చేయడానికి, ఈ రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి వినియోగించి చేసిన ప్రభుత్వాలు ఉన్నాయా అని అడుగుతున్నాను. మేము స్ట్రెయిట్‌గా చెపుతున్నాము. దాదాపు మూడు వందల కోట్ల రూపాయల మేర వడ్డీ మాఫీ చేసి రైతులను ఆదుకొనే ప్రయత్నం ఈ రోజు, ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసింది. ఈ డిసెంబర్ మాసం కంటె ముందు నాలుగు పర్యాయాలు అకాల వర్షాలు కురిశాయి. 'జల్ తుఫాను' 'లైలా తుఫాను' ల వల్ల అనేక మంది రైతులు ఇబ్బంది పడ్డారు. ఈ రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీ వెంటనే ఇవ్వాలని సెంట్రల్ టీమ్ ఇన్‌స్పెక్షన్ అయిన కొద్ది రోజుల తరువాత ఈ కార్యక్రమాన్ని చేపట్టి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది. కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, కొంత మంది రైతులకి రు.30లు వచ్చాయని, మరి కొంత మందికి రెండు వందల రూపాయలు వచ్చాయని, కొంత మందికి ఐదు వందల రూపాయలు వచ్చాయని చెపుతున్నారు. చిన్న, సన్నకారు రైతాంగం భూమి ఎక్స్‌టెంట్ ఏ విధంగా ఉంటే దాని ప్రకారంగా ఆలోచించి రూ.30లు, 50లు, ఐదు వందలు వచ్చింది. వీటి గురించి వారెవరూ అనుకోవడం లేదు. మీరు ప్రభుత్వ ఇన్‌టెన్షన్‌ని బ్రాడ్‌గా ఆలోచన చేయండి. 30 రూపాయలు ఇద్దాం, 50 రూపాయలు ఇద్దాం, లేకపోతే ఎలక్షన్స్ గురించి, ఓట్లు అడుక్కొంటాం అన్న ఉద్దేశ్యం కాదు. రైతుల పక్షాన నిలబడతామని. ఎక్కడైనా అధికార యంత్రాంగ పరంగా చిన్న చిన్న స్ట్రక్చర్ డిఫికల్టీస్ ఉంటే దాన్ని అధిగమిస్తాం. ఈ రోజు ఆ విషయంలో ఇంటెన్షన్‌ని, ఆబ్జక్టివ్‌ని అర్థం చేసుకోండి. నేను రాజకీయం చేసి మాట్లాడడం లేదు. ఈ రోజు మీ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, మీరిచ్చిన మంచి సలహాలు తీసుకొనే ప్రయత్నం చేస్తున్నాం. దయచేసి do not obstruct.

మ.12.50

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు మాట్లాడుతున్నపుడు నేను విన్నాను కదా . మీకు సమాధానం అవసరం లేదా? రైతు పక్షాన మేము ఏమి చేస్తున్నాం, ఏమి చేయబోతున్నామో చెబుతున్నాం, మీకు అవసరం లేదనుకుంటే చెప్పం. Discoloured paddy విషయంలో 50 శాతం వరకు గ్రేడింగ్ విధానం తీసుకురావడం, తద్వారా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాం . రైతు సోదరులను దృష్టిలో పెట్టుకుని, పూర్తి స్థాయిలో ధాన్య సేకరణ చేయడానికి paddy purchase centres ను ఓపెన్ చేయడం జరిగింది. గత నాలుగైదు సంవత్సరాల నుంచి, పది సంవత్సరాల నుంచీ చూసినా, ఎక్కడ purchase centre వున్నా, ప్రత్యేకించి కోస్టల్ సైడ్ అంశానికి వస్తే, marketing mechanism ను నడిపేది చాలా వరకు రైస్ మిల్లర్లే . మేము paddy purchase centres open చేస్తే, చాలా మంది రైతు సోదరులు తమ ధాన్యాన్ని తీసుకొచ్చి, scientific analysis చేసిన తర్వాత, మేము ఇచ్చే రేటు ఎంతవరకు వస్తుందనే విషయం తెలుసుకుని, మిల్లర్స్ దగ్గరకు వెళ్లి negotiate చేసి ఎక్కువ స్థాయిలో అమ్ముకునే ప్రయత్నం చేశారు. అంటే మార్కెట్ లెవెల్‌లో ప్లేయింగ్ ఫీల్డ్ ఇచ్చే కార్యక్రమం చేయలేదని చెబుతున్నాం . ఈరోజు 30 వేల, 40 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి ....

(టిడిపి సభ్యుల నుంచి అంతరాయం)

ఈ రోజు మేము ఇచ్చిన గణాంకాలు చూస్తే – గవర్నమెంట్ ఏజన్సీస్ ద్వారా, మిల్లర్స్ ద్వారా మేము చెప్పిన రేటు ప్రకారం 18 లక్షల మెట్రిక్ టన్నుల partially damaged paddy ని కొనుగోలు చేయడం జరిగింది. ఏదైతే రిఫ్లెక్షన్ చేయడం జరిగిందో, హౌస్‌పరంగా టేబుల్ పైన పెట్టిన దాంట్లో, 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన ఫిగర్స్‌ను గౌరవ సభ్యులకు .....

(టిడిపి సభ్యుల నుంచి అంతరాయం)

మీ నరేంద్ర గారే చెప్పారు, ఒక పర్సెంట్ డ్యామేజీకి, దానిపై వచ్చే డ్యామేజీ వెరైటీకి పది రూపాయల వరకు తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు మొన్న మీటింగుకు వచ్చినపుడు చెప్పడం జరిగింది, ఆ రోజు మేము 24 శాతం వరకు వ్యాల్యూ కట్ లేకుండా కార్యక్రమం చేశాం, తద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్నం చేశామని వాళ్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి లేకుండానే నేరుగా పది శాతం వ్యాల్యూ కట్ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు వరిని కొనుగోలు చేయడం జరుగుతుందని, దాని తదుపరి గ్రేడెడ్ కట్ ఏదైతే ఒక శాతం వుందో, ఆ డ్యామేజీ కట్ తీసుకునే కార్యక్రమంలో భాగంగానే ఈ రోజు పది శాతం వరకు వ్యాల్యూ కట్ లేదు. పది శాతం లోపల వున్న డ్యామేజ్డ్ వెరైటీకి వ్యాల్యూ కట్ లేకుండా చాలా మంది రైతు సోదరులకు యంయస్‌పి ఇవ్వడం జరిగింది. దాని తదుపరి గ్రేడెడ్ కట్ ఒక శాతం ద్వారా ఎక్కడా కూడా ఇబ్బంది రాకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. Benefit till 10%, value cut లేకుండా స్లాబ్ బేస్ కట్ గానీ, ఫిక్స్‌డ్ కట్ గానీ ఏదైతే 2004లో వాళ్లు చేసినపుడు జరిగిందో, మొత్తం 24శాతానికి స్లాబ్ రేట్ ఫిక్స్‌డ్ కట్ చేయడం జరిగింది. ఈరోజు పది శాతం వరకున్న రైతాంగ సోదరులకు ఏ విధంగా మేము ఉపయోగపడ్డామో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. మనం డిక్లేర్ చేసిన యంయస్‌పి కంటె రూ.50, రూ.100 లు ఎక్కువే ఇచ్చి రైస్ మిల్లర్స్ రైతు సోదరుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం, చాలా వరకు distressed sales ఆపే ప్రయత్నంలో భాగంగా ఎక్కడ సెంటర్స్ అవసరం వుంటే అక్కడ సెంటర్స్‌ను ఓపెన్ చేయడం జరిగింది. చాలా సెంటర్లకు రైతు సోదరులు రావడం, వారికి యంయస్‌పి లభ్యం కావడం జరుగుతోంది. వ్యాల్యూ కట్ ద్వారా తీసుకోవడం జరుగుతుందని వచ్చి, సైంటిఫిక్ ఎనాలిసిస్ చేసి, మాయిశ్చర్ కంటెంట్ చూసి, తిరిగి రైస్ మిల్లర్స్ ముందు మేము ఇచ్చిన కార్యక్రమాలను వుంచి, వారితో నెగోషియేట్ చేయడం జరిగింది. క్వింటాలుకు రూ.850 ల నుంచి రూ.900ల వరకు ఇచ్చి కొనుగోలు చేసిన మాట వాస్తవం . ఈ విషయాన్ని సభ దృష్టికి కూడా తీసుకొస్తున్నాను. కృష్ణా జిల్లాకు సంబంధించిన సోదర శాసన సభ్యులు కూడా వున్నారు. కృష్ణా జిల్లాలో వున్న యంత్రాంగాన్ని prompt చేసి, నూటికి నూరు శాతం damaged variety ని లోకల్ రిసోర్సెస్‌కు ఉపయోగించుకునే విధంగా కొనుగోలు చేయడం జరిగింది. ఉమామహేశ్వర్‌రావు గారి నియోజకవర్గానికి సంబంధించిన విషయం కూడా చెబుతున్నాను. వారినే అడగండి, ఎందుకంటే వారి ప్రమేయాన్ని కూడా ఉపయోగించుకుని ఈ రోజు కార్యాచరణను ముందుకు తీసుకెళ్లడం జరిగిందా లేదా ఒకసారి ఆలోచించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఇవన్నీ చేస్తున్నాం . యఫ్‌సిఐ ద్వారా గానీ, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా గానీ, ఐకెపి సెంటర్ల ద్వారా చేసే కొనుగోలు విషయంలో ఎప్పుడైనా ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చాయని మాకు తెలియగానే, వెన్వెంటనే మా ప్రయత్నాలు చేసి, రైతులకు ఇబ్బంది లేకుండా చేశామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఐకెపి గ్రూపులు చేసిన కొనుగోళ్ల విషయంలో, అలాగే సివిల్ సప్లైస్ కార్పోరేషన్ చేసిన కొనుగోళ్ల విషయంలో రైతులకు పేమెంట్ మూడు, నాలుగు రోజుల లోపే జరుగుతోంది. ఇంతకు

ముందు పేమెంట్‌కు  వారం రోజులు, పదిరోజులు పట్టిన సందర్భాలున్నాయి.   రైతు సోదరులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఆర్‌బిఐ నుంచి లోను తీసుకుని  మూడు, నాలుగు రోజుల్లో వారికి పేమెంట్ చేయడం జరుగుతోంది. Technical difficulties వున్న చోట ఒకటి, రెండు పేమెంట్ల విషయంలో ఇబ్బంది వుంటే తప్పకుండా వాటి విషయంలో కూడా ఆలోచన చేయడం  జరుగుతుంది.

గోదాముల స్పేస్ గురించి చాలా మంది గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.  మూవ్‌మెంట్ వుండాలి, మూవ్‌మెంట్ వుంటేనే ఈ మార్కెట్ డైనమిక్స్‌లో రైతుకు లాభం జరుగుతుందని ఆలోచన చేసి గౌరవ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి గారు ఇంటర్ స్టేట్ మూవ్‌మెంట్‌కు పర్మిషన్ ఇవ్వడం జరిగింది డిసెంబర్ మాసంలో . మూడు నెలలుగా మేము చేస్తున్న ప్రయత్నం మూలంగా, పూర్తి స్థాయి అని చెప్పడం లేదు గానీ, కొద్ది వరకు ఉపశమనం కల్పించడానికి ఎక్స్‌పోర్ట్‌కు  కేంద్ర ప్రభుత్వం కూడా ఒప్పుకుంది.   ఇంతకు ముందు జయప్రకాశ్ నారాయణ గారు మాట్లాడారు.   ఆయిల్, గ్యాస్ ఇవన్నీ కూడా,  ట్రేడ్ మెకానిజం గానీ మార్కెట్ డైనమిక్స్ గానీ speculative గా జరుగుతోంది.    Future trading ను speculative mechanism లోకి తీసుకెళ్ల వద్దని  ఈ మధ్య కాలంలో ప్రధాన మంత్రి గారు వేసిన టాస్క్‌ఫోర్స్  కమిటీ సిఫారసు చేసింది, అందులో మన ముఖ్యమంత్రి గారు సభ్యులుగా వున్నారు, గుజరాతు ముఖ్యమంత్రి దానికి ఛైర్‌పర్సన్‌గా వున్నారు.   ఈ రోజు ఆయిల్ ట్రేడ్ చూస్తే, ఈ డైనమిక్స్ అంతా speculative mechanism పరిధిలోకి వెళ్లిపోయింది.     వ్యవసాయోత్పత్తులకు సంబంధించిన దాన్ని ఫ్యూచర్ ట్రేడింగ్ క్రింద తీసుకెళ్లకుండా కొది రోజుల పాటు ప్రయత్నం చేయాలని  ఈ కమిటీ రికమెండేషన్ ఇవ్వడం జరిగింది.  దాని వల్ల ఈ రోజు మనం ధరలను అదుపు చేసే ప్రయత్నంలో భాగంగా ఎంత వరకు వీలుంటే అంత వరకు, మన చేతిలో వున్నంత వరకు దాన్ని మేము చేస్తున్నాం .    గోదాం స్పేస్ కు సంబంధించి .. ప్రతి నెలా నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు పిడియస్ ద్వారా మూవ్‌మెంట్ జరగడం, అవుట్‌సైడ్ స్టేట్స్ అవసరాలు కూడా దృష్టిలో పెట్టుకుని, ప్రతి నెలా ఏడు లక్షల మెట్రిక్ టన్నుల స్టోరేజ్ కెపాసిటీని క్రియేట్ చేస్తూ, ఏప్రిల్ చివరి నాటికి  14 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీని మేము క్రియేట్ చేసుకుని, రబీ సీజన్ ను దృష్టిలో పెట్టుకుని ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నాం .

మ. 1.00

కొన్ని డిఫికల్టీస్ ఉన్నాయి. రైల్వే మూవ్‌మెంట్సులో ఇబ్బందులున్నాయి. ముఖ్యమంత్రి గారి సమక్షంలో రైల్వే అధికారులతో మాట్లాడాము. రైల్ రేక్ మూవ్‌మెంట్‌ను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాము. రబీ సీజన్ పూర్తి అయ్యేవరకు స్టోరేజ్ విషయంలో  ఇబ్బంది లేకుండా ప్రయత్నం చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

కాటన్ ఉత్పత్తి విషయంలో  ఇమ్‌బాలెన్సెస్ జరిగాయి.   ఆ రోజు సప్లై ఎక్కువ ఉంది.   డిమాండ్ తక్కువ ఉంది.  ఈ రోజు సప్లై తక్కువై,  డిమాండ్ ఎక్కువ ఉన్న తరుణంలో  ఇతర దేశాలకు సంబంధించిన అంశాన్ని ప్రస్తావనకు తీసుకువచ్చారు.  ఇది గ్లోబలైజ్డ్ ఎకానమీలో  ఇంటర్ రిలేటెడ్.  ఎమ్ఎస్‌పిని మానిటర్ చేసే కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారు పత్తి  రైతుకు ఇబ్బంది లేకుండా  ప్రయత్నం చేస్తున్నారు.  పత్తి రైతు విషయంలో బిటి కాటన్ గురించి ప్రస్తావించారు.   దాని గురించి చెబితే రాజకీయాలని అంటారు.   ధరను

తగ్గించి కాటన్ విస్తీర్ణాన్ని పెంచడం జరిగింది. కాటన్ రైతుకు గొప్ప కార్యక్రమాన్ని అందించింది. అంతర్జాతీయ సంస్థ అయిన మొన్‌శాంటో వారితో సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేసి కాటన్ రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తుంది.

(ఈ దశలో శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు '' గొప్పలు చెబుతున్నారు'' అని అన్నారు.)

గొప్పలు కాదు వాస్తవాలు చెబుతున్నాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ప్లీజ్ డోంట్ ఇంటరప్ట్.

శ్రీ డి. శ్రీధర్ బాబు : గొప్పలు చెప్పుకుంటే బేరీజు వేసేది అక్కడున్న కాటన్ రైతు . సుప్రీంకోర్టులో అంతర్జాతీయ సంస్థకు సంబంధించిన అంశం విషయంలో పోరాటం చేసి రేటును తగ్గించే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం సఫలీకృతం అయింది. కాటన్ విస్తీర్ణత 300 శాతం పెంచడం జరిగింది. అది వాస్తవము. బయట ఉన్న రైతు సోదరులు చూస్తున్నారు. కొంతమంది సభ్యులు 24 లక్షల మెట్రిక్ టన్నులు ఎఫ్‌సిఐ ద్వారా ప్రొక్యూర్ చేయడం జరిగిందని చెబుతున్నారు. ఈ రోజు 34 లక్షల మెట్రిక్ టన్నుల ప్రొక్యూర్‌మెంట్ జరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 3 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువ ప్రొక్యూర్ చేయడం జరిగింది. కేంద్రం వివక్షత గురించి మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన రైతు సేవలను ఉద్దేశించి జె.పి.గారు మాట్లాడారు. ప్రభుత్వ విధానాలను బ్రాడ్‌గా డిస్కస్ చేయడానికి ఆస్కారము ఉంది. ఉత్పత్తి విధానాలతో లోతుగా పోవలసిన అవసరం ఉంది. రైతు ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని రూ.16వేల కోట్లు మాఫీ అవడం వాస్తవము. కేంద్ర ప్రభుత్వానికి ఈ రాష్ట్రరైతాంగం అంటే వ్యతిరేకత లేదు.

( శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు నుండి అంతరాయం)

రైతుకు రూ.20 వేల నుండి రూ.2 లక్షల వరకు మేలు జరిగిన మాట వాస్తవమా, కాదా? మనం ఒకసారి ఆలోచన చేసుకోవాలి. మనం మధ్యతరగతి రైతు గురించి, పెద్ద రైతు గురించి మాట్లాడుతున్నామా? చిన్నకారు, సన్నకారు రైతు సంక్షేమమే ధ్యేయంగా మనం ముందుకు వెళుతున్నాము. ఎక్కడా ఇబ్బంది లేకుండా వ్యవసాయ ఉత్పత్తి తక్కువ చేయకుండా చూస్తున్నాము. గోదాము స్థలానికి సంబంధించి 5 లక్షల మెట్రిక్ టన్నులు పట్టే స్థలం క్రియేట్ చేయడం జరిగింది. పార్లమెంట్‌లో ఉన్న గౌరవ సభ్యుల సహకారంతో ఈ రోజు 5 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోదాము స్థలాన్ని పొందాము. పంజాబ్‌లో ప్రొక్యూర్‌మెంట్ ఎలా ఉంది? ఆంధ్రప్రదేశ్‌లో ఎలా ఉందో లీడర్ ఆఫ్ ది అపోజిషన్ గారికి కూడా తెలుసు. ఇంకా పది లక్షల మెట్రిక్ టన్నులకు అదనంగా ఇవ్వాలని వారు కోరడం జరిగింది. పార్లమెంట్ సభ్యులు అదే ప్రయత్నంలో ఉన్నారు. మాకు నమ్మకం ఉంది. దానిని కూడా పొందగలమనే దృఢ నిశ్చయం మాకుంది.

కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యముతో గ్రామానికి సంబంధించి యూనిట్‌ని ఏర్పాటు చేశారు.

(అంతరాయం)

పంటల భీమా పథకం గురించి అందరికీ తెలుసు. విధి విధానాలలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి చెప్పుకోదగ్గది. ప్రతి జిల్లాకు చెందిన ఒక ప్రధానమైన క్రాప్‌ను ఎంపిక చేసి పంటల భీమా పథకంలో వారు గుర్తించడం జరుగుతుంది. ఇంతకుముందు గ్రామం యూనిట్‌గా లేదు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించి పంటల భీమా పథకంలో గ్రామం యూనిట్‌గా తీసుకోవడం జరిగిందనేది వాస్తవమా, కాదా?

(అంతరాయం)

భీమా పథకం బ్యాంక్సుతో రిలేట్ అయిన అంశము. అది పాలసీ నిర్ణయము. దాన్ని గురించి ఆలోచన చేయవలసిన అవసరముంది. డైరెక్ట్‌గా నష్టపోయిన రైతుకు పంటల భీమా పథకం వర్తించే విధంగా, గ్రామం యొక్క క్రాప్‌ను బేస్‌గా తీసుకోవలసిన అవసరం లేదని, సెంట్రల్ గవర్నమెంట్‌కు మేము రిప్రజెంట్ చేస్తున్నాము. నష్టపోయిన ఇండివిడ్యువల్ ఫార్మర్‌ను యూనిట్‌గా తీసుకొని, బేస్ క్రాప్‌ను తీసుకోకుండా, ఏ క్రాప్ నష్టపోయారో ఆ క్రాప్‌ను యూనిట్‌గా తీసుకునే ప్రయత్నంలో ఉన్నామని తెలియ చేస్తున్నాను.

ను.1.10

గౌరవ సభ్యులు అనేక సందర్భాల్లో చెప్పిన ప్రతి ఒక్క అంశం గురించి చెబుతాను. కర్ణాటకలో వరి ధాన్యానికి బోనస్‌గా రెండు వందల రూపాయలు డిక్లేర్ చేశారు. ఏ సందర్భంలో బోనస్ డిక్లేర్ చేస్తారో ప్రతి ఒక్కరికి తెలుసు. ఇదొక ఇన్సెంటివ్‌గా తీసుకొని ఉత్పత్తిని పెంచడానికి, వెరైటీస్‌ను కన్జంప్షన్ ప్యాటర్న్‌లో బ్యాలెన్స్ తీసుకరావడానికి ఇన్సెంటివ్‌గా ఉపయోగించుకొని కర్ణాటకలో వరి విస్తీర్ణం పెంచడానికి చేశారు. కర్ణాటకలో వరి విస్తీర్ణం ఎంతో, ఆంధ్రప్రదేశ్‌లో వరి విస్తీర్ణం ఎంతో బేరీజు వేసుకొని మాట్లాడితే బాగుంటుంది. బోనస్ అక్కడ డిక్లేర్ చేయడానికి వారు వరి విస్తీర్ణాన్ని పెంచడానికి చేసే ప్రయత్నంలో భాగంగా చేస్తున్నారు. మన రాష్ట్రంలో సాగు చేస్తున్న దానికంటే చాలా తక్కువ స్థాయిలో అక్కడ సాగు చేస్తున్నారు. బోనస్ రూపంలో రైతులకు అన్ని సందర్భాల్లో ఇవ్వలేకున్నా ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో కూడా ఇస్తున్నాం. రుణాలపై వడ్డీ మాఫీ, కౌలు రైతులకు రుణ సదుపాయం అందించేందుకు చట్టం తీసుకొచ్చే చొరవ ఈ ప్రభుత్వం చూపిస్తున్నందున పెద్దలందరూ కూడా గుర్తించాలని కోరుతున్నాను. కౌలు రైతులకు నేరుగా ఇన్‌పుట్ సబ్సిడీ అందే విధంగా, వారికి కూడా సమాన హక్కులు అందే విధంగా రెవిన్యూ చట్టంలో సవరణ తీసుకొచ్చే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలియజేస్తున్నాను. ఎక్కడ ఇన్సెంటివ్ ఇవ్వాలో అక్కడ ఇన్సెంటివ్ ప్రొవైడ్ చేస్తున్నాం.

కంది పంట సాగు విషయంలో రూ.500 బోనస్ డిక్లేర్ చేసి మనకు కావలసిన ఉత్పాదకతను పెంచాలనే ప్రయత్నం చేస్తున్నాం. అయినప్పటికీ విస్తీర్ణం పెంచడంతోబాటు కనీస మద్దతు ధర కల్పించి రైతు సోదరులకు ఇబ్బందులు రాకుండా, ఉత్పత్తి పెరిగిందనే వాస్తవాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని మార్కెట్ ఇంటర్వెన్షన్‌తో రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రయత్నం చేస్తున్నాం. రైతు సంక్షేమ ప్రభుత్వంగా ఎక్స్‌పోర్ట్ విషయంలో చాలా మందికి మార్కెట్ డైనమిస్ట్‌లో రైతుకు ఇంకా మెరుగైన తరవాత పెరుగుతుందని మాకు తెలుసు. ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొస్తున్నారు. పార్లమెంటు సభ్యులు కూడా కేంద్రంపై వత్తిడి తీసుకొస్తున్నారు. ఎక్స్‌పోర్టును రెగ్యులరైజేషన్‌కు ఇచ్చే విషయంలో మేం ప్రయత్నం చేస్తున్నాం. ఎక్కడైనా రంగు మారిన ధాన్యం కొనుగోలు విషయంలో డిస్‌కలర్డ్‌గానీ, డిస్‌ఫిగర్డ్ ప్యాడీ విషయంలో రైతుకు ఇబ్బంది లేకుండా

ప్రయత్నం చేస్తున్నాం. ఇందాక పెద్దలు గాదె వెంకటరెడ్డి గారు వారి జిల్లాకు సంబంధించి రచ్చబండ కార్యక్రమంలో జరిగిన వాస్తవిక విషయం సభ దృష్టికి తీసుకొచ్చారు. రాజకీయాలకు అతీతంగా రైతు సంక్షేమం గురించి మాట్లాడుతున్న తరుణంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురండి. వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తాము, వెనకాడం, వెనుకక పోము. రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వ దృష్టికి సమస్యలు తీసుకురావాలని, మీరింకా మంచి సలహాలు, సూచనలు ఇచ్చే పాటిస్తామని తెలియజేస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ, సుదీర్ఘ చర్చలో భాగంగా అందరూ రాజకీయాలకు అతీతంగా రైతు సంక్షేమం గురించి, అభ్యున్నతి గురించి మీరిచ్చే మంచి సూచనలను, సలహాలను తప్పకుండా స్వీకరించి ముందుకు నడుస్తామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

MR.DEPUTY SPEAKER: We will leave it at that.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ డి.నరేంద్రకుమార్, శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడే అవకాశమివ్వాలని కోరసాగారు ధాన్యానికి మద్దతు ధరపై రూ.200/-లు బోనస్ ఇవ్వాలని రాసి ఉన్న ప్లకార్డును ప్రదర్శించసాగారు)

(అంతరాయం)

శ్రీ డి.నరేంద్రకుమార్ః (మైక్ లేకుండా) అధ్యక్షా, మంత్రిగారు మంచి సూచనలు ఇవ్వమన్నారు. సూచనలు చేస్తే మంత్రి గారు సమాధానం చెప్పలేదు సార్. మేం మంత్రి గారికి స్పెసిఫిక్‌గా సూచనలు ఇచ్చాం.

MR.DEPUTY SPEAKER: We will leave it at that. I cannot allow you.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః (మైక్ లేకుండా) నరేంద్రకుమార్‌కు మైక్ ఇవ్వండి సార్.

MR.DEPUTY SPEAKER: The Chair has accommodated your request. We have all had a very nice discussion. The Minister had replied in a very elaborate manner. Let us leave it at that. I am not allowing anybody else.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరవాత నేను మాట్లాడతాను. వారేమైనా ఆన్సర్ చేస్తారేమోనని చూస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Once again I will reiterate that....

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చూస్తే రైతుల కష్టాలను చూస్తే ఇవి చేశాం, ఇవి చేస్తున్నాం, అవి చేస్తామనే స్పష్టమైన సమాధానం లేదు. ఈ రోజు రాష్ట్రంలో రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. ఎపుడూ రానటువంటి కష్టాలు రైతులకు వచ్చాయని అందరూ ఒప్పుకుంటున్నారు. అలాంటి కష్టాలు వచ్చినపుడు రాజకీయాలకు అతీతంగా అందరం కృషి చేయాల్సిన అవసరముంది. అయితే ప్రభుత్వ సమాధానం చూస్తే గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప రైతుల కష్టాలను తీర్చే విధంగా ఎక్కడా మాట్లాడలేదు. రాష్ట్ర రైతాంగం నష్టపోతున్న వివరాలు మేం సాక్ష్యాలతో సహా ఇచ్చాం. పది శాతం కట్ పెట్టి రంగు మారిన ధాన్యం కూడా కట్ లేకుండా చేశామన్నారు. 2004లో మీరు ఇచ్చారు కానీ, ఇపుడు ఆ విషయం మీరు చెప్పడం లేదు. ప్రభుత్వ జీవో చాలా స్పష్టంగా ఉంది. 21.1.2004లో జారీ చేశారు. ఆ రోజు 15 శాతం

కట్ పెట్టలేదు. అపుడు పెట్టకుండా, ఇపుడు మీరు ఇచ్చిన దానిలో ఒక శాతానికి రూ.30 కట్ పెట్టారు. గొప్పగా చేశాం, బ్రహ్మాండంగా చేశామంటున్నారు. సీజన్ అయిపోయింది, రైతులు ఇంటి దగ్గర ధాన్యం నిల్వ చేస్తే కొనుగోలు చేసే నాథుడే లేడు. మూడు సంవత్సరాలు దాటిపోయింది, ప్రస్తుత సంవత్సరం ఖరీఫ్ పూర్తి అయి రబీ కూడా వస్తోంది. పంట సాగుకు పెట్టుబడి పెట్టి, ధాన్యం కొనుగోలు చేసే వారు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

గత సంవత్సరం వరి ధాన్యం బస్తా 1400 నుంచి 1500 రూపాయలుంటే ఈ సంవత్సరానికి 700 రూపాయలకు పడిపోయింది. కనీసం ఆ ధాన్యాన్ని రైతుల నుంచి కొనిపించే మార్గం చేయలేకపోయారు. 1,50,000 మెట్రిక్ టన్నులు ఎక్స్‌పోర్టు చేశామంటున్నారు. రైతుల దగ్గర ప్రభుత్వం 400 రూ.లకు కొంటే రైస్ మిల్లర్లు 410, 350 రూ.ల లెక్కన కొన్నారు. రైతులను పూర్తిగా దగా చేశారు, మోసం చేశారు, లూటీ చేశారు. ఈ విధంగా నిర్దిష్టంగా మేం ముందుకు వస్తున్నామని, ఇవి చేస్తామని ఎక్కడా మీరు చెప్పడంలేదు. రైతుల దగ్గర ఎంత ధాన్యం ఉందో మీ దగ్గర అసలు అసెస్‌మెంట్ ఉందా? మీకు పూర్తి వివరాలు తెలుసా? తెలిస్తే చెప్పండి. ఆ ధాన్యాన్ని ఏ విధంగా ఎక్స్‌పోర్ట్ చేస్తారో చెప్పండి? అది కూడా చెప్పలేకపోతున్నారు. 2010 సంవత్సరంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు మీరు ఇంతవరకు బీమా మొత్తం చెల్లించలేదు, ఇస్తామన్న ఇన్‌పుట్ సబ్సిడీ ఇంతవరకు ఇవ్వవలేదు, నష్టపరిహారం డిస్ట్రిబ్యూట్ చేయలేదు. ఇవన్నీ అలా ఉంచి మాది రైతుల ప్రభుత్వమని, రైతు సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకుంటున్నారు తప్ప మీరు రైతులకు చేస్తున్నది ఏమీ లేదు. తమిళనాడు రాష్ట్రంలో వరి ధాన్యానికి 200 రూ.ల బోనస్ ఇచ్చారు. హెక్టారుకు 6,000 రూ.లు ఇచ్చామని మీరు చెప్తున్నారు, కానీ పక్క రాష్ట్రాలలో 10,000 రూ.లు ఇస్తున్నారు, ఆ విషయాలు చెప్పడంలేదు. మహారాష్ట్రలో, కర్ణాటకలో, కేరళలో బోనస్ ఇచ్చారు కానీ మన రాష్ట్రంలో ఎందుకు బోనస్ ఇవ్వలేదు. కేంద్రంలో మన రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులున్నారు, వారేమి సాధించారు అక్కడ? కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యమున్న గోడౌన్లు మంజూరు చేశారు. హర్యానాలో 30 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం, పంజాబ్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం, ఉత్తర ప్రదేశ్‌కు 20 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యమున్న గోడౌన్లు మంజూరు చేస్తే మన రాష్ట్రానికి కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యమున్న గోడౌన్లు మాత్రమే కేటాయించారు. మన రాష్ట్రంనుంచి కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభలో 32 మంది పార్లమెంటు సభ్యులున్నారు.

(తెలుగుదేశం సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

మీరే విధంగా సమర్థించుకుంటారు? ఏం ప్రజా ప్రతినిధులండీ వీరు?

మ.1.20

కర్ణాటక కూడా ఇచ్చారు. అన్ని రాష్ట్రాలు ఇస్తుంటే మీరు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు? అధ్యక్షా, పోయిన సారి సాక్షాత్తూ ప్రధాన మంత్రి గారు ఇక్కడకి వచ్చారు. కృష్ణా వరదలు వచ్చినప్పుడు వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తామన్నారు.కానీ మనకిచ్చింది ఆరు వందల కోట్ల రూపాయలు. అదే కర్ణాటక రాష్ట్రానికి రూ.1600 కోట్లు ఇచ్చారు. దానికి మీరేమి సమాధానం చెబుతారు? ఆయన ఇచ్చిన హామీని కూడా నిలబెట్టుకోలేక పోయారు. ఇక్కడ మీ ప్రభుత్వం ఉంది. ఎందుకు మీరేమి చేయలేక పోయారని

అడుగుతున్నాను. మా ఆవేదనంతా ఒకటే. మీరు అర్థం చేసుకోవాలి. మేము ఈ సమస్య పైన పోరాడాం. మేమే కాదు, మిత్ర పక్షాలూ, జయప్రకాశ్ నారాయణ్ గారు అందరూ పోరాడారు. మీలో కూడా చలనం వస్తుందని ఆశించాం. కొంత వరకైనా ఆయన ప్రోయాక్టివ్‌గా ఉన్నాం అన్నారు. ప్రోయాక్టివ్ ఏముంది? డ్వాక్రా సంఘాలు ముప్ఫై వేలు కొనిచ్చింది ప్రోయాక్టివా? మా పాలసీలు బ్రహ్మాండంగా ఉన్నాయన్నారు. ఏమి పాలసీలున్నాయి దీంట్లో మీకు? మేము అడిగేది ఏమి చేస్తున్నారు చెప్పండి? రాష్ట్ర రైతాంగానికి న్యాయం చేయాలి. మేము పోరాడుతున్నాం. శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేస్తున్నాం. మనోధైర్యాన్ని ఇవ్వాలన్నారు. మీ చర్యల వల్ల మనోధైర్యం వస్తుందా? మీ ఉపన్యాసాల వల్ల వస్తుందా? మీ ఉపన్యాసం విన్నాక ఏ రైతుకన్నా మనోధైర్యం వచ్చిన పరిస్థితి ఉందా? ఇంకా దిగజారిపోతున్నారు. అందుకనే మేము అడుగుతున్నాం. స్పష్టమైన వైఖరిని మీరు అవలంభించండి. నేను గానీ మిత్రులం గానీ చాలా వరకు అడిగాం. మేము స్పెసిఫిక్ డిమాండ్స్ పెట్టాం. ఇదవుతుంది, ఇది కాదు, ఇది చేశాం, ఇది చేయబోతామని స్పష్టంగా చెప్పండి. ఆ విధంగా ముందుకు పోతే రాష్ట్ర రైతాంగానికి న్యాయం జరుగుతుంది. నేను ఆవేదనతోనో లేదా మీ మీద కోపంతోనో మాట్లాడటం లేదు. కానీ ఈ రోజు దేశంలో ఎవరూ చేయని విధంగా 8 రోజులు ఇటీవలి కాలంలో నేను రైతుల కోసం నిరాహార దీక్ష చేశాను. నేను చేసింది రైతుల కోసం. మీ మనస్సు కరుగుతుందని, మీలో మార్పు వస్తుందని, ప్రభుత్వం పైన ఒత్తిడి వస్తుందని ప్రయత్నం చేశాం. దాన్ని ఏమనాలో నాకైతే అర్థం కాలేదు. మీరేమన్నా చేయండి, రైతునేమన్నా చేయండి, మేము మాత్రం మారం, మేము ఉపన్యాసాలు చెబుతాం లేకుంటే మీ మీద ఎదురుదాడి చేస్తాం అనే విధానం వద్దు. ఉపన్యాసాలు మీరైనా, మేమైనా చాలా ఇచ్చుకోవచ్చు. దాని గురించి బాధ లేదు. స్పష్టమైన వైఖరిని అవలంభించి రాష్ట్ర రైతాంగాన్ని కాపాడే మార్గం మీరు చెప్పండి. అది చెప్పే వరకు అసెంబ్లీలో వేరే బిజినెస్ ఉండదు. మీరొక విషయం గుర్తు పెట్టుకోండి. ఇటీవల కాలంలో చాలా సమస్యలున్నాయి. కొన్ని సమస్యలు మీరు సృష్టించినవైతే, కొన్ని వేరే సమస్యలు వచ్చాయి. నేను ఒక్కటే అడుగుతున్నాను. అన్ని సమస్యల కంటే రాష్ట్ర రైతాంగం సమస్య చాలా పెద్ద సమస్య. నలభై సంవత్సరాల్లో ఎప్పుడూ రానటువంటి కష్టం వచ్చింది. సమస్య వచ్చింది. ఈ సమస్యను అర్థం చేసుకోండి. అదే తీరులో మీరు స్పందించండి. ఈ సమస్యను పరిష్కారం చేయడం కోసం మేము పూర్తిగా సహకరిస్తాం. మీరు ముందుకు రావాలి. అవసరమైతే కేంద్రానికి పోదాం. వాళ్ల మీద ఒత్తిడి తీసుకు వద్దాం. మీరూ, కేంద్ర ప్రభుత్వం కలిసి రాష్ట్ర రైతాంగాన్ని కాపాడే వరకూ మేము మీ పైన ఒత్తిడి తీసుకు వస్తాం. దయచేసి పాజిటివ్‌గా స్పందించమని మరొక్కసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వ పరంగా రైతులకు ఎక్కడ ఇబ్బంది జరుగుతున్నా లేదా మద్దతు ధర రాకపోయినా మేము వెంటనే జోక్యం చేసుకుని వాళ్లకు న్యాయం చేసే ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పుడు ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ధాన్యం ఎవరూ కొనుగోలు చేయడం లేదు. మద్దతు ధర కాదు గదా ఏ ధరా కొనే పరిస్థితి లేదని మొన్ననే నాలుగు రోజుల క్రితం అఖిల పక్షం నాయకులంతా అన్ని పార్టీలకు సంబంధించిన వాళ్లు ఒక డెలిగేషన్ పెట్టి జక్కా వెంకయ్య గారి నాయకత్వంలో గౌరవ ముఖ్యమంత్రి గారిని కూడా కలుసుకోవడం జరిగింది. ఇప్పటికి కూడా అక్కడ ఉద్యమం నడుస్తున్నది. అందుకనే రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందుతున్నది. రైతులకు న్యాయం చేయలేక పోతున్నారు. అందుకనే గౌరవ మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో ఇప్పటికే మేము చాలా చేస్తున్నాం, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవనే పద్ధతిలో మాట్లాడారు. అది సరియైంది కాదు. చాలా నష్టపోతున్నారు. నేను కూడా ఐదు రోజులు మిర్యాలగూడ మార్కెట్ యార్డు దగ్గర నిరాహార దీక్షకు కూర్చున్నాను. ఎందుకంటే పెద్ద యెత్తున రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వ పరంగా మీరు వారిని

ఆదుకోవడానికి  ఒక సమగ్రమైన ప్రణాళిక, ఒక కార్యక్రమం అనేది మీ వైపు నుంచి కనిపించడం లేదు. అందుకనే గౌరవ మంత్రి గారు ఇచ్చిన సమాధానం రైతులకు న్యాయం జరిగే పద్ధతిలో లేదు కాబట్టి నిరసిస్తూ నేను వాకౌట్ చేస్తున్నాను.

( శ్రీ జూలకంటి రంగారెడ్డి సభ నుంచి వెళ్లిపోయారు. )

డా. జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, ప్రభుత్వం ఇబ్బందిని నేను అర్థం చేసుకోగలను. ఎందుకంటే ముందుగా మనం చర్చ అనుకోలేదు. అకస్మాత్తుగా ప్రశ్నలను చర్చ రూపంలోకి మార్చారు. చాలా సంతోషం. కానీ ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు. ఈ రోజు మీరు ఒక్కసారి చెరకు రైతు సంగతి చూస్తే టన్నుకు రూ.800/- కటింగ్ అండ్ ట్రాన్స్‌పోర్టుకు అవుతుంది. ఇక్కడ చాలా మంది రైతులున్నారు. అంటే ఎకరాకు రూ.25000/- దగ్గర దగ్గర కేవలం పంట కోసి ట్రాన్స్‌పోర్టు చేయడానికి ఖర్చవుతున్నది. మేము ముఖ్యమంత్రి గారి నుంచి ఆశించింది ఏమిటంటే కనీసం SAP మేము డిక్లేర్ చేస్తాము, రూ.800/- ఖర్చవుతున్నప్పుడు రూ.2300/- కన్నా మేము చేస్తామని ఇప్పటికన్నా ఒక మాట చెప్పమని చెప్పండి అధ్యక్షా. లేకపోతే రెండున్నర గంటలు చర్చ జరిగితే రాష్ట్ర రైతులకు కనీసం చేయవలసిన పనులు ప్రభుత్వం నుంచి ఖర్చు కాకుండా ఉండే పనులు కూడా చేయకుండా ఉంటే అన్యాయమవుతుంది.

రెండవది వరి పంట విషయంలో పంట దెబ్బతిని పొలంలో నీళ్లు నిలవ ఉండి కుళ్లి పోతుంటే ఎకరాకు రూ.6000/- నుంచి రూ.8000/-కేవలం  పంట కోత కోసి రోడ్డు మీదకు తేవడానికి రైతులు ఖర్చు పెట్టారు. కనీసం ఇప్పటికైనా సరే మా చేతుల్లో ఉన్నది చేయడమే కాదూ, ఢిల్లీలో మా ప్రభుత్వం ఉన్నది, ఢిల్లీకి వెళ్లి మేము పోరాడుతాము, రైతుకు ఖచ్చితంగా రేటు వచ్చే విధంగా ఎగుమతులకు శాశ్వత ప్రాతిపదికన కృషి చేస్తామనే మాట ఎందుకు రావడం లేదు?

మూడవది ఆయిల్ పామ్ విషయంలో  ప్రభుత్వం ఇవ్వవలసింది మార్చి, 2010 సంవత్సరం నాటికే రూ.26 కోట్ల బకాయిలు ఉంటే అక్టోబర్, 2010 నాటికి నా దగ్గర లెక్కలు సరిగా లేవు కాని  దాదాపుగా ఇంకో రూ.24 కోట్లు కలుపుకుంటే దాదాపు రూ.50, 60 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఇప్పటి వరకు కూడా ఢిల్లీలో వాళ్ల వాటా ఇస్తారని చూస్తున్నాం అంటున్నారు గానీ ఇదిగో మేము డబ్బులిస్తున్నాం, ఢిల్లీ నుంచి ఇవాళ కాకపోతే రేపైనా వస్తాయి ఆ డబ్బులు జమ వేసుకుంటాం అనలేకపోతున్నారు. అధ్యక్షా, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పదేళ్లు దాటిన ఆయిల్‌పామ్ పంటను రూ.25000/-లు ఖర్చుపెట్టి నరికేసిన రైతులను నేను చూశాను. నేను చూపెడతాను కావాలంటే. నరికేసిన పంటను పొలంలో నుంచి బయటకు తీసుకు రావడానికి......

( సమస్యకు పరిష్కారమేంటో చెప్పమనే వ్యాఖ్యలు అధికార పక్షం వైపు నుంచి వినిపించాయి )

చెప్పానండీ, నేను ప్రతి దానికీ పరిష్కారం చెప్పాను. నేను ఈ సభలో ఈ రోజు కూడా చెప్పాను. ధైర్యముంటే నేను చెప్పింది పరిష్కారం కాదని చెప్పండి. ఎకరాకు ఇంకో పదిహేను వేల రుపాయలు అక్కడ నుంచి బయటకు తీసుకు పోవడానికి అవుతుంది. నేను పరిష్కారం చెప్పాను. మళ్లా చెబుతాను. అయ్యా ఇప్పటికైనా సరే ఇంపోర్ట్ డ్యూటీ పది శాతానికి పెట్టండి. వాళ్లు ఎక్కువ డ్యూటీ పెడుతున్నారు. ఆ డబ్బు ఆ రైతులకు ఇవ్వండి. మీరు పైసా ఖర్చు పెట్టక్కరలేదు. అధ్యక్షా, తెలంగాణాలో ఈ రోజున మార్కెట్ యార్డుకి వెళితే నేను

స్వయంగా పెద్దలు ముత్యం రెడ్డి గారి నియోజక వర్గంలో చూశాను, సిద్దిపేటలో చూశాను. మరెన్నో చోట్ల చూసాను. పది రోజుల పాటు రైతులక్కడ పడిన పాట్లు చూశాను. రైతుల తరఫున మహిళలు కొందరు ధాన్యం తీసుకు వచ్చిన చిన్న, సన్నకారు రైతుల గురించి మంత్రి గారు మాట్లాడారు. ధాన్యాన్ని అమ్ముకోవడం కోసం అడపాదడపా చినుకులు పడుతుంటే డ్రయర్ లేక అక్కడ మరుగు లేక పందికొక్కులు తమ పంజా విసురుతుంటే పది రోజుల పాటు అక్కడ కన్నీరు కార్చిన రైతులను వేల మందిని చూపెడతాను. కనీసం మార్కెట్ యార్డుని బాగుచేద్దాం, కాంపౌండ్ వాల్ పెడతాం, అక్కడ ఎలక్ట్రికల్ డ్రయర్స్ పెడతాం, వేయింగ్ మిషన్స్ పెడతాం.......

(అధికార పక్షం వైపు నుంచి అంతరాయం)

మీకు సూచనలిస్తున్నాను. దయచేసి వినండి.

MR.DEPUTY SPEAKER: He is on protest. Let him complete. మీరు కూర్చోండి.

డా. జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి ఒక ఉదాహరణ ఇస్తాను. నేను ప్రభుత్వ సంకల్పాన్ని విమర్శించడం లేదు. ఇక్కడ కూర్చున్న వారందరూ ఖచ్చితంగా రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారని నేను నమ్ముతున్నాను. నేను చెప్పేది మన చేతలు వేరు, మన ఆలోచనలు వేరు. ఎందుకంటే విధానాల్లో మౌలిక లోపాలున్నాయి. సిద్దిపేటలో ఐదున్నర సంవత్సరాలు కాటన్ మార్కెట్ పూర్తైన తరువాత సిద్ధిపేటలో అమ్ముకునే అవకాశం లేక రైతులు అక్కడ నుంచి పెద్దపల్లి దాకా వెళుతున్నారు. అక్కడ నేను నిల్చుని అధికార్లతో పోట్లాడి వారంలో గట్టిగా తెరిపిస్తారా లేదా అని అడిగితే అప్పుడు తెరిపించారు. అంటే ప్రభుత్వానికి కుడి చేయికి, ఎడమ చేయికి సంబంధం లేదు. నేను విమర్శ కోసం మాట్లాడటం లేదు. నిండు మనస్సుతో మాట్లాడుతున్నాను. ఒక్కసారి మీరు మీ ఎంఎల్ఏలను అడగండి. వ్యవసాయ రంగం నుంచి ఎంత ప్రతిఘటన మీ మీద వస్తుందో, ఎంతగా మొట్ట మొదటగా కాంగ్రెస్ ప్రభుత్వం మీద వ్యతిరేకత చూపిస్తున్నారో మీరెళితే అర్థమవుతుంది. దయచేసి గమనించండి. ఇది మనందరి సమస్య. కాంగ్రెస్ కాదు, టిడిపి కాదు, లోక్‌సత్తా కాదు మరెవరో కాదు. ఇది మన రాష్ట్రం సమస్య. మన దేశం సమస్య. మనందరం గొంతెత్తకపోతే ఉమ్మడిగా ప్రయత్నం చేయకపోతే..... అధ్యక్షా, వ్యవసాయం తీవ్రాతి తీవ్రమైన సంక్షోభంలో ఉంది. ఈ విధంగా గత నాలుగు నెలలు, ఐదు నెలలు తీవ్ర నిరాశ మిగిలింది. నేను చాలా ఆశావాదిని. ఈ దేశంలో వాస్తవాలు చెబితే, పరిష్కారాలు చూపెడితే చేసే విజ్ఞత ఉందనుకున్నాను. కానీ ఆ విజ్ఞత లేని ప్రభుత్వాలున్నాయని తెలిస్తే అపహాస్యంగా ఉంటుంది. అందుకనే నేను ఈ మాటను గట్టిగా మాట్లాడుతున్నాను. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను, వారికి మంచి చేయాలనే కోరిక ఉందని నాకు తెలుసు. ఇప్పటికైనా మీరు విస్పష్టంగా ప్రకటన చేసి మా మెప్పును, రైతుల మెప్పును పొందుతారని నేను ఆశిస్తున్నాను.

మ.1.30

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందెన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం మూడు నాలుగు సార్లు భారీ వర్షాలు కురవడం వలన మన రైతులకు విపరీతమైన నష్టం వాటిల్లిందనడంలో ఎటువంటి సందేహం లేదు. కేంద్ర బృందం నాలుగు మార్లు మన రాష్ట్రానికి వచ్చి ఎంత నష్టం వాటిల్లిందో స్టడీ చేసి వెళ్లడం

జరిగింది. ఇప్పటి వరకు కేంద్రం నుండి రూ.862 కోట్లు మనకు రావడం జరిగింది. మూడు సార్లు కురిసిన వర్షాలకు సంబంధించి మరో రూ.2 వేల కోట్లకు పైన నష్టపరిహారం కేంద్ర నుండి అందవలసి ఉంది. ఆ నిధులు త్వరగా మంజూరు కావడానికి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావడం కూడా జరుగుతోంది. ఇప్పటి వరకు మన రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది రూ.2 వేల 164 కోట్లు. కేవలం ఈ సంవత్సరం కురిసిన వర్షాల వలన రూ.3 వేల 26 కోట్లు నష్టం వాటిల్లింది. దీనిని జాతీయ విపత్తుగా భావించి ఎక్కువ నిధులను మంజూరు చేయాల్సిందిగా రెండు మార్లు ప్రధాన మంత్రి గారిని కలిసి కోరడం జరిగింది. ప్రస్తుతం వారు స్టడీ చేస్తున్నారు, కేంద్ర నుండి నిధుల మంజూరు కావడానికి మరి కొంత సమయం పడుతుంది.

ఎందుకంటే, నేను ప్రధాన మంత్రి గారిని కలవడానికి రెండ్రోజుల ముందు, నాలుగవసారి డిసెంబర్‌లో కురిసిన వర్షాలకు సంబంధించి కేంద్ర బృందం మన రాష్ట్రానికి వచ్చి స్టడీ చేసి రిపోర్టును కేంద్రానికి సమర్పించడం జరిగింది. అందువలన వారు కొంచెం సమయం కావాలని కోరడం జరిగింది. ఇంత నష్టం ఎప్పుడూ జరగలేదు. దీనిని ఖచ్చితంగా జాతీయ విపత్తుగా భావించి ఎక్కువ నిధులు మంజూరు చేయాల్సిందిగా ప్రధానమంత్రి గారిని రెండు మార్లు కోరడం జరిగింది. ఆ నిధులను కేంద్రం నుండి తెచ్చుకోగలమనే పూర్తి నమ్మకం నాకుంది. అవసరమైతే అఖిలపక్షాన్ని కూడా తప్పకుండా తీసుకొని వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాము. ఇప్పటికే ఎంపీలను తీసుకొని వెళ్లి కలవడం జరిగింది. అవసరమైనప్పుడు తప్పకుండా అఖిల పక్షం వారి సహకారాన్ని కూడా తీసుకోవడం జరుగుతుంది. అందులో ఎటువంటి సందేహం అవసరం లేదు.

దీనితోబాటు కేంద్రం నుండి వచ్చే హెక్టారుకు రూ.4 వేల ఇన్‌పుట్ సబ్సిడీని, నవంబర్ వరకు రూ.4 వేల 500 ఇస్తూ, గత డిసెంబర్‌లో కురిసిన వర్షాలకు దానిని రూ.6 వేలు చేయడం జరిగింది. ఎందుకు ఆ రూ.6 వేలు చేయడం జరిగిందంటే, ఆ రోజుకు ఉన్న బకాయిలన్నీ, రైతుకు ఇవ్వవలసినదంతా మంజూరు చేసి, డిసెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు ఇన్‌పుట్ సబ్సిడీని రూ.6 వేలు చేయడం జరిగింది. అందుకని ఆ డిసెంబర్ వర్షాలకు సంబంధించిన నష్టపరిహారం ఇంకా ఇవ్వలేదు. వాస్తవమే, ఇంకా కొంత సమయం పడుతుంది. అయినా దానిని ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎం.లింగారెడ్డి (ప్రొద్దుటూరు)ః ఇంత సమయం ఎందుకు పడుతుంది సార్..

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి ః సమయం ఎందుకు పడుతుందంటే, కేంద్ర బృందం వారు స్టడీ చేసి రిపోర్టును కేంద్రానికి సమర్పించారు. కేంద్రం నుండి నిధులు మంజూరు కావాల్సిన అవసరముంది. అంతేకాకుండా, హర్యానా ముఖ్యమంత్రి హుడాగారి నాయకత్వంలోని ముఖ్యమంత్రుల కమిటీ ద్వారా కూడా, ఇన్‌పుట్ సబ్సిడీని పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. వారు ఎక్కువ ఇన్‌పుట్ సబ్సిడీని అడిగారు. అదే రేటును కన్‌ఫమ్ చేస్తూ, త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిందిగా నేను కూడా ప్రధానమంత్రి గారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. I think they have said 25 thousand per hector అని వారు కోరడం జరిగింది.

(సభ్యులు శ్రీ ఎం.లింగారెడ్డి ద్వారా సభకు అంతరాయం)

ఇదిగాక, రెండు ప్రధాన అంశాలు ఉన్నాయి. రాష్ట్రానికి రావాల్సిన సెంట్రల్ గ్రాంటు ఏదైతే ఉందో కొంచెం లిబరల్‌గా మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగింది. మన దగ్గర ఉన్న ధాన్యానికి సంబంధించిన రేటు విషయంలో రెండు విధాలుగా ఇబ్బంది వస్తోంది. బాయిల్డ్ రైస్ మన దగ్గర గోడౌన్స్‌లో ఎక్కువగా ఉండేది ఒకటి, రెండవది బీపీటీ రా-ధాన్యం ఏదైతే ఉందో, అది గోడౌన్స్‌లో ఎక్కువగా ఉండి, మూవ్‌మెంటు లేక ఉండిపోయింది. నేను ముఖ్యమంత్రినయ్యే నాటికి ఈ రైసును బయట రాష్ట్రాలకు ఎగుమతి చేయకూడదనే కొన్ని నిబంధనలు రాష్ట్రంలో ఉన్నాయి. ఆ నిబంధనలను సడలించి, వేరే రాష్ట్రాలకు ఎగుమతి చేయవచ్చనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. రైసులో బుడ్డలు అనే వెరైటీ గురించి నెల్లూరు జిల్లాకు సంబంధించిన ఒక గౌరవ సభ్యుడు ఇప్పుడే మా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ వెరైటీకి పోయిన సంవత్సరం రూ.13 వందలు రేటు వచ్చింది, కానీ ఈ సంవత్సరం తక్కువ రేటు ఉందంటే, లెవీ కూడా లేకుండా వేరే రాష్ట్రాలకు ఎగుమతి చేసుకోవచ్చని వారికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఈ రోజు సాయంత్రం ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసి, I think Civil Supplies Minister గారు మీటింగు పెట్టి, దాని మీద ఏమి చర్యలు తీసుకోవాలి, వారికి కొంత రేటు పెరిగే విధంగా ప్రయత్నం చేయమని చెప్పడం జరిగింది. ఇప్పుడు క్రొత్త ధాన్యం వచ్చింది కాబట్టి, కొంచెం ఇబ్బంది కరంగా ఉంటుందని అఖిలపక్షం వారు వచ్చి చెప్పగానే ఈ రోజు సమావేశాన్ని ఏర్పాటు చేసుకోమని చెప్పడం జరిగింది. ఎగుమతి అంశాలను పరిశీలించే గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌ని 15 లక్షల టన్నుల బీపీటీ రైసును ఎగుమతి చేసుకోవడానికి పర్మిషన్ ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. దానిని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఒప్పుకోలేదు. దానికి ప్రణబ్ ముఖర్జీ గారు హెడ్ గా ఉన్నారు. ఒక లక్ష టన్నులకు మాత్రమే ఎగుమతి చేసుకునే విధంగా పర్మిషన్ ఇచ్చారు. వారు ఆలోచించేదేమంటే, ఎగుమతులకు అనుమతినిస్తే, ఓపెన్ మార్కెట్‌లో రేటు విపరీతంగా పెరిగిపోతుందనే భయంతో వారు పర్మిషన్ ఇవ్వడం లేదు. కనీసం ఆంధ్రప్రదేశ్ వరకైనా పర్మిషన్ ఇవ్వండి, మా దగ్గర ఎక్కువ ధాన్యం నిల్వ ఉన్నదని మొన్న వెళ్లినప్పుడు కూడా వారిని కోరడం జరిగింది. వేరే రాష్ట్రాల విషయంలో ఎలా ఉన్నా, మాకు ఎక్స్‌పోర్ట్ పర్మిషన్ ఇవ్వమని కోరడం జరిగింది. ఒక ప్రక్క బాయిల్డ్ రైస్ గురించి కోరుతున్నాం, మరో ప్రక్క రా-రైసు గురించి, ఇదొక 15 లక్షల టన్నులు అదొక 15 లక్షల టన్నులకు పర్మిషన్ ఇవ్వాల్సిందిగా, త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది.

ఒక ప్రక్క ఎగుమతులపైన బ్యాన్ ఉంది కాబట్టి, కొన్ని వస్తువులకు ఇబ్బందులొచ్చాయని, షుగర్, ఆనియన్స్ ఎగుమతికి పర్మిషన్ ఇవ్వగానే, ఎగుమతులు ఎక్కువై ఇక్కడ రేట్లు బాగా పెరిగిపోవడం వలన వారు కొంచెం ఆచీతూచీ వ్యవహరిస్తున్నారు. కానీ ఇక్కడున్న పరిస్థితుల్ని బట్టి మనకు ఎక్స్‌పోర్ట్ పర్మిషన్ వచ్చిన వెంటనే, ఈ ధాన్యానికి రేటు వస్తుందని స్పష్టంగా తెలియజేయడం జరిగింది.

మీటిల్లో రెండు అంశాలు చెప్పడం జరిగింది. ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడుతూ, ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో వందా, రెండొందలు, మూడొందలు వస్తోంది ఆ చెక్కులను అక్కడే చింపేస్తున్నారని అన్నారు. I think he is talking about insurance, ఇన్‌పుట్ సబ్సిడీ కాదు. రైతులకు ఇన్సూరెన్సు కొంచెం తక్కువ వచ్చిందని...

(సభ్యులు శ్రీ ఎం.లింగారెడ్డి నుంచి సభకు అంతరాయం)

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : I think he meant input subsidy. కానీ, It is insurance అని చెప్పినట్లుగా ఉంది. ఇన్సూరెన్సు విషయంలో, ఇప్పుడు జరిగిన నష్టానికి శ్రీకాకుళం దగ్గర నుంచి నెల్లూరు వరకు, అలాగే నల్గొండ, ఖమ్మం జిల్లాల నుండి కూడా రిపోర్ట్స్ ప్రభుత్వానికి వచ్చాయి. ఇన్సూరెన్సుకు సంబంధించి మార్చి, 30 తరువాత దానిని డిసైడ్ చేస్తారు. మన రాష్ట్రంలో నష్టపోయిన రైతులకు దాదాపు అయిదారు వేల వరకు ఇన్సూరెన్స్ వస్తుందనే నమ్మకం నాకుంది. ఆ రిపోర్టులను కొన్నింటిని చూడటం కూడా జరిగింది. అవి కొంచెం ఆశాజనకంగా ఉన్నాయి. నష్టపోయిన రైతులకు ఆ ఇన్సూరెన్సు వస్తుందని ఆశిస్తున్నాను. ఇన్సూరెన్సు విషయంలో వరంగల్, నెల్లూరు అండ్ ప్రకాశం, ఈ మూడు జిల్లాలను మనం పైలెట్ ప్రాజెక్టు క్రింద తీసుకోవడం జరిగింది. ఈ పాలసీని రైతులకు లాభదాయకంగా ఉండే విధంగా వచ్చే సంవత్సరం నుండి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాడానికి ప్రయత్నం చేస్తున్నాం.

ఆయిల్ పామ్ గురించి కూడా కొందరు సభ్యులు ప్రస్తావించారు. మన వైపు నుంచి ఇవ్వాల్సిన రూ.12 కోట్ల 93 లక్షలకు మనం కాంకరెన్స్ ఇచ్చి, మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. కేంద్రం నుంచి ఆ సమాచారం ఇంకా రాలేదు. వారు కాంకరెన్స్ ఇచ్చిన వెంటనే, మనం మంజూరు చేయడం జరుగుతుంది.

మ.1.40

ఆయిల్ పామ్‌లో మన రాష్ట్ర వాటా ఎంత ఇవ్వాలో అది ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రస్తుతం ఆయిల్ పామ్ రేటు రూ.6,825/- ఉందని తెలిసింది కానీ కొంచెం రేటులో హెచ్చుతగ్గులుండవచ్చు. మనం పామాయిల్ రేటు గురించి మాట్లాడినప్పుడు రూ.5000/- మాత్రమే ఉండింది. మన రాష్ట్రంలో ఆయిల్ పామ్ గురించి పెద్ద ఎత్తున కేంద్రం కూడా ప్రోగ్రామ్స్ ఇవ్వడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నారు. మన ఎంపీలు కూడా దానిని వర్కవుట్ చేస్తున్నారు. ఎందుకంటే మనకు ఇంపోర్ట్ చేయడానికి చాలా ఎక్కువ ఖర్చు అవుతున్నది. కనీసం మనం వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడి ఇక్కడ పెట్టగలిగితే మనకు ఇంపోర్ట్ చేసేది చాలా తగ్గుతుందనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వంతో వర్కవుట్ చేయడం జరుగుతున్నది. ఆయిల్ పామ్ కోసం త్వరలో ప్రతాళికలు తీసుకొస్తారనే నమ్మకం నాకున్నది.

రైతుల దగ్గర ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం చాలా తక్కువ కొనిందని సభ్యులు పదే పదే చెప్పారు. ప్రభుత్వం ఫెసిలిటేట్ చేసేందుకు మిల్లర్స్‌ను ఎంకరేజ్ చేసి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నది. పంజాబ్ రాష్ట్రానికి మన రాష్ట్రానికి డిఫరెన్స్ ఏమిటంటే పంజాబ్‌లో ప్రొక్యూర్‌మెంట్ అంతా ప్రభుత్వమే చేసి వారికి సప్లై చేస్తుంది. మన రాష్ట్రంలో మిల్లర్స్ ద్వారానే కొనుగోలు చేసి సప్లై చేయడం జరుగుతుంది. అందువల్ల ఇక్కడ కూడా రేటు సక్రమంగా రావాలి, ఎక్కడైతే ప్రభుత్వం ఇంటర్‌వెన్షన్ అవసరమో అక్కడ చేసేందుకు ప్రయత్నం చేశాం. మేం కూడా ఎక్కువ కొనుగోలు చేయమని వారికి ఆదేశాలిచ్చాం. మనకంటే కూడా మిల్లర్స్ యాభై నుంచి వంద రూపాయలు ఎక్కువ రేటు ఇస్తున్నారు కాబట్టి వారి దగ్గరి నుంచి కొనుగోలు చేయడం జరిగింది. బాగా డ్యామేజ్ అయిన ధాన్యాన్ని కొన్ని జిల్లాలలో సంబంధిత కలెక్టర్స్ మిల్లర్స్‌తో మాట్లాడి ధాన్యం అమ్మేందుకు ఫెసిలిటేట్ చేయడం జరిగింది.

చెరకుకు సంబంధించి SAP డిసైడ్ చేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉన్నది. కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలతో కూడా మనం లింకప్ అయి ఉన్నాము. అందువల్ల గత సంవత్సరం రూ.1620/- నుంచి

రూ.2,250/- వరకు డిఫరెంట్ రేట్లు ఇచ్చాయనే ఆలోచన మాకున్నది. ఈ సంవత్సరం రూ.1700/- నుంచి రూ.2,100/- వరకు రేట్స్ ఉన్నాయని దీని ప్రైస్‌ను త్వరగా అనౌన్స్ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇవి గాక, సైక్లోన్ వల్ల దెబ్బతిన్న పంటలకు రావలసిన డబ్బు త్వరగా వచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మనన రాష్ట్రానికి చెందిన ఎంపీలను కూడా విమర్శించడం ప్రతిపక్షాలకు మంచి పద్ధతి కాదు. వారు కూడా ప్రజలతో ఎన్నుకోబడిన సభ్యులు కనుక మనం గౌరవించడం నేర్చుకోవాలి. ప్రజా తీర్పును గౌరవించడం నేర్చుకోవాలి. ప్రజా తీర్పును గౌరవించకపోతే మన పరిస్థితి ఇలాగే ఉంటుంది....

(సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు నుంచి అంతరాయం)

ముద్దు కృష్ణమనాయుడు గారు మీరు ముందు కూర్చోండి. ముద్దుకృష్ణమ నాయుడు గారు పదే పదే తమిళనాడులో పది వేల రూపాయలిస్తున్నారని చెబుతున్నారు. అది వాస్తవమే. వారిది కూడా ఆరు వేల రూపాయలు ఉండేది, ఆరు వేల రూపాయల నుంచి సడన్‌గా ఎనిమిది వేల రూపాయలు చేశారు, ఎనిమిది వేల రూపాయల నుంచి పది వేల రూపాయలు చేశారు. వాళ్లకు ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి వారు సడన్‌గా పెంచడం జరిగింది.

(టిడిపి సభ్యుల నుంచి అంతరాయం)

కూర్చోండి. ఇటువంటి జిమ్మిక్కులు మీరు కూడా చాలా చేశారు. కోటి వరాలని, ఇంకొకటని చాలా చేశారు. రైతులకు సంబంధించి ......................

( శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు నుంచి అంతరాయం)

MR.DEPUTY SPEAKER: When the leader of the House is speaking please give respect. Please sit down.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః ముద్దుకృష్ణమ నాయుడు గారూ మీరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో మీకే తెలియదు. మీరు కూర్చోండి. రైతుల గురించి, రైతు సంక్షేమం గురించి మేం ఎవరి దగ్గరా పాఠాలు నేర్చుకోవలసిన అవసరం లేదు. రైతులు, రైతు కూలీల అవసరాలను తీర్చడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. కౌలు రైతుల గురించి కూడా ఒక చట్టం తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. దీనికి సంబంధించి ఈ సభలోనే మీ సహకారం కూడా కోరడం జరుగుతుంది. కౌలు రైతులకు సంబంధించిన చట్టం ఈ సభలోనే పెట్టడం జరుగుతుంది.

రైతు కూలీకి అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని కో రిలేట్ చేసి రైతులకు, రైతు కూలీలకు కలిసి చేయాలని, వారికి సంబంధించిన చట్టాలలో మార్పులు తేవలసిన అవసరమున్నదనే ఉద్దేశ్యంతో సజెషన్స్ కోరడం జరిగింది. రైతుకు ఏ విధంగా చేస్తే ఉప యోగకరంగా ఉంటుందనేది దృష్టిలో పెట్టుకొని సంబంధిత సజెషన్స్‌ను కూడా ఇక్కడి నుంచే తయారు చేసి పంపించేందుకు ప్రయత్నం చేస్తున్నాం. మా ప్రభుత్వం ప్రతి సంవత్సరం అయిదు వేల కోట్ల రూపాయల వరకు ఉచిత కరెంటు కోసం ఖర్చు పెడుతున్నది. పదమూడు వందల కోట్ల రూపాయలు రైతులకు

సంబంధించి బకాయిలుంటే వాటిని కేంద్ర ప్రభుత్వం మాఫీ చేయడం జరిగింది. ఇవి గాక రైతులు ఉన్న అప్పులన్నింటిని కేంద్ర ప్రభుత్వం ఒక్క కలం పోటుతో దాదాపు 11,400 కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరిగింది. దీనివల్ల 64 లక్షల మంది రైతులకు లాభం జరిగింది. ఇవే గాక 31 లక్షల మంది రైతులు పదహారు వందల కోట్ల రూపాయలు ఇప్పటికే తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడం జరిగింది కాబట్టి సంబంధిత బ్యాంకుల నుంచి ప్రోత్సాహకం కింద ఒక్కొక్కరికి అయిదు వేల రూపాయల చొప్పున వారికివ్వడం జరిగింది. ఇన్ని చర్యలు గత ప్రభుత్వం ఎప్పుడైనా చేసిందా? అసలు ఇటువంటివి చేయాలని మీ ఊహకైనా వచ్చిందా?

(టిడిపి సభ్యులు బోనస్ గురించి చెప్పాలని అనసాగారు )

బోనస్ గురించి మంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. బోనస్ ఇచ్చేది ఏ రాష్ట్రంలో అయితే ఉత్పత్తి తక్కువ ఉంటుందో దానిని పెంచడానికి మాత్రమే ఇస్తారు. అయిదు లక్షల టన్నులో, పది లక్షల టన్నులో, ఇరవై లక్షల టన్నులో ప్రొడక్షన్ ఉండే రాష్ట్రాలు ఇస్తాయి. మన రాష్ట్రంలోని ప్రొడక్షన్ 220 లక్షల టన్నులు. ప్రతి రాష్ట్రం క్రాప్‌ను ఎంకరేజ్ చేయడం కోసమే బోనస్‌నిస్తారు. బోనస్ ఇచ్చే ఆర్థిక పరిస్థితి మన దగ్గర లేదనేది స్పష్టంగా చెప్పాల్సిన అవసరమున్నది. ఇవి గాక ఈ మధ్య వచ్చిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం నుంచి 350 కోట్ల రూపాయల ఇంట్రస్ట్ మాఫీ చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ వారు ఇటువంటి ఆలోచనలు ఎప్పుడైనా చేశారా అని అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడు గారు మా మనసు కరిగించేందుకు ఎనిమిది రోజులు నిరాహార దీక్ష చేయలేదు, ఆయన రైతుల పట్ల వారి కన్‌సెంట్ ఉన్నదని ఇప్పటికైనా గమనించి చూపించినందుకు ఖచ్చితంగా నేను కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మా కాంగ్రెస్ ప్రభుత్వం అజెండా రైతు అజెండా. ఆ అజెండాకు మీరు దిగొచ్చారు. రైతులకు ఉచితంగా కరెంటునిస్తే కరెంటు తీగలపైన బట్టలు ఆరేయాలని చెప్పిన మీ ప్రభుత్వం గత ఎన్నికలలో ఆల్ ఫ్రీ అని చెప్పారు. అయినా కానీ మిమ్మల్ని రాష్ట్ర ప్రజలు నమ్మలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన ప్రజలకు నమ్మకం ఉన్నది కాబట్టే రైతులు మా పక్షాన ఉన్నారు. ఖచ్చితంగా మీరిచ్చే..................

( సభ్యులు శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు నుంచి అంతరాయం)

ముద్దు కృష్ణమనాయుడు గారూ మీరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియదు, మీరు కూర్చోండి. రైతులకు సంబంధించిన అంశాలను గురించి మేం ఎవరిదగ్గరా పాఠాలు నేర్చుకోవలసిన అవసరం లేదు. మాది రైతు ప్రభుత్వం. రైతులకు సంబంధించిన అన్ని సమస్యలను కాపాడేందుకు ఈ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది.

మ. 1.50

MR. DEPUTY SPEAKER: Yes, we will move on to Demands........

(ప్రతిపక్ష పార్టీ నాయకుడైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రొటెస్ట్ చేస్తామని అన్నారు).

MR. DEPUTY SPEAKER: You want to protest Chandra Babu Naidu garu? Please protest. Yes. Chandra Babu Naidu garu.....

(ప్రతిపక్ష పార్టీకి చెందిన సభ్యులు సర్వ శ్రీ యం.లింగా రెడ్డి, పల్లె రఘునాథ రెడ్డి, చిన్నం రామ కోటయ్య, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తదితరులు "రైతాంగాన్ని ఆదుకోవాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డులు చేతబూని, వారి స్థానాల నుంచి ప్రక్కకు వచ్చి సభకు అంతరాయం కల్గించసాగారు).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కూర్చొండి మీరు. మీ నాయకుడు మాట్లాడుతుంటే కూడా మీరు అలా ఆటంకం కల్గించడం మంచిది కాదు. దయచేసి మీ స్థానాల్లో కూర్చోండి. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి సమాధానం చూసిన తరువాత కనీసం వారు సమస్యను అర్థం చేసుకున్నట్టుగా కూడా నాకు కనబడడం లేదు. సమస్యను అర్థం చేసుకుని ఉంటే అలా మాట్లాడరు వారు. ఈ రోజున కేంద్రంలో ఉండే మన రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులను పొగడాలి, వారు ప్రజాస్వామికంగా ఎన్నికైనారు, అదే మాదిరిగా మా కేంద్ర ప్రభుత్వం బ్రహ్మాండంగా పరిపాలన సాగిస్తోంది, రాష్ట్రానికి న్యాయం జరిగిపోతుందనే మాటలను వారు మాట్లాడారు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: అలా హేళన చేసి మాట్లాడొద్దండి. మీకు ఎప్పుడూ అలవాటే అలా మాట్లాడడం. ప్రజా తీర్పును గౌరవించాలి. ప్రజలు ఎప్పుడో తప్పు చేసేశారు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులను ఎన్నుకున్నారని అనడం మంచిది కాదు. దయచేసి మనం ఇక్కడ మనం ఒకరిని ఒకరం గౌరవించుకుంటేనే మేలు. ఒక వైపు రాష్ట్ర ఎం.పీ.లను గౌరవించాలి. దయచేసి హేళన చేసి మాట్లాడొద్దండి. ఎవరు ఏమి చేశారనేది ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలు ఏ విధంగా మనకు తీర్పు ఇస్తారో, అదే పాత్రను మనం పోషించాలి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, డెమాక్రసీలో ప్రజలు తీర్పు ఇస్తారు. ప్రజాప్రతినిధులు ఆ తీర్పు ప్రకారం పని చేయాలి. ప్రజల యొక్క మనోభావాల ప్రకారం పనిచేయాలి. ప్రజలకు ఉపయోగపడే విధంగా పని చేయాలి. అలా పనిచేయనప్పుడు ప్రతిపక్షంలో ఉన్న మేము ప్రభుత్వాన్ని విమర్శిస్తాం. ప్రజలు కూడా విమర్శిస్తారు.

అధ్యక్షా, ఒక విషయం నేను అడుగుతున్నాను. ఈ డీటైల్స్ మీ వద్ద లేకపోతే నేను మీకు పంపిస్తాను. కేంద్ర ప్రభుత్వం 1,64,25,340 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల నిల్వకు సంబంధించి గోడౌన్స్ ఫెసిలిటీని దేశం మొత్తానికి కల్పించారు. ఆ దిశగా కర్ణాటక రాష్ట్రానికి 6,36,000 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 8,14,540 మెట్రిక్ టన్నులు, హర్యానాకు 38,50,000 మెట్రిక్ టన్నులు, పంజాబ్‌కు 51,25,000 మెట్రిక్ టన్నులు, ఉత్తర ప్రదేశ్‌కు 26,81,000 మెట్రిక్ టన్నులు ఆహార ధాన్యాల నిల్వకు గోడౌన్స్ ఫెసిలిటీని కల్పిస్తే, గొప్పగా పొగిడాడు ఆ మంత్రి గారు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చింది 5,56,000 మెట్రిక్ టన్నులు. వీళ్లను పొగడాలా? అధ్యక్షా, వాళ్లను పొగిడి తీర్మానం పెట్టమంటారా మమ్మల్ని? ఏంటి అధ్యక్షా ఇది? నేను అదే ఈ ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. సబ్జెక్టు తెలియకపోతే నేర్చుకోండి. మీరేదో మా గవర్నమెంట్ చేసింది, మేమేదో చేశామని, మిమ్మల్ని మీరే పెద్ద ఇదిగా పొగుడుకుంటున్నారు. నేను అడుగుతున్నాను. ధాన్యం ఎక్స్‌పోర్ట్ 15 లక్షల మెట్రిక్ టన్నులను మీరు అడిగితే లక్ష మెట్రిక్ టన్నులను

ఇచ్చారు. 15 plus 15 మొత్తం కలిపి ముప్ఫై లక్షల మెట్రిక్ టన్నులు అడిగితే, కేవలం లక్ష మెట్రిక్ టన్నులు ఇచ్చారు. నేనేదో ఇన్‌ఫ్లూయన్స్ చేశానని, ఏదో గొప్పగా చెప్పుకునే పరిస్థితికి మీరొచ్చారు.

(ట్రెజరీ బెంచ్ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

లేకపోతే ఏంటి? మీరెందుకు సాధించలేకపోయారు, మీరు సాధించకపోవడం వల్ల రాష్ట్ర ప్రజానీకానికి నష్టం వస్తోంది. ఆ విషయాన్నే మేము చెబుతున్నాం.

అధ్యక్షా, ఇన్‌పుట్ సబ్సిడీ విషయాన్ని గురించి ఆయనే మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 25,000/- రూపాయలను హెక్టారుకు ఇస్తుంది, ఇవ్వాలని రెకమెండ్ చేశారు, దాన్ని అమలు చేయమని చెప్పామని చెప్పారు. మనం ఈ రోజు వాళ్లిచ్చే వరకైనా సరే మిమ్మల్ని ఇవ్వమని మేము అడుగుతున్నాం. తమిళనాడు రాష్ట్రంలో హెక్టారుకు పది వేల రూపాయలను ఇచ్చారు. ఆ విషయమై మీరు మాట్లాడుతూ, అక్కడ ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ఇచ్చారని అన్నారు. ఆరు వేలు, ఎనిమిది వేలు, పది వేల రూపాయలు ఇచ్చేశామని అన్నారు. నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వాళ్లు ఎన్నికలు ఉన్నాయని పది వేల రూపాయలను అక్కడ ఇచ్చారు. మీరు ఎన్నికల్లో వాగ్దానం చేశారు, తొమ్మిది గంటల కరెంటును రైతులకు ఇస్తామని, రెండు రూపాయలకు కిలో బియ్యం చొప్పున నెలకు ఒక్కో కుటుంబానికి ముప్ఫై కేజీల బియ్యాన్ని ఇస్తామని ఆ రోజున వాగ్దానం చేశారు. ఆ వాగ్దానాలు మళ్లీ ఎన్నికలొస్తే అమలు చేస్తామని మీరు మాట్లాడుతున్నారు. ఏమిటి గొప్ప అధ్యక్షా. కనీసం మీ ముఖ్యమంత్రి, ఆనాటి ముఖ్యమంత్రి తొలి సంతకం పెట్టారు. తొమ్మిది గంటల కరెంటు అని చెప్పి, మీరు ఆ ముఖ్యమంత్రి గారు చెప్పిన వాటికి పొగిడారు. ఆయన చేసిన తప్పును కూడా మీరు సమర్థించుకుంటారా, అని అడుగుతున్నాను.

నిన్నే చెప్పారు. ఏదైతే కోస్టల్ మొత్తం ల్యాండ్స్ ఇచ్చారో, వాటినన్నింటిని సమీక్షిస్తామని, పవర్ ప్రాజెక్ట్సును సమీక్ష చేస్తామని చెప్పారు. దేని కోసం సమీక్ష చేస్తున్నారో ఆ విషయాన్ని కూడా సభకు చెప్పాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఈ రోజున మీరు చూస్తే, ఏదైతే ఇన్‌పుట్ సబ్సిడీ ఉందో, సెంట్రల్ టీమ్ వస్తోంది. సెంట్రల్ టీమ్ వచ్చిన తరువాత వాళ్లు డబ్బులు పంపిస్తే, అప్పుడు ఇస్తామనే మాట మాట్లాడుతున్నారు. అంటే, డిశెంబర్ మాసానిది మేము ఇవ్వలేదు. దాంట్లో కూడా ఖరీఫ్‌కు మేము వివక్ష చూపించాం. అందులో కూడా ఆరు వేల రూపాయలను కేవలం ఒక్క డిశెంబర్ మాసానికే ఇస్తున్నాం. తరువాతది అంతా నాలుగు వేల రూపాయలే ఇస్తున్నామని ఒప్పుకునే పరిస్థితికి మీరు వచ్చారు. ఆ డబ్బు ఎప్పుడిస్తున్నారో మీరు ఇప్పటికి కూడా చెప్పే పరిస్థితిలో లేరంటే దీన్ని బట్టి అర్థమవుతుంది ఏమిటంటే మీరు ఏ మాత్రం కూడా చేయలేకపోతున్నారు. నేను అడుగుతున్నాను. ఏమిటంటే, మేము ఆ రోజున అంటే 2004వ సంవత్సరంలో మేము జి.వో.ను జారీ చేశాం. ఆ రోజున మీరు చూసినట్లైతే నాలుగు శాతం దెబ్బతిన్న గింజలు, రంగు మారిన గింజలకు పది శాతం, మొలకెత్తిన గింజలకు 24 శాతం సబ్సిడీని ఇచ్చాం. మీరిచ్చింది నాలుగు శాతం. పది శాతాన్ని మొత్తానికి ఇచ్చామని అన్నారు.

(మేము కూడా ఇచ్చామనే మాటలు ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి వినిపించాయి)

ఎక్కడ ఇచ్చారండి మీరు. పది శాతం వరకు గట్స్ లేకుండా ఇచ్చామని అన్నారు. మేము 15 శాతానికి ఇచ్చాం. కనీసం ఆ 15 శాతానికి ఇవ్వడానికి మీకు ఏమి అబ్జక్షన్.

MR. DEPUTY SPEAKER: It is repetition. Yes, Chandra Babu Naidu garu please conclude.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఆ రోజున మేము 24 శాతానికి ఎగ్జమ్షన్ ఇస్తే, ఈ రోజున మీరిచ్చింది కేవలం 17 శాతం. ఆ మాత్రమే మీరు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్.సి.ఐ. తమిళనాడుకు ఇస్తే, పంజాబ్‌కు ఇస్తే, కనీసం ఆ ఎగ్జమ్షన్స్‌ను కూడా మీరు తీసుకురాలేకుండా, మళ్లీ మా కేంద్రం ఉంది, బ్రహ్మాండంగా చేస్తున్నారు, మా పట్ల బ్రహ్మాండంగా ఉన్నారని మీరు పొగుడుకునే పరిస్థితి వస్తే ఇంక ఏమనాలో నాకైతే అర్థం కావడం లేదు.

అధ్యక్షా, అంతే కాదు. ఈ రోజున ఇన్సూరెన్స్ గురించి చెబుతున్నారు. ఇన్సూరెన్స్ విధానం లోపభూయిష్టంగా ఉంది. ఇన్సూరెన్స్ అనేది కేవలం ఇన్సూరెన్స్ కంపెనీలకు అనుకూలంగా ఉంది తప్ప రైతులకు ఏ మాత్రం అనుకూలంగా లేదు. దాన్ని కూడా సరి చేయమని చెప్పినప్పటికీ సరి చేయడం లేదు. పామాయిల్ విషయంలో 13 కోట్ల రూపాయల మేరకు కేంద్రం నుండి రావాల్సి ఉందని, కేంద్ర ప్రభుత్వం నుండి ఇంకా డబ్బు రాలేదని, రాలేదు కాబట్టి మేము ఇవ్వలేదని చెబుతున్నారు. అంటే సెంట్రల్ నుండి డబ్బులు తెప్పించడం మీ బాధ్యత కాదా అధ్యక్షా. రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్‌లో ఒక టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నది. అక్కడ అడ్వయిజర్‌ను నియమించుకున్నారు. అడ్వయిజర్‌ను ఏర్పాటు చేసుకుని కూడా మీరు ఇంతవరకు డబ్బు తెప్పించే పరిస్థితి కనబడడం లేదు.

అధ్యక్షా, మీరు ఈ రోజు ఇంకో మాట మాట్లాడారు.

(ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి ''ప్రతిపక్ష పార్టీ నాయకుడు చెప్పిందే చెబుతున్నారు'' అని ఒక గౌ. సభ్యులు అన్నారు).

మీరు కూడా చెప్పిందే చెప్పారు. ఏ మాత్రం కూడా మీరు ఈల్డ్ కావడం లేదు. మీరు రాష్ట్ర రైతాంగానికి ఉన్న సమస్యలను అర్థం చేసుకోవాలి. అందుకే అధ్యక్షా, పంజాబ్ రాష్ట్రంలో వాళ్లే ధాన్యాన్ని ప్రొక్యూర్ చేస్తున్నారని అన్నారు. ఇక్కడ మనకు ఎఫ్.సి.ఐ. ప్రొక్యూర్ చేస్తోంది. అదే మాదిరిగా మిల్లర్స్ ప్రొక్యూర్ చేసి ఎఫ్.సి.ఐ.కి ఇస్తారు. దానికి ఒక పాలసీ ఉంది. వాళ్లు అక్కడ డైరెక్ట్‌గా ప్రొక్యూర్ చేస్తున్నారు. మనం ఈ పాలసీని పెట్టుకున్నాం. ఇంతవరకు జరిగింది ఈ పాలసీలో కూడా ప్రతి ఒక్క రైతు దగ్గర ఎం.ఎస్.పి. ధర ప్రకారం ధాన్యాన్ని కొనిపించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. ఈ రోజు మీరు కొనిపించ లేక పోయారు. మేము వాళ్ల రాష్ట్రంతో కంపేర్ చేయడం కాదు. అదే విధంగా పాలసీ ఇక్కడ కూడా గతం నుంచి ఉంది. ఆనాడు 600 నుండి 700 వరకు పర్చేజ్ సెంటర్లను పెట్టాం, రాష్ట్రంలో ధాన్యాన్ని కొనిపించాం, మీ దగ్గరనే సమాచారం ఉంది. మీ దగ్గరనే రికార్డ్స్ ఉన్నాయి. చూడండి. అందుకని ఎట్టి పరిస్థితుల్లోనైనా సరే రైతుల దగ్గర ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. ఆ విధంగా చేసే వరకు మీ విధానం కరెక్టు కాదు. కాబట్టి ఖచ్చితంగా అలా చేయాల్సిన అవసరముంది.

అధ్యక్షా, సుగర్‌కేన్ విషయంలో State Advisory Price (ఎస్.ఎ.పి.) విషయంలో మీరే మీటింగ్ పెట్టాల్సి ఉంది. మీటింగ్ పెట్టాల్సిన అవసరముందని మేమంటే, ఈ ముఖ్యమంత్రి మార్చి మాసం అయిపోయిందని అంటున్నారు. ఇంకెప్పుడండి మీటింగ్‌ను పెట్టేది. ఈ సంవత్సరానికి డిశెంబర్ నుండి క్రషింగ్ సీజన్ సుగర్‌కేన్‌కు మొదలైందని అంటే, మా దగ్గర కో ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీస్ ఉన్నాయి కాబట్టి, కో ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీస్ యొక్క డబ్బులు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టి మేము ఇవ్వలేకపోతున్నామని, కాబట్టే రైతులకు అన్యాయం చేస్తామని మీరే ఓపెన్‌గా చెప్పే పరిస్థితికి వచ్చారు. ఇది చాలా దారుణం.

అధ్యక్షా, అదే మాదిరిగా వారు మాట్లాడేటప్పుడు ఇంకా కొన్ని విషయాలు చెప్పారు. మీరు గుర్తు పెట్టుకోండి. మీరే ఇవ్వ లేదు. ఆనాడు కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మొట్ట మొదటి సారిగా రైతులకు పది వేల రూపాయల రుణ మాఫీని చేసింది. ఆ రోజున కేంద్రంలో అధికారంలో ఉన్న నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం, స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారు నేషనల్ ఫ్రంట్‌కు అధ్యక్షుడిగా ఉంటూ, రుణ మాఫీని చేయడానికి కారకుడైనారు. తరువాత మీరు చేయడం కాదు. మేము యు.ఎన్.పి.ఎ. ద్వారా పెద్ద యెత్తున ఆందోళన చేస్తే, భయపడి బడ్జెట్‌లో కూడా పెట్టకుండా మీరు ఆ రోజున ఫైనాన్స్ ఫీచర్ అని చెప్పి రుణాల మాఫీని చేశారు తప్ప మరొకటి కాదు.

అదే విధంగా వడ్డీ మాఫీ విషయానికొస్తే, 5% వడ్డీ మాఫీని తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ప్రవేశపెడితే, ఇప్పుడు మీరు 4% నికి తగ్గించి మాట్లాడే పరిస్థితికి వచ్చారు. అదే మాదిరిగా కరెంటు విషయంలో మేము ఎన్నో రిఫార్మ్స్ తీసుకుని వచ్చాం. ఖచ్చితంగా మీరు ఈ మాత్రం కరెంటు ప్రజానీకానికి అందించగల్గుతున్నారంటే, మేము ఆనాడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమే తప్ప మీరేదో పొడిచింది లేదు. చేసింది లేదు.

అధ్యక్షా, ఈ రోజున మీరు అన్ని డిస్కామ్‌లను దివాళా తీయించారు. 15,000 కోట్ల రూపాయల అప్పులు పెట్టి ఈ రోజున మీరు మళ్లీ మాట్లాడుతున్నారు. వాళ్ల ఆస్తులు అమ్ముకొని డబ్బులను కలెక్ట్ చేసుకోమనే మాటాలను మీరు మాట్లాడే పరిస్థితికి వచ్చారు. అలా మాట్లాడే అర్హత కూడా మీకు లేదని నేను మీకు తెలియజేస్తున్నాను.

డ్రిప్ ఇరిగేషన్‌ను 70 శాతం ఆనాడు ఇచ్చాం. 70 శాతం ఇస్తే, మీరు ఇప్పుడు ఆ మాత్రమైనా ఇచ్చే పరిస్థితి కనబడడం లేదు. అదే మాదిరిగా యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఆర్.ఐ.డి.ఎఫ్. గానీ, ఏ.బి.ఐ.పి.ని గానీ తీసుకువచ్చింది. తెలుగు దేశం పార్టీ చొరవతోనే వాటిని తీసుకు రావడం జరిగింది. ఇలాంటివన్ని ఎన్నింటినో ఆనాడు మా ప్రభుత్వం చేసింది. సాగునీటి సంఘాలను రైతుల కోసం ఏర్పాటు చేస్తే, రైతుల కోసమే పెద్దయెత్తున కార్యక్రమాలు చేస్తే, ఈనాడు ఆదర్శ రైతులని పేరు పెట్టి అందులో మీ కార్యకర్తలను పెట్టుకుని రాష్ట్రాన్ని దోచుకునే పరిస్థితికి మీరు వచ్చారు. మళ్లీ ఇవాళ మీరు మాట్లాడడం సబబు కాదని చెప్పి నేను చెబుతున్నాను.

మ.2.00

అప్పుడు రైతుల కోసం సాగు నీటి సంఘాలు పెట్టి, పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడితే, ఇప్పుడు వారు ఆదర్శ రైతులని వారి కార్యకర్తలను పెట్టుకొని రాష్ట్రాన్ని దోచుకొనే పరిస్థితికి వచ్చారు. వారా మాట్లాడేది? రైతులకు మేము చేసాము, చేస్తాము, రైతులతో ఉంటాము. వారి కోసం పోరాడతాము. వారి జీవితాలు బాగుపడే వరకూ తెలుగుదేశం పార్టీ అంకితభావంతో పని చేస్తుంది. రంగుమారిన ధాన్యాన్ని ఎగ్జెంప్ట్ చేసి కొంటారా లేదా? రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని 2004వ సంవత్సరంలోని ఉత్తర్వు ప్రకారంగా కొంటారా, లేదా? పూర్తిగా కొనుగోలు చేస్తారా లేదా అని డిమాండ్ చేస్తున్నాను. కేంద్రం గురించి ఆగడం కాదు. మనం ఏమి చేయాలో అది చేయాలి. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో ముందుకు రావాలని డిమాండ్ చేస్తున్నాము.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు ప్లకార్డులు పట్టుకొని పోడియం వద్దకు చేరుకొని వ్యవసాయ ఉత్పత్తులపై వ్యాట్ రద్దు చేయాలంటూ నినాదాలు చేయసాగారు )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (గృహ నిర్మాణ శాఖ మంత్రి): ప్రతిపక్ష పార్టీ నాయకులు రైతుల గురించి అన్నారు. వారు రైతుల గురించి కార్చేది మొసలి కన్నీరు. వారి పరిపాలన సమయంలో రైతు గిట్టుబాటు ధర కోసం ఆందోళన చేస్తే రైతులను కాల్చి చంపారు.

( పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

విద్యుచ్ఛక్తి రేటు తగ్గించమంటూ బషీర్‌బాగ్ రోడ్డు వద్ద ధర్నా చేస్తూ ఉంటే కాల్పులు జరిపి చంపారు. ఆత్మహత్యలు చేసుకొన్నవారికి రూ.10,000 నుండి రూ.1.00 లక్ష ఇస్తామని చెప్పిన ఆ నాయకుడు, లక్ష రూపాయల కోసం ఆత్మహత్య చేసుకున్నారని, రైతు ప్రాణాలకు విలువ కట్టి లక్ష రూపాయలను ఆపిన వారికి రైతు గురించి మాట్లాడే హక్కు ఎక్కడా లేదు. 1999లో వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు రిఫార్మ్స్ తెస్తూ, ఉచిత విద్యుత్‌ని తెస్తే, ఎన్నికల కోసం, ఓట్ల కోసం అని చెబుతున్నారు. ఈ రాష్ట్రాన్ని పరిపాలించింది, నేను నాకు తెలుసు. విద్యుచ్ఛక్తిని ఇవ్వలేరని 1999 ఎన్నికల్లో వారు చెప్పారు. 2004వ సంవత్సరం ఎన్నికల్లో ఉచిత విద్యుత్ ఇస్తే, విద్యుత్ తీగల మీద బట్టలు ఆరవేసుకోవాలని అన్నారు. 2004వ సంవత్సరపు ఎన్నికల్లో ఉచిత విద్యుత్ ఇవ్వలేమని అన్నారు. ఈ రోజు మేము రిఫార్మ్స్ చేసామని వారు అంటున్నారు. ఉచిత విద్యుత్‌ని మేము తీసుకువచ్చాము. ఇది ఎంతవరకూ సమంజసం? కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ మొత్తాని అమ్మివేయవలసి వచ్చిన చరిత్ర వారిది. రైతు గురించి మాట్లాడే నైతిక హక్కు, విలువ ఒక్క క్షణం కూడా వారికి లేదు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, వారు అడిగిన దానికి సమాధానం చెబుతున్నాను. ధాన్యాన్ని తీసుకుంటామని అనడం, అందరూ దానిని చూడడం జరిగింది. అందరూ గమనించాలి. ఎక్కడయినా రంగు మారిన ధాన్యం ఉంటే, పూర్తి స్థాయిలో స్టాక్స్ అన్నీ కూడా మా పర్చేజ్ సెంటర్ల ద్వారా మిల్లర్ల ద్వారా కొనుగోలు చేయడం జరిగింది. ఎక్కడయినా అటువంటి స్టాక్స్ ఉంటే చెప్పమనండి. పూర్తి స్థాయిలో తీసుకుంటాము. అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తుంది. అందులో వెనుకాడేది లేదు.

( పోడియం వద్ద ఉన్న సభ్యులు తమ తమ స్థానాలను చేరుకొన్నారు )

2004వ సంవత్సరంకన్నా ముందు ఉన్న ఫిగర్స్‌ని మంత్రిగా నేను కంపేర్ చేసి చెప్పాలి. అది మొదలుపెడితే మరొక గంట సేపు చర్చ జరుగవచ్చు. రైతు సంక్షేమ పథకాలకు రైతు పక్షపాతి ప్రభుత్వంగా, రైతుకు మేలు చేసే కార్యక్రమాలు వద్దన్నా చేస్తాము. రైతు సంక్షేమం మా ధ్యేయంగా ముందుకు వెళతాము. కన్నా లక్ష్మీనారాయణ గారు చెప్పినట్లుగా ఉచిత కరెంటు రైతులకు ఇస్తూ, ఇప్పటివరకూ రైతుకు అండగా నిలబడిన ప్రభుత్వం మాది. రైతులను విస్మరించిన ప్రభుత్వం వారిదని ఎన్నోసార్లు చెప్పినా, వీరు అదే ధోరణిలో ముందుకు పోతున్నారు. ఈ రోజు రంగు మారిన ధాన్యం విషయంలో ఎక్కడయినా రైతుకు ఇబ్బంది ఉంటే మా దృష్టికి తీసుకురమ్మనండి. వారికి అండగా ఉంటాము. వారిని తప్పకుండా కాపాడతాము. ఆ బాధ్యత మాది.

(మరల తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు ప్లకార్డులు పట్టుకొని పోడియం వద్దకు చేరుకొని నినాదాలు చేయసాగారు )

బోనస్ విషయం గురించి చెబుతాను. ఇన్సెంటివ్ ప్రొవైడ్ చేసి ప్రొడక్షన్ కెపాసిటి పెంచే కార్యక్రమంలో ఉన్నాము. ఇంత పెద్ద స్థాయిలో వరి సాగు చేస్తున్న సమయంలో మా ఆర్థిక వనరులు దృష్టిలో పెట్టుకొని ఇచ్చే పరిస్థితుల్లో ఇస్తున్నాము. ఏ కార్యక్రమాలు చేయాలో అవి చేస్తున్నాము. ఎక్కడా కూడా వెనుకాడకుండా రైతు సంక్షేమం గురించి ఆలోచన చేస్తున్నాము. గోదాముల గురించి చెప్పారు. వారికి తెలుసు. కేంద్ర ప్రభుత్వంలో కీలక పాత్ర వహించిన చంద్రబాబునాయుడుగారికి తెలుసు. గోదాములలో స్టోరేజ్ కెపాసిటి ఒక ఫార్ములా ప్రకారంగా జరుగుతోంది. స్టేట్ ప్రొక్యూర్ చేస్తుంది. మనది లెవీ బేస్డ్ స్టేట్. రైస్ మిల్లర్స్ దగ్గర ఉన్న గోడౌన్స్ స్పేస్ క్యాలిక్యులేట్ చేయడం జరుగుతుంది. అలా కాదని దానిని పరిశీలిస్తున్నాము. ఆ ఫార్ములాను మార్చాలని అంటున్నాము. మాకు ఎక్కువగా గోదాముల స్టోరేజ్ ఇవ్వాలని అడుగుతున్నాము. ఈ ప్రతిపాదనకు వెనుకాడకుండా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి స్టోరేజ్ కెపాసిటిని ఎక్కువ చేసే ఆలోచనలో ఉన్నాము. ఈ రోజు అన్నింటిలోనూ ముందుగా ఉన్నామని అంటున్నారు. చాలా వరకూ రైతులు ఆత్మహత్య చేసుకొన్నారని వారు అన్నారు. ఎవరి పరిపాలనలో ఈ ఆత్మహత్యలు మొదలయ్యాయి? అందరికి తెలుసు. ఆ రోజు దానిని దృష్టిలో పెట్టుకొని వారు ఈ రోజు ఇలా చెబుతున్నారు. రూ.10,000 వరకూ ఆ రోజు నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ ఇచ్చింది. ఈ రోజు ఇంత పెద్ద స్థాయిలో ఇచ్చింది ఏ గవర్నమెంట్ ఇవ్వలేదు. ఒక రైతుకు ఎంత నష్టపరిహారం జరిగితే అంత బకాయిని మాఫీ చేయడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇంత పెద్ద స్థాయిలో రైతుకు అండగా ఉన్న ప్రభుత్వం ఏదీ లే దు. ఈ విషయాన్ని ఒక్కసారి గమనించాలని కోరుతున్నాను. రైతు సంక్షేమ ప్రభుత్వం మాది. ఇప్పటికీ రైతులు మాకు కితాబునిస్తారు. రైతు సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెళుతూ కొనసాగుతామని తమ ద్వారా సభ దృష్టికి తీసుకువెళుతూ సెలవు తీసుకుంటున్నాను.

## 2011-2012 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

SRI D.SRIDHAR BABU (Minister for Civil Supplies): Sir, with your permission and on behalf of the Minister for Agriculture, I beg to move:-

"That the Government be granted a sum not exceeding Rs. 2706, 63, 14,000/- under Demand No. XXVII (27) – Agriculture."

Sir, with your permission and on behalf of the Minister for Animal Husbandry, Dairy Develop0ment and Fisheries, I beg to move :-

" That the Government be granted a sum not exceeding Rs. 933,67,06,000/- under Demand No. XXVIII (28) – Animal Husbandry and Fisheries."

SRI KASU VENKATA KRISHNA REDDY (Minister for Cooperation):- Sir, I beg to move:-

"That the Government be granted a sum not exceeding Rs. 362,03,91,000/- under Demand No. XXX (30) – Cooperation."

SRI D. SRIDHAR BABU (Minister for Civil Supplies): Sir, I beg to move –

"That the Government be granted a sum not exceeding Rs. 2784, 50, 22,000/- under Demand No. XXXVIII (38) – Civil Supplies Administration."

MR. DEPUTY SPEAKER: Demands moved.

Cut Motions numbers from 189 to 232 (అనుబంధం-1) are deemed to have been moved.

2.10

MR. DEPUTY SPEAKER: Now the House is adjourned to meet again at 9-00 a.m. to-morrow.

( At 2-10 pm. The House was adjourned to meet again at 9-00 am on Friday the 10th March, 2011.)